ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 320 పేజీలు: 10+4 వెల: 6.50



సంధ్య థియేటర్‌కు సిపి నోటీసులు జారీ 3

రేపు కాంగ్రెస్ ఎంపీలతో రాహుల్ గాంధీ భేటీ 5


# సభలోకి 'జమిలి'




## ఒక దేశం- ఒకే ఎన్నిక బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన న్యాయమంత్రి అర్జున్ రామ్

**ఈ బిల్లుతో రాజ్యాంగానికి ఎలాంటి నష్టం లేదు..**

**ఎన్నికల ప్రక్రియ సరళీకరణకే సవరణ**

**డివిజన్ ఓటుతో బిల్లు తొలిసారి: స్పీకర్ ఓం బిర్లా**

**విస్తృత పరిశీలన కోసం జెపిసికి నివేదన**

**తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విపక్షాలు**

**న్యూఢిల్లీ డిసెంబరు 17:** ఒకేదేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఎన్నికల సంస్కరణలు రాజ్యాంగానికి ఎలాంటినష్టం కలిగించవని, అలాగే రాజ్యాంగ పరంగా కూడా ఎలాంటి తప్పిదాలు ఉండవని న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ అన్నారు. లోక్‌సభలో ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ఆయన సభలో మాట్లాడారు. చట్టాలు కేవలం ఎన్నికల సంస్కరణల కోసమే తీసుకువస్తున్నామని, ఈ బిల్లు ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకేనని అన్నారు. ఈ బిల్లుద్వారా రాజ్యాంగానికి ఎలాంటి నష్టం జరగబోదన్నారు. అలాగే రాజ్యాంగ మౌలిక క్రమానికి కూడా ఎలాంటి నష్టం వాటిల్లదని న్యాయ శాఖమంత్రి అన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ ఒకేదేశం, ఒకేఎన్నికకు సంబంధించి నిర్వహణలో ఉన్న మార్గాలను సలహాలు, సిఫారసులు చేయాలనిసూచించామని అనేకమంది ప్రముఖులు, విభిన్నరంగాల మేధావులను సంప్రదించిన తర్వాత నివేదిక ఇచ్చిందన్నారు. అలాగే రాష్ట్రాల అధికారాలు కూడా ఎక్కడా తగ్గవని, వాటి అధికారాలను కూడా లాక్కోవడం జరగదని అన్నారు. తాను ఈ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత మరింత సమగ్ర చర్చలకోసం జాయింట్ పార్లమెంటరీకమిటీకి నివేదిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఈ బిల్లుపై మరింత పారదర్శకత వస్తుందన్నారు. జెపిసి ఏర్పాటుకూడా పార్లమెంటులో నిర్ణయం జరిగిన వెనువెంటనే ఉంటెఉందని అన్నారు. ఇక కమిటీపరంగాచూస్తే అధికార బిజెపికి ఎక్కువ సీట్లు ఉన్నందున కమిటీలో ఎంపిలు కూడా ఎకునకవగానే

>>2

# అప్పులపై గగ్గోలు

**సవాళ్లు, ప్రతి సవాళ్లతో దద్దరిల్లిన అసెంబ్లీ**

**యేడాదిలో రూ. 1 లక్ష 27 వేల కోట్ల అప్పు చేసిన సర్కార్: హరీష్**

**తాము చేసింది 52 వేల కోట్లేనన్న డిప్యూటీ సిఎం భట్టి**

**రూ.40 వేల కోట్ల బకాయిల్లో రూ.14 వేల కోట్లు చెల్లించాం**

**భట్టిపై ప్రివిలేజ్ మోషన్.. చర్చ జరగాలని హరీష్ పట్టు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** అసెంబ్లీలో రాష్ట్ర అప్పులు, ఎఫ్‌ఆర్ఎంబి రుణ పరిమితిపై డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ మాజీ ఆర్థిక మంత్రి హరీశ్‌రావు మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్నారు..మంగళవానం ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పుల వివరాలను సభలో ప్రకటించారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,277 కోట్లుఅని వెల్లడించారు. దీనికి అడ్డు తగిలిన హరీశ్‌రావు రాష్ట్రంలో అధికారంలోకివచ్చి కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో రూ.1,27,367 వేల కోట్ల అప్పు చేసిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న అప్పులు రూ.51వేల277 కోట్లు. మంగళవారం ఉదయం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు కూడా తీసుకున్నాను. మంగళవారం రోజుకు కలిపితే ఇంకో రూ. 3 వేల కోట్లు పెరిగింది.అంటే ఎఫ్ఆర్‌బీఎం కింద రూ.55,277 కోట్లు తీసుకున్నట్లు రిపోర్టు ఉంది. కార్పొరేషన్ గ్యారెంటీల కింద రూ.

>>2



## నేడు పిసిసి ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్

**ఉదయం 11 గంటలకు నెక్లెస్ రోడ్డునుంచి షురూ**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** దేశం పరువు తీసిన గౌతమ్ ఆదాని ఆర్థిక అక్రమాలు, మణిపూర్‌లో జరుగుతున్న వరుస అల్లర్లు నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో బుధవారం ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపడుతున్నారు. ఉదయం 11 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణ చేసి రాజ్‌భవన్ వరకు ప్రదర్శనగా చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఛలో రాజభవన్

>>2

# పర్యాటకానికి 15వేల కోట్లు

**గ్లోబల్ టూరిజం స్పాట్‌గా తెలంగాణ**

**వచ్చే ఐదేళ్లలో 3 లక్షల మందికి అదనపు ఉపాధి**

**త్రిబులార్ నుంచి మచిలీపట్నం వరకు డ్రైపోర్టులు**

**కొత్త పర్యాటక విధానం ఆవిష్కరించిన మంత్రి జూపల్లి**



**హైదరాబాద్, డిసెంబరు 17,ప్రభాతవార్త:** విశ్వపర్యాటక కేంద్రంగా తెలంగాణను అభివృద్ధిచేయడానికి రాబోయే ఐదేళ్ళలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తామని దేశీయంగా, అంతర్జాతీయంగా మొదటి ఐదు స్థానాలలో రాష్ట్రాన్ని నిలుపుతామని దేవాదాయ,పర్యాటక,అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాభావం వ్యక్తంచేశారు. మంగళవారం అసెంబ్లీలో పర్యాటకంపై స్వల్పకాలిక చర్చను ఆయన ప్రారంభించారు. విపక్షాల నినాదాలహోరులో పర్యాటక విధానంను ఆయన ప్రకటించారు. అమరవీరుల ఆకాంక్షలు ఇప్పుడిప్పుడే నెరవేరుతున్నాయని జూపల్లి కృష్ణారావు అన్నారు పదేళ్ళలో మీరు చేయని పనులు మేముచేస్తున్నామని నిరసనలు నినాదాలుచేస్తున్న బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పర్యాటకం ఒకప్పుడు విలాసమని ఇప్పుడు అది నిత్యవసరం అని అన్నారు. తెలంగాణ ప్రస్తుతం దేశంలో 9వ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. ప్రపంచ ఆదాయంలో పదిశాతం సంపద సృష్టిప్రస్తుతం పర్యాటక రంగం నుంచి జరుగుతోందని అన్నారు. దుబాయి, సింగపూర్, థాయిలాండ్ వంటి దేశాల్లో ఇసుక తప్ప ఏదీ ఉండదని కానీ అక్కడ పర్యాటక రంగం పునాదిపైనే ఆర్థిక వ్యవస్థలు శక్తివంతమైనాయని ఆయన గుర్తుచేశారు. మన దేశ జిడిపిలో పర్యాటక రంగం నుంచి 6.8 శాతం మాత్రమే వస్తున్నదని ఆయన తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీ, యుపి, మహారాష్ట్ర, కేరళ, గోవ వంటి రాష్ట్రాలలో ఎక్కువగా పర్యాటక రంగం నుంచి ఆదాయం వస్తుందని ప్రస్తుతం అన్ని పర్యాటక వనరులు ఉండి మనం 9వ స్థానంలో ఉన్నామని తెలిపారు. మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి విజ్ఞానం పెంచుకోవడానికి, సేదతీరడానికి, చారిత్రాత్మక సంఘటనలు తెలుసుకోవడానికి నిర్మాణశైలిలు, శిల్పాలు భాష,సాహిత్యం వంటి అధ్యయనం కోసమే కాదు ఎగుమతులు వంటివి ప్రోత్సహించడానికి పర్యాటక రంగం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు .రీజినల్ రింగ్ రోడ్ నుంచి మచిలిపట్నల వరకు డ్రైపోర్టులు అభివృద్ధి పరుస్తామని మంత్రి ప్రకటించారు. వచ్చే ఐదేళ్ళలో మూడులక్షల మందికి అదనపు ఉపాధి కల్పించేందుకు టూరిజంను అభివృద్ధిచేస్తామని చెప్పారు. పర్యాటకులను పర్యాటక ప్రదేశాలకు రప్పించడానికి మౌళిక వసతులు కల్పించడానికి ప్రాధన్య ఇస్తున్నామని జూపల్లి కృష్ణారావు సభకు వివరించారు. తారామతిబారమతి వంటి నిర్మాణంతో గత ప్రభుత్వ నిష్క్రియ చర్యల వల్ల నెలకు ఐదులక్షకు మించి ఆదాయం రావడంలేదని ఇలాంటి నిర్మాణాలతో వంద కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వరంగల్ ఖిలా, గోలకొండ, నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి సోమశిలవరకు 150కి.మి దట్టమైన అడవిలో కృష్ణా నదిలో ప్రయాణించే రీతిలో అభివృద్ధి పరుస్తామని ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, చారిత్రక, ఆహ్లాదకర ప్రాంతాలు వంటి భిన్న రంగాలను టూరిజం స్పాట్స్‌గా అభివృద్ధిచెందడానికి అనువైన వసరులు తెలంగాణలో పుష్కలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. దేవాలయాలు ఇరత టూరిజం స్పాట్‌లో లైల్ అండ్ మ్యూజిక్ కల్చరల్ పోగ్రాం నిర్వహిస్తే తెలంగాణ కళాకారులకు కూడాఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు. స్కైవాక్‌లు, ఐస్కైలైన్‌వంటివి ఏర్పాటు చేయబోతున్నామని

>>2




హకీంపేట్ ఎయిర్‌పోర్టులో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క తదితరులు

## శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి ముర్ము

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్, మంత్రులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 17, ప్రభాతవార్త:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం నగరంలోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయంకు శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ఇండియన్ ఎయిర్‌ఫోర్సు ప్రత్యేక విమానంలో హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగ హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ముందుగానే రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలకటానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహిళాశిశు సంక్షేమ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు, ప్రభుత్వ

>>2



## హాజరుకాని 20 మంది ఎంపీలకు బిజెపి నోటీసులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** లోక్‌సభలో అత్యంత కీలకమైన వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణబిల్లునుప్రవేశపెడుతున్న తరుణంలో కొందరు ఎంపిలు హాజరు కాకపోవడంపై బిజెపి హైకమాండ్ తీవ్రంగా పరిగణిస్తోంది. విప్ జారీచేసి విధిగా హాజరు కావాలని ముందు రోజే ప్రకటించినప్పటికీ సుమారు 20మంది బిజెపి ఎంపిలు హాజరు కాలేదనితేలింది. ఓట్ల లెక్కింపు సందర్భంగానే ఈ విషయం వెలుగులోకి రావడంతో బిజెపి హైకమాండ్‌తోపాటు ప్రధాని, హోం మంత్రి సైతం సీరియస్‌గా ఉన్నట్లు తేలింది. వీరి గైర్హాజరువల్లనే ఈ రెండు కీలక బిల్లులకు మెజార్టీ తగ్గిందని

>>2

# స్పోర్ట్స్ వర్సిటీ సహా 3 బిల్లులకు ఆమోదం

**వెల్‌లో బైఠాయించిన బిజెపి, పోడియం వద్ద బిఆర్ఎస్ నిరసనలు**




మంగళవారం అసెంబ్లీలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరబాద్, డిసెంబరు17,ప్రభాతవార్త:** తెలంగాణ శాసన సభ సమావేశాలు విపక్షాల నిరసనల మధ్య మూడు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. మంగళవారం మధ్యాహ్నం 3:00గంటలకు విరామం అనంతరం శాసనసభ సమావేశం ప్రారంభం కాగానే బిఆర్ఎస్, బిజెపి సభ్యులు లగచర్ల అంశంపై చర్చించాలని పట్టుబట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వ బిల్లులు తీసుకొంటున్నామని సభకు తెలిపి రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండ సురేఖకు అవకాశం ఇచ్చారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కసారిగా వెల్‌లోకి దూసుకొచ్చి ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు పెద్ద ఎత్తున చేస్తున్న సమయంలో మంత్రి కొండసురేఖ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ స్పోర్ట్స్ వర్సిటి బిల్లును ప్రవేశపెట్టారు. మరో వైపు బిజెపి ఎమ్మెల్యేలు బైఠాయించి ప్లకార్డులు చూపుతూ నిరసన వ్యక్తంచేశారు. నిరసనల మధ్యనే రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాక్కన్‌సింగ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో క్రీడలపై ఏమాత్రం శ్రద్ధ వహించలేదని 36 స్పోర్టు అకాడమిలలో ఏ ఒక్కదాన్ని కూడా ఆదరించకుండా అంతా మూసేశారని ఆయన అన్నారు. 2004లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి అనేక మంది రాష్ట్ర క్రీడాకారులను అంతర్జాతీయంగా రాణించేలా నిధులు విడుదల చేసి నైపుణ్య శిక్షణ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అదే

>>2

## 'స్థానికత'లో వైద్య విద్యార్థులకు ఊరట

**జిఓ 140ని సవరించాలని సర్కార్‌కు హైకోర్టు ఆదేశం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు17:** రాష్ట్రంలో స్థానికతపై ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువు నభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువు కు ముందు (6వ తరగతినుంచి 12వతరగతి వరకు)వరుసగా నాలుగేళ్ల తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్ 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను కొత్తగా రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్ వేసిన 135మంది వైద్యవిద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

>>2



# అసెంబ్లీలో సమాధానం ఇస్తా..

**ఫార్ములాపై మాజీ మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు17:** 'అసెంబ్లీలో ప్రజా సమస్యల పైన చర్చించిన తర్వాత... రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్న స్కాములపైన...ఈ-కార్ రేసింగ్‌పైన చర్చించినా మేము సిద్ధమే' అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈ ఫార్ములా,ఆ ఫార్ములా అంటున్నారు, సభలో చర్చ చేస్తే అక్కడే సమాధానం చెబుతానని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. క్యాబినెట్ మీటింగ్ అంటూ... గంటల తరబడి ఎవరిని అరెస్టు చేయాలో చర్చించడం కాదు పాలన అంటే ప్రజలకు మంచి చేసేందుకు చర్చించడమే పాలన అనే విషయం గుర్తుంచుకోమన్నారు. కేటీఆర్‌రేవంత్ రెడ్డికి దమ్ముంటే కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీని నిర్వహించాలి.. రాష్ట్రంలో ఉన్న రైతన్నలు నేతన్నలు ఆటో డ్రైవర్లు గురుకుల పాఠశాలల నుంచి మొదలుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సమస్యల పైన వారికి ప్రభుత్వం చేసిన కార్యక్రమాల పైన చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. పుష్ప2 సక్సెస్ మీట్‌లో సిఎం రేవంత్ రెడ్డి పేరు మర్చిపోవడమే నటుడు అల్లు అర్జున్ చేసిన తప్పా ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ పూర్తి చేయని, రైతుబంధు ఇవ్వని సిఎం రేవంత్‌రెడ్డికి సర్పంచి ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కొడంగల్ ప్రజల కోసం నిలబడిన మా మాజీ ఎమ్మెల్యే

>>7



## విచారణకు సర్వం సిద్ధం

**ఎసిబికి లేఖ రాసిన సిఎస్ శాంతికుమారి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు17:** బిఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ కార్ రేస్‌లో రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి సంబంధించి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై చర్యలకు సర్కారు సర్వం సన్నద్ధం చేసింది. ఫార్ములా ఈ కార్ రేస్ స్కామ్‌పై ఏసీబీ చేత విచారణ జరిపించేందుకు కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం

>>2


మూసీ ప్రక్షాళనకు రెడీ అవుతున్న డిపిఆర్ 7



రాజస్థాన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జైపూర్‌లో మంగళవారం నిర్వహించిన 'ఏక్ వర్ష్ పరిణామ్ ఉత్కర్ష్' కార్యక్రమంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# 3 బిల్లులకు ఆమోదం

>> దారిలో కొత్తగా యూనివర్సిటీ పెట్టారని దీని వల్ల గ్రామాలలో యువకుల్లో నిగూఢంగా దాగి వున్న క్రీడల నైపుణ్యం వెలికి తీసే అవకాశం ఉందని అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విశ్వవిద్యాలయ చట్టసవరణ బిల్లును ప్రవేశపెట్టారు. తెలంగాణ జీఎస్టి సవరణ బిల్లుల ప్రవేశపెట్టడానికి స్పీకర్‌ను శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అనుమతి ఇవ్వగా ఎక్సైజ్ దేవాదాయ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో జీఎస్టి సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. విపక్షాలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూఉండటంతో మార్షల్స్ సభలోకి వచ్చి స్పీకర్‌వైపు సభ్యులు వెళ్ళకుండా రక్షణగా నిలుచున్నారు. ఏలాంటి చర్చలేకుండానే మూడు బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. శాసన సభను బుధవారంకువాయిదావేస్తూ స్పీకర్ ప్రకటన చేశారు.

# విచారణకు సర్వం సిద్ధం

>> తెలిసిందే. విచారణ చేపట్టేందుకు ఏసీబీకి లేఖ రాయాల్సిందిగా కేబినెట్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సూచించింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం సిఎస్ శాంతికుమారి ఏసీబీ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ఆ లేఖకు ఫార్ములా రేస్ స్కామ్ విషయంలో కెటిఆర్‌పై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ ఇచ్చిన అనుమతి లేఖను జత చేసి ఏసీబికి పంపించారు. దీంతో ఏసీబీ బుధవారం నుంచి రంగంలోకి దిగనుంది. సిఎస్ నుంచి లేఖ అందిన తరువాత ఫార్ములా ఈ కార్ రేస్‌లో కెటిఆర్‌ను విచారంచేందుకు ఎసిబి సిద్దమైంది.ముందుగా సిఆర్‌పిసి 41 కింద ఎసిబి అధికారులు కెటిఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కోరే వీలుందని తెలిసింది. ఈ కేసులో కెటిఆర్‌తో పాటు ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను కూడా ఎసిబి విచారించనుంది. ఇక ఫార్ములా ఈ కార్ రేస్ గురించి పరిశీలిస్తే 2022 అక్టోబర్‌లో హైదరాబాద్‌ఓ ఫార్ములా వన్ కార్ రేస్‌లో భాగంగా మొదటగా ఫార్ములా ఈ కార్ రేస్‌ను నిర్వహించేందుకు నాటి బిఆర్‌ఎస్ సర్కారు నిర్ణయించడం విదితమే. ఇందుకుగానూ ఫియో ఎస్ నెక్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో సర్కారు ఒప్పం దం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా 2023 ఫిబ్రవరి 10, 11వ తేదీలలో హైదరాబాద్‌లో ఈ రేస్ నిర్వహించారు. దీని తరువాత 2024 ఫిబ్రవరి నెలలో జరగాల్సిన రెండవ దఫా రేస్ రద్దయింది. అయితే అంతకు ముందు ఈ రేస్ కోసం నోడల్ ఏజెన్సీగా వున్న హెచ్‌ఎండిఎ ఫియో ఎన్ నెక్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.55 కోట్లను చెల్లించడం వివాదాలకు దారితీసింది. హెచ్‌ఎండిఎ చెల్లించిన నగదుకు అప్పట్లో కేబినెట్,ఆర్థిక శాఖ ఆమోదం లేదని, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ సర్కారు తేల్చింది. ఇప్పుడు దీనిపై విచారణ జరుగుతోంది. కెటిఆర్‌ను ఏ1గా, అరవింద్‌కుమార్‌ను ఏ2గా పేర్లు నమోదు చేసి విచారణ జరిపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కాగా, ఈ-కార్ రేసింగ్ పూర్వాపరాలు,బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో దీని నిర్వహణకు అప్పటి మంత్రి కెటిఆర్ తీసుకున్న నిర్ణయాలు,ప్రజాధనం ఎలా విడుదల చేశారు? నిబంధనల ఉల్లంఘన ఎలా జరిగిందనే అంశాలపై లోతుగా విచారణ జరపాలని కోరారు. ముందుగా డబ్బు చెల్లించి, రెండు వారాల తర్వాత ఒప్పందం చేసుకోవడం,అది కూడా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉల్లంఘించి చేసుకోవడం ఇలా అనేక అంశాలు ఇందులో జరిగిన అక్రమాలు అని ప్రభుత్వ పెద్దలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

## పర్యాటకానికి 15వేల కోట్లు

>> తెలిపారు. లండన్ ఐస్కైలైన్ ఫెర్రీస్ వీల్ 135మీటర్ల ఎత్తులో మాత్రమే ఉందని దుబాయ్ కంటే పెద్దది ఇక్కడ ఏర్పాటు చేస్తామని జూపల్లి ప్రకటించారు. మూసిరివర్ ఫ్రంట్ తోకూడా వాతావర్ణ కాలుష్యంతగ్గించి టూరిజం అభివృద్ధిచేసి ఆదాయ వనరులు సంపద సృష్టికి వాడుకొంటామని తెలిపారు. ప్రకృతి రమణీయతో ఉండే తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధిపరుస్తామని చెప్పారు. వేలకోట్లు అప్పులుచేసి చిప్ప చేతికిచ్చిన బిఆర్‌ఎస్ ఇప్పుడు పర్యాటక విధానంకు కూడా అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## బిజెపి నోటీసులు!

>> భావిస్తున్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అనువు అయిన ఈ బిల్లులకు విధిగా బిజెపి మద్దతు అవసరం. అసలైన అధికార పార్టీ ఎంపిలే హాజరుకాకపోవడం విపక్షాలకు మరింత విమర్శనాస్త్రాలు అందించినట్లవుతుందని బిజెపి కేంద్ర కమిటీ భావిస్తోంది. అయితే ఈ బిల్లులు స్వల్ప మెజార్టీతో పాస్ అయ్యాయి. 269 మంది ఎంపిలు సానుకూలంగాను, 198 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. అయితే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతున్నది. బిజెపి వ్యూహాత్మకంగానే వ్యవహరించి సభ్యులను కొందరిని హాజరుకాకుండాచేసి మొత్తం హాజరుపట్టీలో మూడింట రెండొంతులమెజార్టీతో బిల్లులను ఆమోదింపచేసుకుందని వాస్తవానికి 461 మంది సభ్యుల్లో 307 మంది మద్దతు అవసరం అవుతున్నా ఎన్డీయే ఆవిధంగా వెళ్లలేదని కాంగ్రెస్ ఎంపిలు విమర్శలు హోరెత్తించారు.

## వైద్య విద్యార్థులకు ఊరట

>> హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ అధికారులతో సమీక్ష చేసింది. ఈ మేరకు న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది. కాగా, తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

# అప్పులపై గగ్గోలు

>> 61,991 కోట్లు, మరో రూ. 10,099 కోట్లు గ్యారెంటీలు లేకుండా తీసుకున్నారు. ఈ లెక్కన రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం రూ.6,36,835 కోట్ల అప్పు చేయబోతోందని అన్నారు. అప్పులపై ప్రభుత్వ పెద్దలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది పూర్తిగా అవాస్తమని ఈ విషయంలో తాను ఛాలెంజ్ చేస్తానని హరీశ్ రావు సవాల్ విసిరారు. ప్రస్తుతం రాష్ట్రానికి రూ.4.47 లక్షల కోట్ల అప్పు ఉంటే.. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నట్టుగా చెబుతున్నారని మండిపడ్డారు. అందుకే తాము రాష్ట్ర అప్పులపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని స్పష్టం చేశారు. అయితే, తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్లపై ఈ సమావేశాల్లోనే చర్చ పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

అయితే, ఆ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక కూడా బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల్లో ఏ మాత్రం మార్పు రాలేదని.. సభలు వాస్తవాలు మాట్లాడాలని కౌంటర్ ఇచ్చారు. అప్పుల పూర్తి లెక్కలను తాము స్పష్టంగా వివరించి చెప్పామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఆరోపించారు. సభను బీఆర్‌ఎస్ పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇంకెన్నాళ్లు ప్రజలను ఏమార్చుతారని ప్రశ్నించారు. అసెంబ్లీలో చర్చ జరగాలనే తాము శ్వేతపత్రం విడుదల చేశామని అన్నారు. రాష్ట్ర అప్పులపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అప్పులపై సభలో చర్చకు భట్టి చేసిన సవాలును తాము స్వీకరిస్తున్నామని.. చర్చకు సిద్ధమని హరీశ్ రావు ప్రకటించారు. తర్వాత భట్టి స్పందిస్తూ తనకు హరీశ్ రావు మీదర చాలా గౌరవం ఉందని.. కానీ, అలాంటి వ్యక్తి సభ అన్న.. సభాపతి అన్న గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఏసీలో సమావేశం నుంచి వాకౌట్ చేయాల్సిన అవసరం ఏముందని హరీశ్ రావును ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం పోయాక బీఆర్‌ఎస్ పార్టీకి మతిపోయిందిన భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.

దీనికి హరీశ్‌రావు సమాధానం ఇస్తూ బిఎసి లో చర్చించకుండా ఏ బిల్లు కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టకూడదంటూ రూల్‌ను చదివి వినిపించారు.. ఇదే విషయాన్ని బిఎసిలో తాను ప్రస్తావిస్తే తనను ఓవర్ లుక్ చేశారన్నారు.. గతంలో ఎన్నడూ బిఎసి నిర్ణయాలకు వ్యతిరేకంగా సభలో ప్రవర్తించలేదన్నారు. వారి కాలంలో వారికి అనుకూలంగా రూల్స్ బుక్ రూపొందించారు. ప్లకార్డులు తీసుకురావద్దని, నినాదాలు చేయొద్దని రాశారు. ఇప్పుడు వాటిని వారే ఉల్లంఘిస్తున్నారని బిఆర్‌ఎస్‌ను తప్పుపట్టారు. బీఏసీ సమావేశంలో ఆ పద్ధతిని పక్కన పడేసి బిఎసి సమావేశంలో కాగితాలు పారేసి వెళ్లిపోతున్నారు ఇదేం సాంప్రదాయమని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేసిందని విపక్షాలు చేసే ప్రచారంలో వాస్తవం లేదు మేము రూ. 52 వేల కోట్లు మాత్రమే అప్పు చేసాం.. 66,000 కోట్లు వడ్డీ అసలు కలిపి ఈ 11 నెలల్లో బకాయిలు చెల్లించామన్నారు. బిఆర్‌ఎస్ రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్లో పెడితే మేము ఇప్పటికే రూ.14 వేల కోట్లు వారు పెట్టిన బకాయిలు క్లియర్ చేశాం అన్నారు. వారి పాలనలో పౌరసరఫరాల శాఖలో 18 వేల కోట్ల రూపాయలు పెట్టిపోయారు, మిల్లర్స్ నుంచి బ్యాంక్ గ్యారెంటీ కూడా తీసుకోలేదని అన్నారు. మేము రైతుల నుంచి ధాన్యాలు కొనుగోలు చేసిన మూడు రోజులకే బిల్లులు చెల్లిస్తున్నాం మీ జీవితంలో ఎప్పుడైనా ఇలా ఇచ్చారా? సన్నాలకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం.ఈ నిర్ణయం ద్వారా ఎకరాకు రూ. 15,000 అదనంగా వచ్చిందని మా ఊరి రైతు చిట్టిబాబు సెల్ ఫోన్‌కు మెసేజ్ చేశారని వివరించారు. మేము ఎప్పటికప్పుడు డిస్కములకు బకాయిలు చెల్లిస్తున్నాం ఇప్పటికే రూ.11 వేల కోట్లు చెల్లించామని తెలిపారు. పరిశ్రమల శాఖలో వారు 3,000 కోట్ల బకాయిలు పెట్టి పోయారని అన్నారు. బిఆర్‌ఎస్ పాలకులు కాంట్రాక్టర్లకు ప్రతి సంవత్సరం పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించేవారు.. కానీ పేద బిడ్డలు చదువుకునే వసతి గృహాల్లో మెస్ ఛార్జీలు మాత్రం ఒక్క రూపాయి పెంచలేదు.. ఫలితంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్టర్లు ఆహారం అందించలేక నాణ్యతలేని భోజనం ఇవ్వడంతో పిల్లలు ఇప్పుడు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హరీష్ రావుకు ఎప్పటికీ నిజం చెప్పే అలవాటు లేదు ఆయనకు రాజకీయం చేసే అలవాటు ఉందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. సభలో స్పీకర్ ప్రశ్న చదివినప్పుడు డిప్యూటీ సిఎం సీట్లో లేకపోవడంపై హరీశ్‌రావు ప్రశ్నించారు. 'నేను 21 సంవత్సరాలుగా ఈ సభలో ఉన్నాను. మంత్రిగా పనిచేశాను. ప్రతిపక్షంలో ఉన్నాను. కానీ సభలో స్పీకర్ ప్రశ్న చదివినప్పుడు మంత్రి సీట్లో లేకపోయిన సందర్భం ఇదొక్కటే. సభలో ప్రశ్నోత్తరాలు ఉన్నప్పుడు భట్టి విక్రమార్క సభలో లేకపోవడం దురదృష్టకరం' అని వ్యాఖ్యానించారు.



బీహార్‌లోని బోద్‌గయాలో మహాబోధి ఆలయాన్ని మంగళవారం సందర్శించిన శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిసనాయకే

# మెరుగవుతున్న అద్వానీ ఆరోగ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** బిజెపి అగ్రనాయకుడు అద్వానీ ఆరోగ్యం నిలకడగానే ఉందని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్యంక్రమంగా మెరుగుపుతున్నదని వెల్లడించిన వైద్యులు ఒకటిరెండురోజుల్లోనే ఐసియునుంచి బయటకు తీసుకొచ్చే ఛాన్స్ ఉందని తెలిపారు. ఆయన పూర్తిఆరోగ్యవివరాలతో అపోలో బులిటెన్ విడుదలచేసింది. మాజీ ఉపప్రధాని అయిన అద్వాని అపోలోఆసుపత్రిలోని ఐసియులోనే చికిత్సపొందుతున్నారు. డిసెంబరు 12నుంచి న్యూరాలజీ సీనియర్‌కన్సల్టెంట్ డాక్టర్ వినీత్‌సూరి పర్యవేక్షణలో ఆయన ఉన్నారని, ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపింది.

# అల్లు అర్జున్ అసిస్టెంట్ మేనేజర్ అరెస్టు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 17:** సంధ్యథియేటర్ సంఘటనలో చిక్కడపల్లి పోలీసులు మంగళవారం రాత్రి మరొకరిని అరెస్టుచేసారు. సినీ హీరో అల్లు అర్జున్‌కు అసిస్టెంట్‌మేనేజర్‌గా పనిచేసిన కిరణ్‌కుమార్‌ను ఈకేసులో అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. దీనితో పోలీసులు కిరణ్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించారు.

# సభలోకి 'జమిలి'

>> ఉండే అవకాశం ఉంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ లోక్‌సభ చరిత్రలో మొట్టమొదటిసారి ఒక రాజ్యాంగసవరణ బిల్లుకు డివిజన్ ఓటు సాయంతో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ బిల్లును 269 మంది ఎంపిలు అనుకూలంగాను, 198 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. మెజార్టీ ఓట్లు సానుకూలంగా రావడంతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుద్వారానే ఇపుడు రాజ్యాంగ సవరణ తెచ్చి కేంద్ర, రాష్ట్రాల అసెంబ్లీలు, పార్లమెంట్‌కు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకువ ఈలు ఏర్పడుతుంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు నియంతృత్వంతోకూడి వ్యవస్థతో ప్రవేశపెట్టారని విపక్షాలు ఆరోపించాయి. లోక్‌సభలో మేఘ్‌వాల్ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత విపక్షాలనుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది. దీనితో సభను వాయిదావేసారు. కాంగ్రెస్ చంగీఘర్ ఎంపి మనీష్ తివారి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలనే ఉల్లంఘించేవిధంగా ఈ బిల్లు ఉందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఒకటవ అధికరణంలో భారత్ అంటే రాష్ట్రాల సమూహమని, లౌకిక తత్వానికి భంగం వాటిల్లకుండా ఉంటుందన్నారు. ఇపుడు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం అనేది రాష్ట్రాలో హక్కులు అధికారాలను సవాల్‌చేసినట్లేనన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ రాజ్యాంగమౌలిక నిర్మాణక్రమాన్ని తగ్గించినట్లయిందని, అలాగే ఎన్నికయిన రాష్ట్రాలను తక్కువచేసి చూపించిందని ప్రజాస్వామ్య పునాదులను మరింత క్షీణింపచేస్తోందని అన్నారు. సమాజ్‌వాది పార్టీ ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి కల్యాణ్‌బెనర్జీ, డిఎంకె టిఆర్‌బాలులు కూడా ఇదే నిరసన వ్యక్తంచేసారు. ప్రభుత్వం ఈ బిల్లును వెంటనే జెపిసికి పంపించాలన్నారు. శివసేనఅధినేత మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ నేత శరద్‌పవార్‌లు ఇద్దరూ కూడా వారి నిరసనను తెలిపారు. లౌకికతత్వంపై ప్రభుత్వం దాడిచేస్తోందని ఎన్సీపీ ఎంపి సూలే కూడా ఇదే బాటలో నడిచారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అయితే రాజ్యాంగానికి చేపట్టదలిచిన సంస్కరణలు మార్పులు రాష్ట్రాల స్వపరిపాలన, సుపరిపాలనను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లుతుందని అన్నారు. ఇక బిజెపి మిత్రపక్షాలయితే బేషరతుదా మద్దతునుప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ, జనసేన, మహారాష్ట్ర డిప్యూటి సిఎం షిండే శివసేనలు ఈ బిల్లును సమర్థించాయి. ఏకకాలంలో ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరిగాయని తద్వారా పాలనలో సుస్థిరత్వం నెలకన్నదన్నారు. ఏకకాలం ఎన్నికలు మాకు అనుభవం ఉందని అందువల్లనే మేం బేషరతుగా మద్దతిస్తున్నట్లు టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.లోక్‌సభలో టిడిపికి 16 మంది ఎంపిలున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జెడియు అయితే 12 మంది ఎంపిలున్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌తోపాటు నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌లో కూడా ఈ ఎన్నికలు జరిగాయి. ఏకకాలం ఎన్నికలు తమకు అనుభవమేనని ఈరాష్ట్రాలు చెపుతున్నాయి. ఆతర్వాత మహారాష్ట్ర, హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలు జరిగాయి. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్ల కాలపరిమితికి దూరంగానే ఉన్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 18-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.10.07
పుష్యమి రా.12.57
వర్జ్యం : ఉ.8.48-10.25
దు.ఉ.11.49-12.33
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.30-7.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** తాత ముత్తాతల నుండి వచ్చిన కొన్ని ఆస్తిపాస్తులను అమ్మటానికి లేదా తనాఖా ఉంచటానికి మీపై వత్తిడి రావచ్చు.

**వృషభం :** ఇరుగు పొరుగు వారితో స్నేహం బలపడుతుంది. రాజకీయ రంగాలలోనికి అనుకూలం.

**మిథునం:** కార్మిక సంఘాలతో, పనిచేసే వారికి సంఖ్యాబలం మునుపటి కన్నా పెరుగుతుంది.

**కర్కాటకం :** వృత్తిపరంగా తలపెట్టిన కొన్ని పనులలో విజయాలను చవి చూస్తారు. శుభవార్తలు వింటారు.

**సింహం:** కొత్త కోర్సులు మరియు ఆధునిక విద్యా విషయ నిర్ణయాలను అమలుచేస్తారు.

**కన్య :** అప్పు ఇవ్వడం తీసుకోవడం రెండూకూడదు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** అమ్ముడు పోకుండా ఉన్న స్థలముల విషయమై ఒక అవగాహనకు రాగలుగుతారు.

**వృశ్చికం:** సన్నిహితులు వారి సలహాలు, సూచనలతో మిమ్ములను విసిగించే వారు అధికంగా ఉంటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల ఆదరాభిమానాలు చాలా సంర్భాలలో కొండంత అండగా నిలుస్తాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చలో రాజ్‌భవన్

>> నిరసనలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొంటారు.అమెరికా లో గౌతమ్ ఆదాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీసాయి.ఆదాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి ఆరోపణలు వస్తుండటంతో దేశ ప్రతిష్టను దెబ్బతీసాయి అని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై ప్రధాని మోడీ ఇప్పటి వరకు ఉదాసీనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఆయా ప్రాంతాల పర్యటనకు వెళ్లకపోవడంలాంటి అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నాడు చలో రాజ్ భవన్ కార్యక్రమాలు ఉన్నాయని అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## వచ్చిన రాష్ట్రపతి ముర్ము

>> అధికారులు పలువురు ముందుగానే చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విమానం దిగగానే వారు ఆమెకు ఘనంగ స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వారితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి జితేందర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగ స్వాగతం పలికారు. ఆ తరువాత ప్రత్యేక వాహనంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమీప బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి బయలు దేరారు. ముందుగా హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతికి స్వాగతం పలకటానికి విచ్చేసిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు, సిఎం రేవంత్‌రెడ్డిలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టులో జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఆర్డీవో సైదులు, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, జిల్లా,మండల, మున్సిపల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శీతాకాల విడిది సందర్భంగ బస చేస్తూ ఇక్కడి నుంచే వివిధ కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొననున్నారు. ఈ నెల 21వ తేదీ వరకు రాష్ట్రపతి నిలయంలో శీతాకాల విడిది బస చేయనున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 863128
2nd Prize Rs.7000/- 45299
3rd Prize Rs.3500/-
04274 12081 21364 25066 28631
33376 35510 45856 53580 68647
4th Prize Rs.200/-
0566 3280 3456 4570 5480
5709 5803 6388 7065 9174
5th Prize Rs.100/-
1185 1355 1459 2954 5854
6522 6949 7932 8278 8676
6th Prize Rs.50/-
0067 1397 3191 4844 7791 8748
0068 1498 3269 5263 7794 8922
0181 1569 3500 5507 7822 8996
0187 1693 3557 5582 7937 9005
0200 1909 3651 5757 7993 9223
0263 1947 3769 5823 8048 9306
0302 2057 3903 6119 8053 9351
0442 2095 4104 6206 8073 9436
0567 2114 4313 6480 8079 9514
0699 2205 4379 6830 8241 9622
0723 2668 4396 7012 8281 9712
0843 2731 4441 7127 8326 9733
0909 2917 4550 7390 8423 9813
0939 2950 4569 7420 8459 9948
0997 3078 4656 7553 8580 9970
1040 3183 4749 7566 8592
1065 3185 4802 7667 8666

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 537048
2nd Prize Rs.7000/- 76455
3rd Prize Rs.3500/-
02728 07035 23787 50899 52055
65803 79108 84237 93566 96379
4th Prize Rs.200/-
0995 2840 3254 3723 4660
7611 8689 9062 9160 9340
5th Prize Rs.100/-
0130 1287 2856 2935 4832
4861 9003 9556 9952 9954
6th Prize Rs.50/-
0044 2100 3456 5342 6924 8618
0207 2192 3557 5383 6933 8854
0326 2396 3785 5395 6937 8914
0452 2457 3804 5464 6954 9202
0570 2713 3821 5543 7087 9278
0705 2717 4027 5577 7314 9300
0810 2726 4052 5929 7347 9510
1005 2759 4380 5948 7355 9593
1089 2790 4548 6044 7381 9596
1258 2994 4612 6106 7433 9653
1396 3126 4758 6166 7534 9671
1645 3144 5020 6304 7753 9672
1709 3177 5069 6389 8130 9792
1737 3227 5161 6572 8285 9815
1744 3244 5286 6664 8363 9834
1823 3376 5287 6682 8457
1891 3437 5318 6903 8599

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 663676
2nd Prize Rs.7000/- 84195
3rd Prize Rs.3500/-
03316 16466 25436 27172 46294
51489 54895 58950 65429 66517
4th Prize Rs.200/-
0257 0290 1885 3005 3127
4189 4198 6687 7640 9871
5th Prize Rs.100/-
0161 0652 1466 1794 5021
5044 6643 8808 8854 9691
6th Prize Rs.50/-
0048 1424 2853 5428 7248 8408
0098 1456 2896 5631 7286 8462
0232 1468 3060 5889 7302 8672
0274 1639 3212 5931 7334 8735
0321 1738 3276 6020 7415 8749
0392 1967 3356 6067 7427 8910
0582 2024 3432 6099 7455 9329
0744 2102 3463 6103 7543 9357
0785 2151 3475 6163 7545 9362
0903 2158 3496 6285 7606 9431
0907 2300 3859 6325 7621 9779
1005 2328 4215 6520 7834 9787
1110 2378 4349 6604 7863 9976
1215 2411 4402 6644 7983 9989
1238 2570 4657 6766 8099 9996
1245 2667 5263 6779 8289
1270 2838 5413 6923 8294

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 439767
2nd Prize Rs.7000/- 55557
3rd Prize Rs.3500/-
01466 21296 35391 44309 48420
48433 75355 77866 83204 98811
4th Prize Rs.200/-
0167 0877 1264 1505 1703
3828 4058 4521 7637 7927
5th Prize Rs.100/-
0704 0710 0881 1851 2231
5028 5342 6092 6644 9027
6th Prize Rs.50/-
0057 1402 2705 5369 6448 7952
0103 1510 2941 5374 6524 8397
0125 1515 3206 5409 6552 8429
0135 1577 3494 5437 6586 8623
0151 1659 3559 5457 6882 8637
0165 1730 3743 5480 6935 8677
0328 1763 3772 5485 7003 8732
0339 1833 3953 5494 7108 9098
0351 1925 4051 5587 7215 9107
0535 1966 4336 5593 7231 9172
0658 2230 4399 5758 7361 9280
0809 2357 4896 5932 7608 9518
0846 2528 4915 5988 7668 9836
0909 2648 5151 5995 7704 9847
1202 2663 5165 6055 7750 9937
1327 2688 5188 6136 7764
1340 2700 5215 6373 7885

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 418335
2nd Prize Rs.7000/- 69984
3rd Prize Rs.3500/-
06521 08977 25581 45868 47399
56445 60158 62614 78156 87246
4th Prize Rs.200/-
0229 0288 0304 0501 1007
4638 4674 6359 8647 8789
5th Prize Rs.100/-
0088 0429 1019 1422 2392
4853 6647 9162 9362 9693
6th Prize Rs.50/-
0044 2100 3714 5362 7111 8626
0214 2164 3719 5437 7144 8814
0412 2271 3970 5547 7278 9062
0563 2378 4040 5550 7289 9111
0578 2478 4063 5759 7479 9174
0599 2486 4216 5926 7648 9280
0620 2689 4250 5977 7758 9300
0756 2716 4368 5989 7768 9346
0902 2791 4413 6008 7825 9426
1002 2809 4474 6174 7827 9504
1035 2814 4637 6241 7883 9670
1225 2856 4885 6275 7949 9741
1269 3088 4954 6386 8185 9815
1309 3129 4960 6443 8349 9929
1340 3475 5139 6786 8452 9937
1573 3502 5249 6939 8481
1979 3703 5267 7014 8484

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 751584
2nd Prize Rs.7000/- 98771
3rd Prize Rs.3500/-
06600 07038 15118 22411 35621
47507 57385 61228 63742 98002
4th Prize Rs.200/-
1397 2330 2933 3915 5066
6669 6939 7193 8325 8965
5th Prize Rs.100/-
0105 1035 1440 3323 3998
4992 7448 7479 8540 9732
6th Prize Rs.50/-
0060 2163 4276 5856 7135 8780
0197 2201 4451 5892 7171 8986
0215 2260 4522 5929 7233 9157
0373 2370 4548 5961 7722 9181
0405 2466 4573 6031 7874 9296
0774 2496 4630 6189 7897 9466
0807 2642 4686 6208 7921 9488
0871 3235 4723 6223 7953 9595
1071 3340 5068 6266 7979 9685
1223 3358 5138 6318 8012 9749
1300 3420 5165 6429 8152 9792
1353 3508 5303 6462 8291 9813
1531 3561 5344 6845 8352 9877
1596 3564 5523 6856 8410 9958
1827 3903 5570 6906 8486 9964
2094 4104 5619 6917 8507
2131 4184 5731 6950 8744

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 923676
2nd Prize Rs.7000/- 78298
3rd Prize Rs.3500/-
05777 29509 39577 41627 52594
57346 63874 83351 87431 88087
4th Prize Rs.200/-
0037 0071 1270 1738 2521
2607 3980 5502 6126 6360
5th Prize Rs.100/-
1299 3595 4309 6200 6575
8622 8727 9077 9095 9467
6th Prize Rs.50/-
0068 1551 3650 5575 6839 8770
0122 1582 3688 5604 7065 8920
0253 1713 3772 5612 7088 9021
0442 1777 4200 5628 7111 9183
0648 1901 4255 5631 7176 9252
0828 1910 4264 5800 7202 9334
0905 2179 4321 5921 7423 9370
0942 2237 4375 6076 7430 9443
0980 2356 4424 6146 7435 9470
1051 2393 4456 6205 7452 9525
1106 2630 4608 6265 7586 9578
1184 2943 4909 6298 7678 9753
1187 2979 4963 6323 7755 9861
1228 3140 5061 6401 7869 9868
1234 3444 5135 6567 8070 9925
1268 3538 5496 6605 8153
1290 3558 5535 6728 8603

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 336558
2nd Prize Rs.7000/- 56539
3rd Prize Rs.3500/-
22540 26743 27592 48712 52110
77926 83907 86990 92507 96940
4th Prize Rs.200/-
1603 3985 6328 7496 8533
8646 9080 9283 9406 9733
5th Prize Rs.100/-
0290 0719 0827 1695 2753
2880 3142 3680 6361 8690
6th Prize Rs.50/-
0111 1650 3408 5298 7171 8510
0249 1696 3536 5457 7188 8789
0255 1800 3544 5507 7242 8937
0495 1928 3670 5580 7281 8943
0559 2039 3759 5639 7285 8995
0627 2238 3827 5696 7341 9266
0784 2350 3840 5844 7494 9277
0837 2586 3996 5910 7501 9419
0858 2614 4107 5922 7506 9427
1007 2643 4121 6112 7580 9499
1288 2915 4124 6169 7638 9584
1344 2933 4484 6231 7719 9596
1423 3085 4589 6236 7754 9638
1473 3239 4923 6277 7809 9696
1535 3243 4999 6495 8121 9735
1562 3308 5243 6728 8340
1605 3382 5284 7063 8398

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 338424
2nd Prize Rs.7000/- 29632
3rd Prize Rs.3500/-
01957 08245 08979 17850 31815
36173 36735 70253 78112 91294
4th Prize Rs.200/-
1005 1052 1910 3011 3234
6478 7823 8163 9463 9672
5th Prize Rs.100/-
0582 0789 1690 3109 4184
5655 6328 6418 8645 9914
6th Prize Rs.50/-
0071 2683 4737 5905 7857 9183
0093 2714 4795 5998 7867 9200
0119 2817 4801 6025 7937 9261
0296 2892 4848 6052 7941 9270
0549 2957 4877 6163 7974 9335
0621 3035 4980 6361 8178 9371
0634 3189 5009 6665 8209 9394
0906 3409 5010 6710 8263 9431
1015 3733 5029 6885 8312 9481
1220 3739 5033 6891 8406 9506
1226 3744 5054 6929 8461 9560
1247 3975 5071 6957 8529 9607
1381 4009 5237 7074 8734 9642
1589 4108 5269 7419 8909 9710
1837 4399 5287 7639 8922 9880
1854 4437 5576 7718 8967
2028 4670 5599 7737 9017

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 199451
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
19315 27046 45966 51394 51616
56446 58142 88077 88138 93919
4th Prize Rs.200/-
1131 3752 4142 5146 5297
6037 6482 7948 8696 9916
5th Prize Rs.100/-
0005 0132 0632 3662 3980
4162 4979 5905 6701 7626
6th Prize Rs.50/-
0013 1658 2831 4456 6582 8356
0239 1702 2866 4602 6654 8391
0289 1727 2919 4706 6684 8394
0358 1877 3198 4782 6707 8614
0393 1885 3275 4985 6794 8770
0610 1901 3300 5021 6796 9009
0784 2074 3379 5109 7128 9580
0833 2079 3573 5178 7155 9586
0889 2384 3666 5528 7589 9594
0909 2394 3795 5895 7830 9603
0912 2409 3822 6029 7936 9686
0940 2437 3886 6106 8135 9728
1122 2455 3904 6235 8201 9758
1306 2584 4058 6429 8225 9777
1351 2618 4321 6436 8263 9818
1397 2666 4328 6486 8279
1496 2741 4347 6528 8285

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 952226
2nd Prize Rs.7000/- 85530
3rd Prize Rs.3500/-
17408 28149 28604 39720 41736
52565 52750 63796 74406 96646
4th Prize Rs.200/-
3167 4066 4707 5822 5920
6058 7049 8307 9211 9916
5th Prize Rs.100/-
0472 0650 1438 2392 2548
3402 4165 5606 7336 8368
6th Prize Rs.50/-
0007 1913 3343 4546 6662 7926
0210 1942 3359 4627 7063 7991
0237 2246 3392 4689 7102 8202
0285 2497 3393 4697 7141 8468
0348 2689 3435 5216 7216 8480
0368 2695 3554 5594 7228 8582
0433 2761 3556 5625 7322 8618
0786 2782 3857 5703 7333 8662
0940 2796 3859 5712 7339 8682
0962 2842 3911 5760 7420 8722
0990 2922 4047 5841 7471 8930
1165 2962 4097 5988 7522 8935
1281 3119 4118 6073 7565 9055
1313 3174 4125 6208 7625 9218
1344 3177 4146 6246 7669 9461
1372 3182 4318 6340 7751
1655 3222 4438 6563 7828

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 351584
2nd Prize Rs.7000/- 95867
3rd Prize Rs.3500/-
16335 16807 27985 38519 49360
51206 62213 62898 73776 84409
4th Prize Rs.200/-
0595 1481 3132 4760 5107
6753 7767 8457 9045 9920
5th Prize Rs.100/-
0494 2730 4923 5652 6432
6669 7054 7079 8914 9307
6th Prize Rs.50/-
0177 1774 3190 4691 6273 8263
0371 1908 3319 4886 6299 8383
0480 1925 3438 4951 6345 8421
0731 2068 3635 4963 6378 8553
0751 2090 3667 4974 6530 8682
0809 2153 3731 4984 6677 8831
1089 2185 3756 5073 6699 8867
1281 2262 3929 5092 6968 9044
1288 2275 4109 5154 7009 9202
1304 2560 4157 5320 7160 9288
1336 2597 4224 5534 7391 9387
1371 2647 4342 5537 7414 9508
1433 2746 4544 6089 7847 9719
1485 2869 4556 6141 7854 9791
1494 2988 4614 6172 7933 9935
1533 3120 4637 6205 8102
1592 3168 4673 6217 8172

# కిమ్స్‌లో శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సిపి సివి ఆనంద్



ఆస్పత్రిలో బాలుడి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుంటున్న నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్ తదితరులు

**హైదరాబాద్ (పంజాగుట్ట), డిసెంబరు 17, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన బాలుడు శ్రీతేజ ఆరోగ్య పరిస్థితి గురించి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, తెలంగాణ ఆరోగ్య శాఖ కార్య దర్శి డాక్టర్ క్రిస్టినా స్వయంగా ఆసుపత్రికి సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం కిమ్స్ ఆసుపత్రిని సందర్శించి బాలుడు అందుతున్న వైద్య చికిత్సలతో పాటు, కోలుకోవడానికి ఎంత సమయం పడుతుందని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మాట్లాడుతూ శ్రీతేజకు తొక్కిసలాటలో ఊపిరాడక బ్రెయిన్ డెడ్ అయిందని, రికవరీ కావడానికి చాలా సమయం పడుతుందన్నారు. ప్రస్తుతం వెంటిలేటర్ సపోర్ట్‌తో చికిత్స అందిస్తున్నారని తెలిపారు. చికిత్స కూడా సుదీర్ఘంగా సాగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారన్నారు. త్వరలో శ్రీతేజ ఆరోగ్యంపైవైద్యులు కూడా వైద్య పరంగా హెల్త్ బులిటెన్ అందజేస్తారని తెలిపారు. ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా మాట్లాడుతూ శ్రీతేజ ఆరోగ్య పరిస్థితి రెగ్యులర్‌గా చూడడం జరుగుతుందన్నారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందంసెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

## ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి

### జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కాసిం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుఅమలు అంశంపై పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో షోయబ్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యవక్తలుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, పి.ఓ.డబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య, రైతు స్వరాజ వేదిక కనగంటి రవి హాజరై మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ అంశంపై పాలకవర్గాలు రెండు ప్రధానమైన సమూహాల మధ్య వైరుధ్యాన్ని పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ అంటే మాదిగ,మాల సామాజిక వర్గాల సమస్యగా చూస్తున్నారని కానీ ఇది మిగిలిన 57 ఉపకులాల సమస్య అనే విషయాన్ని మరుస్తున్నారని తెలియజేశారు.

తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ముసాయిదాను ప్రవేశపెట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతి ఆమోదంతో పార్లమెంటులో చట్టం చేసి అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగ ప్రకటనలో ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అక్రమంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు తప్పవు

## హైడ్రా ఏర్పాటుకు ముందు కట్టిన నిర్మాణాలపై చర్య లేదు

## కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), డిసెంబరు 17, ప్రభాతవార్త:** కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పాటు తర్వాత అక్రమంగా నిర్మించిన ఇండ్లపై చర్యలు తప్పవనీ స్పష్టం చేశారు. కూకట్‌పల్లిలోని కాముని చెరువు, మైసమ్మ చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైడ్రా ఏర్పాటుకు ముందు నిర్మించిన నిర్మాణాలను కూల్చబోమని రంగనాథ్ తెలిపారు. కూల్చివేతలపై హైడ్రాపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు.

హైడ్రా ఏర్పాటుకు ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లదని, జూలై తర్వాత నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కచ్చి తంగా కూల్చి వేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఇటీవల తీసుకున్న హైడ్రా అనుమతులను పరిశీలి స్తామని తెలిపారు. వాటిలో లోపాలుంటే ఆ నిర్మాణాలను అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా కృషి చేస్తుందన్నారు. పేదవాళ్ళు, చిన్న వాళ్ల జోలికి హైడ్రా రాదని చెప్పారు. పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందనే తప్పుడు ప్రచారం నమ్మొద్దని ఆయన నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూకట్‌పల్లిలోని కావలి చెరువు ప్రాంతాలను పరిశీలించారు. కూకట్‌పల్లి రాఘవేంద్ర కాలనీ, కాముని చెరువు స్థానికుల ఫిర్యాదు మేరకు ఆయన పరిశీలించారు. కాముని చెరువు కింద భాగంలో ఉన్న మైసమ్మ చెరువు వాసవి నిర్మాణ సంస్థ నిర్మాణాలను, నాలా మళ్లింపు స్థలాలను ఆయన పరిశీలించారు. నాలా మళ్లింపు చేసి రిటైనింగ్ నిర్మించకపోవడంతో ఆయన నిర్మాణ సంస్థ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల లోపల రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి పనులు ప్రారంభించాలని, ఒకవేళ అలా నిర్మాణ పనులు చేపట్టకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**చెరువుల సుందరీకరణ త్వరగా పూర్తి చేయాలి**

చెరువుల సుందరీకరణ పనులను జీహెచ్ఎంసీ అధికారులు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువు ఆక్రమణలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠినతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పని చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లిలో కావలి చెరువు, కాముని చెరువులను పరిశీలించడానికి వచ్చామన్నారు. జులై తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని, గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తు న్న వాటివైపు వెళ్లమని, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదన్నారు.

# రివాల్వర్ సరెండర్ చేసిన మోహన్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** టాలీవుడ్ సీనియర్‌నటుడు మోహన్ బాబు తన వద్ద వున్న రెండవ ఆయుధాన్ని (రివాల్వర్‌)ను పోలీసులకు మంగళవారం నాడు సరెండర్ చేశారు. మోహన్ బాబు ఇంట్లో జరిగిన గొడవలు పోలీసు స్టేషన్లకు చేరడం, ఆయన ఇద్దరు కుమారులు విష్ణు, మనోజ్‌లు ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకోవడం తెలిసిందే. దీని తరువాత శివార్లలోని జల్‌పల్లిలో గల ఫాం హౌజ్‌లో వివాదాలు రచ్చకెక్కి పరస్పరం దాడులు చేసుకునే వరకు వెళ్లడం, ఈ గొడవలో మోహ న్ బాబు ఏకంగా జర్నలిస్టుపై దాడికి దిగడం విదితమే. ఈ నేపథ్యంలోనే మోహన్ బాబు కుటుంబంపై మూడు కేసులు నమోదయ్యాయి. ఈ మూడు కేసులు పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. దీని తరువాత మోహన్‌బాబు వద్ద వున్న లైసె న్స్‌డ్ ఆయుధాలను వెంటనే పోలీసు లకు అప్పగించాలని రాచ కొండ పోలీసు కమిషనర్ ఆదేశిం చారు. ఈ ఆదేశాల తరువాత మోహన్ బాబు మొదటి ఆయుధం తుపాకిని ఎపిలోని చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో రెండు రోజుల క్రితం అప్పగించారు. రివాల్వర్‌ను మంగళవారం నగరంలోని ఫిలిం నగర్ పోలీసు స్టేషన్‌లో సరెండర్ చేశారు. మరోవైపు మోహన్ బాబు కుటుంబంపై నమోదైన మూడు కేసులపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే సమయంలో మోహన్‌బాబు కుటుంబంలో తలె త్తిన వివాదాలను పరిష్కరిం చేం దుకు మధ్యవర్తులు కూడా ప్రయ త్నాలు చేయసాగారు.

**PUBLIC NOTICE**
IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 5358 OF 2024
BETWEEN:
1. Mrs. Varsha Lafargue,
2. Mr. Anand Pankaj Kapadia
3. Mr. Kapil Pankaj Kapadia
4. Ms. Aarti Eliatel Chacko ...Plaintiffs
AND
1. Mandal Revenue Officer, Musheerabad
2. All Concerned ...Defendants
This is to inform the general public, that my client Mrs. Varsha Lafargue, Mr. Anand Pankaj Kapadia, Mr. Kapil Pankaj Kapadia and Ms. Aarti Eliatel Chacko have filed the captioned suit seeking a declaration that they are the legal heirs of the Late Mr. Pankaj Mathuradas Kapadia who Passed away on 01 September 2020 (01/09/2020) and Late Mrs. Beena Pankaj Kapadia, who Passed away on 02 September 2020 (02/09/2020). If anybody has any objections or interest can appear in person or through an advocate before the above-said Hon'ble Court on 27/01/2025 failing which the matter will be decided as per laws.
(BY THE ORDER OF THE COURT)
M. Ashwin Reddy
Umesh Mantri
Advocates
Plot No 40 C, Lane No 10, 2nd Floor, Banjara Hills, Hyderabad - 500034
Mob. No.: 9711163947

# వన్ నేషన్, వన్ ఎలక్షన్ ఆచరణలో అసాధ్యం

## ప్రజాస్వామిక స్ఫూర్తికే గొడ్డలిపెట్టు

### పార్లమెంట్ ఆవరణలో ఎంపి చామల కిరణ్‌కుమార్ నిరసన

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణలో సాధ్యం కాదని, అందుకే జమిలి ఎన్నికల బిల్లుపై జరుగుతున్న చర్చను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పార్ల మెంట్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య స్ఫూర్తికి ఇది గొడ్డలిపెట్టుగా మారే ప్రమా దం ఉందని ఆయన ఆం దోళన వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల రాజ్యాంగ విజయో త్సవాలను జరు పుకొం టున్నవేళ రాజ్యాం గానికి వ్యతిరేకంగా రూపొం దించిన జమిలి బిల్లును మేం వ్యతిరేకి స్తున్నామని ఖరాఖండిగా తెలిపారు. ఏ బిల్లును టేబుల్‌పై పెట్టాలన్నా దాన్ని రాజ్యాంగానికి అనుగుణంగా రూపొం దించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. మరోవైపు బంగ్లాదేశ్‌లోని మైనార్టీలకు మద్దతు తెలపాలని పార్లమెంట్‌లో బ్యాగులతో వినూత్న ప్రదర్శన భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి చేశారు. అత్యంత పెద్దప్రజాస్వామిక దేశమైన మన దేశం ఇజ్రాయిల్, పాలస్తీనా ఇక ఇతర దేశాలలో సామాన్యులపై జరిగే దాడులను అణిచివేతపై గొంతు విప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. బిఆర్ అంబేద్కర్ మన దేశాన్ని సెక్యులర్ దేశంగా రాజ్యాంగంలో రచించినప్పుడే చెప్పారని ఆయన గుర్తుచేశారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగు తున్న దాడులపై వెంటనే కేంద్రం స్పందించాలని ఆయన కోరారు. పార్లమెంట్ సజావుగా నడపాలని ప్రజా సమస్యలపై పోరాడం ప్రతిపక్షాల బాధ్యత అని పాలకులకు గుర్తుచేశారు.

తెలంగాణ ప్రభుత్వం
నార్సింగి మునిసిపల్ కౌన్సిల్ యొక్క కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
E1/MCN/ENGG/228/2024 తేది: 17.12.2024
రంగారెడ్డి జిల్లాలో నార్సింగి మునిసిపాలిటీకి GIS ఆధారిత బహుళ ప్రయోజిక బేస్ మ్యాప్‌లు మరియు QR కోడ్-ఆధారిత Asst రిజిస్టర్ యొక్క పెంపుదల కొరకు కన్సల్టెన్సీ సర్వీస్‌లు, తెలంగాణ ప్రభుత్వ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ నుండి రిఫరెన్స్ Roc.No. E-613967/2023/H1, తేదీ: 13.09.2023 కొరకు వ్యక్తిగత కన్సల్టెంట్‌లు/ఏజెన్సీలు/సంస్థల నుండి ప్రతిపాదన కొరకు ఆసక్తి వ్యక్తీకరణ నార్సింగి మునిసిపాలిటీ కోరుతోంది. ఆసక్తిగల పార్టీలు తయారీలో అనుభవం గల వారు 1. కవరింగ్ లెటర్. 2. బిడ్డర్ చెల్లుబాటు గల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్. 3. పాన్ కార్డ్, GST వేర్వేరు కవరులలో టెండర్ ప్రతిపాదనకు అర్హత పొందడానికి దాఖలు చేయవలెను. కన్సల్టెంట్‌లు/సంస్థలు సంబంధిత అనుభవం యొక్క వారి డాక్యుమెంట్‌లు మరియు అన్ని ఇతర డాక్యుమెంట్‌లు నార్సింగి మునిసిపాలిటీ మునిసిపల్ కమిషనర్ పేరిట తీసిన బయానా రూ.10000/- (పది వేల రూపాయలు మాత్రమే) డీడీ రూపేణా డ్రాఫ్ట్‌తో సహా 21.12.2024న ఉ.11.00గం. వద్ద లేదా ముందు దాఖలు చేయవలెను. అదే రోజున ఉ.11.30గం.కు వాటిని తెరువబడును. ఆసక్తి గల పార్టీలకు రిఫరెన్స్ యొక్క సవివర నిబంధనలు మరియు ఫైనాన్షియల్ బిడ్ నమూనా వారి అభ్యర్థనపై ఇవ్వబడతాయి. తదుపరి వివరాలకు మునిసిపల్ కమిషనర్‌ను కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చును.
సం/-. కమిషనర్, నార్సింగి మునిసిపాలిటీ.
DIPR.NO. 8020-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 17.12.2024

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీ చేయబడిన నోటీసు
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)
తేది: 18.12.2024
రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి **రుద్ర పీపుల్స్ పవర్ పార్టీ** అధ్యక్షులు మరియు కోశాధికారి అయిన **శ్రీ పాలేటి శ్రీనివాస రావు గారు** తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీ'గా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో **(1) శ్రీ పాలేటి శ్రీనివాస రావు గారు**, అధ్యక్షులు మరియు కోశాధికారి, **2) శ్రీమతి పాలేటి భూలక్ష్మి గారు**, ఉప అధ్యక్షులు, **(3) శ్రీమతి వెరిశాని సుగుణమ్మ గారు** ప్రధాన కార్యదర్శి మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము **ఇంటి నెం.1-7-1/155, ప్లాట్ నెం.155, శ్రీనివాస కాలనీ, ఆర్.పి. నిలయం, అల్వాల్, సికింద్రాబాద్-500010, తెలంగాణ రాష్ట్రం.** సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, డి.టి.సి.పి. భవనము, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు **రుద్ర పీపుల్స్ పవర్ పార్టీ**ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.
అధ్యక్షులు మరియు కోశాధికారి సంతకం
**పాలేటి శ్రీనివాస రావు**
రుద్ర పీపుల్స్ పవర్ పార్టీ

# టి.పోలీసు విభాగానికి మరో జాతీయ అవార్డు



అసోం రాజధాని గువాహతిలో ఆ రాష్ట్ర ఐటి విభాగం ప్రత్యేక కార్యదర్శి కెఎస్‌పివి పవన్‌కుమార్ నుంచి 15వ జాతీయ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవార్డు అందుకుంటున్న రాష్ట్ర పోలీసు కంప్యూటర్ సర్వీసెస్, స్టాండర్డైజేషన్ ఎస్‌పి కిరణ్‌కుమారి, డిఎస్‌పి రవిచంద్ర.

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలోని కంప్యూటర్ సర్వీసెస్, స్టాండ ర్డైజేషన్ విభాగానికి ప్రతిష్టాత్మకమైన 15వ జాతీయ డిజిటల్ ట్రా న్స్‌ఫర్మేషన్ అవార్డు లభించింది. మొబైల్ గవర్నెన్స్ విభాగంలో ఈ పెట్టి కేసుల ప్రాజెక్టుకు సంబంధించి పోలీసు శాఖ సాధించిన అద్భుత ఫలితాలకు గానూ ఈ అ వార్డు లభించింది. అస్సాం రాజధాని గువహటిలో ఈ నెల 13వ తేదీన జరిగిన ఓ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ఐటి విభాగం ప్రత్యేక కార్యదర్శి కెఎస్‌పివి పవన్ కుమార్ ఈ అవార్డును పోలీసు కంప్యూటర్ సర్వీసెస్, స్టాండర్డైజేషన్ విభాగం ఎస్‌పి కిరణ్ కుమారి, డిఎస్‌పి రవిచంద్రలకు అందించారు. ఈ కార్యక్రమంలో అస్సాం రా ష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అనురాగ్ గోయల్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో టెక్నాలజిని వాడడంలో దేశంలోనే ముందు వరుసలో వున్న తెలంగాణ పోలీసు విభాగం మొబైల్ గవర్నెన్స్ విభాగంలో ఈ పెట్టి కేసుల ప్రాజెక్టుకు సంబంధించి చేబట్టిన కార్యక్రమం మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈ అవార్డు కు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా పోలీసు టెక్నికల్ అదనపు డిజి వివి శ్రీనివాస రావు మాట్లాడుతూ పోలీసు శాఖ చేబట్టిన మంచి కార్యక్రమాలకుగానూ ఈ అవా ర్డు లభించిందని తెలిపారు.

ఈ అవార్డు పోలీసు శాఖ ప్రతిష్టను పెంచడంతో పాటు బాధ్యతలను కూడా పెంచిందని తెలిపారు. డిజిటల్ సేవల విషయంలో రాష్ట్ర పో లీసు విభాగం విశిష్ట సేవలను అందిస్తోందని ఆయన తెలిపారు.

**NMDC Limited**
(A Government of India Enterprise)
Regd. Office: 10 - 3 - 311 / A, Khanij Bhavan, Castle Hills, Masab Tank, Hyderabad, Telangana, 500028, India Email: ims@nmdc.co.in, Website: www.nmdc.co.in, Phone: 040-23538723, Fax: 040-23538759 CIN: L13100TG1958GOI001674
**NOTICE TO THE MEMBERS OF THE COMPANY**
**RECORD DATE FOR ISSUE OF BONUS EQUITY SHARES**
Notice is hereby given that the Company has fixed **Friday, 27th December 2024 as the "Record Date"** for the purpose of determining the eligibility of members for Bonus Equity Shares in the proportion of **2:1** i.e. 2 (Two) new bonus equity shares of face value of ₹1/- each fully paid-up, for every 1 (One) existing fully paid-up equity share of face value of ₹ 1/- each.
The Bonus Shares shall be allotted to the members of the Company whose names appear in the Register of Members/ Register of Beneficial Owners maintained by the Depositories, as on the Record Date, and shall be subject to the provisions of the Memorandum & Articles of Association of the Company and shall rank pari passu in all respects and carry the same rights as the existing fully paid equity shares of the Company.
Pursuant to SEBI (ICDR) Regulations, 2018 and Listing Regulations, 2015, the allotment of shares in bonus issue shall be made only in dematerialized form and thus, in case of members who hold equity shares in dematerialized form, the bonus equity shares shall be credited to the respective beneficiary accounts of the Members with their respective Depository Participant(s) and in the case of Members who hold equity shares in physical form, the bonus equity shares shall be transferred to Suspense Account opened in this regard, within such time as prescribed by law and the relevant authorities, subject to guidelines issued by SEBI in this regard.
**For NMDC Limited**
**Sd/-**
**(Pravin Shekhar)**
**Company Secretary**
**Place: Hyderabad**
**Date: 17th December, 2024**

# మీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?

## తొక్కిసలాట ఘటనపై సంధ్య థియేటర్‌కు నగర సిపి నోటీసులు జారీ

## పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మృతురాలి తనయుడు

## ఊహించని మలుపులు తిరుగుతున్న తొక్కిసలాట కేసు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 17, ప్రభాతవార్త:** సంచలనంగా మారిన సంధ్య థియే టర్ తొక్కిసలాట కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన చిక్కడపల్లి పోలీసులు, ఆ తర్వాత హైకోర్టు మధ్యంతర బెయిల్ రావడంతో విడుదల అయ్యారు. బెయిల్ రద్దు కోసం సూప్రీంకోర్టును ఆశ్రయించాలని నగర పోలీసులు నిర్ణయించారు. అదే సమయంలో ఈ కేసులో ఊహించని ట్విస్ట్‌ను నగర పోలీసులు ఇచ్చారు. సంధ్య థియేటర్ యాజమాన్యానికి పోలీసులు షాక్ ఇచ్చారు. థియేటర్ లైసెన్సు ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. సంచలనంగా మారిన ఆర్టీసీ క్రాస్ సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి థియేటర్ యాజమాన్యానికి నగర పోలీసు కమిషనర్ సివి.ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. థియేటర్ యాజమాన్యం నిరక్ష య్లం కారణంగా ఓ ప్రాణం పోయిందని, లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులకు పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ నెల 4వ తేదీన రాత్రి పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా, సంధ్య థియేటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. థియేటర్‌కు ఇరువైపులా రెస్టారెంట్‌లున్నాయని, నటులొస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్లు ఓ నివేదిక సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, సంధ్య 35 ఎంఎం రెండు థియేటర్‌లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్ళేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్న యాజమాన్యం...రద్దీని నియంత్రించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. ముందస్తు అనుమతి లేకుండా చట్టవిరుద్ధంగా థియేటర్ వెలుపల పెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అభిమానుల గుమిగూడడాన్ని యాజమాన్యం ప్రోత్సహించింది. థియేటర్ వద్ద పరిస్థితులు సంతృప్తికరంగా లేదు, దిగువ బాల్కనీ ఎంట్రీ గ్రిల్ గేట్ ప్రజల ప్రవాహానికి తగినట్లుగా కలిగి లేదు, రద్దీ కారణంగా దెబ్బతిన్నది. నటుడు "అల్లు అర్జున్" థియేటర్‌కి రావడం గురించి స్థానిక పోలీసులకు తెలియజేయడంలో థియేటర్ యాజమాన్యం విఫలమవగా, ఇందుకు ఎలాంటి ఎంట్రీ ప్లాన్ చేయలేదు. నటుల కోసం ఎగ్జిట్, సీటింగ్ ప్లాన్ చేసి, వారిని ప్రజల దృష్టిని ఆకర్షిస్తారని తెలిసినప్పటికీ, థియేటర్ ప్రాంగణంలో ఇన్‌లు, లైటింగ్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి చలనచిత్ర నిర్మాతలను మేనేజ్‌మెంట్ అనుమతించింది, దీని వల్ల ప్రజలు పెద్ద ఎత్తున గుమిగూడారు. నటుడు అల్లు అర్జున్ వచ్చే సమయంలో మేనేజ్‌మెంట్ అతనితో పాటు అతని ప్రైవేట్ సెక్యూరిటీని కూడా థియేటర్ లోపలికి అనుమతించింది, ఇది ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించడంతో పాటు భద్రతా సిబ్బంది కదలిక కోసం ఉద్దేశించిన సీట్ల మధ్య ఉచిత మార్గాన్ని బ్లాక్ చేశారు. మహిళలను చెకింగ్ చేయడానికి డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్(డిఎఫ్ఎండి) ప్రత్యేకంగా మహిళా భద్రతా సిబ్బంది లేరు. అలాగే థియేటర్‌లోకి వెళ్లేందుకు అనుమతించిన టిక్కెట్లు, అనధికార ప్రవేశం, థియేటర్ లోపల రద్దీని తనిఖీ చేయడానికి సరైన వ్యవస్థ లేదు, ఫలితంగా థియేటర్ లోపల ఊపిరి పీల్చుకోవడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. అదే విధంగా థియేటర్‌కు వచ్చిన ప్రముఖుల వాహనాల పార్కింగ్‌కు సరైన వసతి సౌకర్యం లేదు. ప్రధాన ద్వారాల వద్ద గుంపులు గుంపులు వచ్చే రద్దీని నిరోధించడానికి థియేటర్ యాజమాన్యం సరైన భద్రతను ఏర్పాటు చేయకపోవడంతో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నాయి. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందిడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ కేసులో ఇప్పటికే అల్లుఅర్జున్‌ను అరెస్టు చేసి పోలీసులు, ప్రస్తుతం హైకోర్టు అతడికి బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. తాజాగా సంధ్య థియేటర్ లైసెన్సు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసును పోలీసు కమిషనర్ సివి.ఆనంద్ జారీ చేశారు. పదకొండు అంశాలను ప్రస్తావిస్తూ సీపీ సివి.ఆనంద్ షోకాజ్ నోటీసులను జారీ చేశారు. పై విషయాలను బట్టి చూస్తే, థియేటర్‌కి వచ్చే ప్రజలకు సురక్షి తమైన మరియు సురక్షి తమైన వాతావరణాన్ని అందించడంలో యాజమాన్యం విఫలమైందని స్పష్టంగా కనిపిస్తుంది. తాజా నోటీసులతో

# అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్ రద్దుకు హైకోర్టులో పోలీసుల అప్పీల్?

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబం ధించిన కేసులో నిందితుడుగా వున్న సినీనటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌పై పోలీసులు హైకోర్టులోనే అప్పీల్‌కు వెళ్లను న్నట్లు తెలిసింది, ఈ నెల 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మరణించగా తొమ్మిదేళ్ల ఆమె కుమారుడు ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య పోరా డుతుండడం తెలిసిందే. ఈ ఘటనలో మొదట నలు గురిని, ఆ తరువాత మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేయడం విదితమే. చివరగా ఈ నెల 13న అల్లు అర్జున్ ను నాటకీయ పక్కీలో అరెస్టుచేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం, అర్జున్ జైలులోకి వెళ్లిన తరువాత హైకోర్టు ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిలు మం జూరు చేయడం కూడా విదితమే. అయితే మధ్యంతర బెయిల్ తాలూకూ ఉత్తర్వులు కోర్టు నుంచి జైలు అధికా రులకు ఆలస్యంగా అందడంతో అల్లు అర్జున్ 13వ తేదీ రాత్రి జైల్లో ఉండాల్సి వచ్చింది. 14వ తేదీ ఉదయం ఆయన విడుదలయ్యాడు. దీని తరువాత తన అరెస్టు గురించి, కోర్టు బెయిల్ గురించి ఏమీ మాట్లాడలేదు. సంధ్య థియేటర్‌లో జరిగిన దుర్ఘటన దురదృష్టకరమని, ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని తెలిపారు. ఈ ఘటనలో మరణించిన మహిళ కుటుంబాన్ని ఆదుకుం టానని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమా రుడి వైద్య ఖర్చులను భరిస్తానని తెలిపారు.

కాగా అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా దీనిని రెగ్యులర్ బెయిల్‌గా మార్చు కునేందుకు ఆయన తరపు న్యాయవాదులు నాంపల్లి కోర్టులో ప్రయత్నాలు చేబట్టారు. కాగా అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తప్పుపట్టారు. ఇది సరైంది కాదని ఆయన అన్నారు. సిటీపోలీసు ఉన్నతాధికారులు కూడా దీనిని వ్యతిరేకిం చారు. దీనిపై సవాల్ చేస్తామని ప్రభుత్వ న్యాయవాది వెల్లడించారు.

అయితే ఇదంతా జరిగి నాలుగు రోజులు పూర్తికాగా మంగళవారం అల్లు అర్జున్‌కు లభించిన మధ్యంతర బెయిల్ రద్దు కోసం పోలీసు శాఖ తరపున హైకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై పోలీసు అధికారులు మౌనం వహించారు. ఈ విష యాన్ని ప్రభుత్వం చూసుకుంటుందని వారంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అల్లు అర్జున్‌కు లభిం చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసు శాఖ హైకోర్టులో అప్పీల్ చేయాలని నిర్ణయించింది. ఈ విష యమై పోలీసు శాఖ ఇప్పటికే న్యాయనిపుణులతో చర్చించినట్లు తెలిసింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటన వెలువడే వీలుందని సమాచారం. అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్ రద్దుకు అప్పీల్ చేయా లనే నిర్ణయం వెనుక గల కారణాలు తెలియరావడం లేదు.

ఈ కేసులో అల్లు అర్జున్‌కు ఒక రోజులోనే బెయిల్ రావడం ఏమిటని పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నారు. 70 యేళ్లుపైబడిన ఇద్దరు వారం రోజుల తరువాత విడుదల కాగా మరో ఆరుగురు ఇంకా జైల్లోనే ఉన్నారు. ఒకవేళ పోలీసులు హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లి అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌ను రద్దుచేయిస్తే ఐకాన్‌స్టార్ మరోసారి జైలుకు వెళ్లడం ఖాయంగా చెప్పాలి.

**FORM NO. URC-2**
Advertisement giving notice about registration under Part I of Chapter XXI
[Pursuant to section 374 (b) of the companies Act, 2013 and rule 4 (1) of the companies (Authorised to Register) Rules, 2014]
1. Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application has been made to the Registrar at Telangana that M/s. Valmar Projects LLP may be registered under Part I of Chapter XXI of the Companies Act 2013, as a company limited by shares.
2. The principal objects of the company are given below:
   i) To purchase, establish, conduct, manage, takeover, acquire, lease, promote, develop and to carry on the business of running Student stay facility centres, Hostels, boarding and lodging houses, hotels, restaurants, cafes, resorts, vacation/ holiday resorts, villas, lodgings, stalls, summer houses, castles, inns, road houses, motels, taverns, rest houses, guest houses, retreats, cottages, rest rooms, holiday camps, time share resorts, country clubs, mass housing, row housing, tourist bungalows, health care clinics, health spas, health rejuvenation hospitals and all other types of accommodations of all descriptions both across the country and abroad and to carry on similar or connected activities with all facilities and providing all services thereto, to purchase and develop land for visitors, guests or customers to construct ecofriendly buildings, to lease the land to visitors, customers or guests to build pools, spas, cottages and other facilities on their own or on contract basis, to fit up and furnish any property for the purpose of letting the same to visitors, customers or guests either in room, suites, cottages, chalets or otherwise, to sell them, lease them on a time sharing or property sharing basis by days, weeks, months and any undivided shares with or without holiday exchange basis both in India and outside India (outright sale basis);
   ii) To carry on the business of buying and selling land, taking and giving on lease, entering into joint development agreements for commercial, industrial or residential purposes or to buy properties already leased, rented etc to third parties.
   iii) To run educational programmes and courses for training personnel in various fields such as hotel, financial and technical management and to run schools, coaching centers, research centers, hostels, institutes and other allied educational activities.
3. A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at Plot No.6, Road No.1, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana - 500 030.
4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Registrar of Companies, 2nd Floor, Corporate Bhawan, GSI Post, Nagole, Bandlaguda, Hyderabad - 500 068, within twenty one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Dated this 18th day of December, 2024
Name of Applicants
**For Valmar Projects LLP**
1. Vishnuvardhan Babu Manchu (Designated Partner)
2. Pothugunta Gajendra (Designated Partner)

వార్త

పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే, ఏకైక లక్ష్యం పట్ల నమ్మ లగ్నత సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

# పౌష్టికాహార లోపం !

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షలకోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో ప్రధానంగా అనారోగ్యాలతో సతమతమవుతున్నారు. శరీరానికి బలాన్ని ఇచ్చేది ఆహారమే. మెదడు చురుగ్గా ఉండాలన్నా, పనిపాటల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నా తిండిలో పోషక పదార్థాలు అవసరం మేరకు ఉండాల్సి ఉంది. పప్పుదినుసులు, కూరగాయలు, చిరుధాన్యాలు, పాలు, పెరుగు, పండ్లు, గుడ్లు, తదితరవన్నీ తగినన్ని పాళ్లలో తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారు. అదే వ్యక్తికి, తద్వారా దేశానికి మహాభాగ్యమవుతుంది. కానీ భారత్‌లో ఎంత మందికి సమతుల ఆహారం కోసం వెచ్చించగల ఆర్థిక స్తోమత ఉందనేదే ప్రశ్న. ఆరోగ్యవంతమైన, బలమైన ఉత్పాదకశక్తి కలిగిన మానవ వనరులు దేశ ప్రగతికి అత్యంత కీలకం. ఆరోగ్యదాయక జీవనాన్ని గడిపేందుకు అవసరమైన పోషక విలువలు కలిగిన తిండిగింజలను అన్ని కాలాల్లో అందుబాటులో ఉంచడమే ఆహార భద్రత అని ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఓ) నిర్వచించింది. ప్రపంచ జనాభాలో సుమారు నలభైరెండు శాతానికి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని కొనుగోలు చేసేంత ఆర్థిక స్తోమత లేదని ఆ సంస్థ వెల్లడించింది. ఆందోళన కలిగించే విధంగా భారత్‌లో దాదాపు డెబ్భైనాలుగు శాతం మందికిపైగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు.పదహారు శాతం ప్రజలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఎఫ్ఎఓ ఆహార భద్రత పోషణ2023 నివేదిక ఎన్నో ఇలాంటి చేదు నిజాలను వెలుగులోకి తీసుకువచ్చింది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైనవారిలో ఎంత మందికి అవి అందుతున్నాయో అధ్యయనం చేయడమే కాదు పటిష్టమైన పర్యవేక్షణ కూడా అవసరం ఉంది. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లి,బిడ్డకు అందాల్సిన పోష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. కానీ వాటిపై గట్టి చర్యలు తీసులేకపోవడంతో మళ్లీ మళ్లీ పునరావృతం అవుతున్నాయి. పజారోగ్యంపై పంజావిసురుతున్న వ్యాధుల్లో యాభైనాలుగు శాతానికి పైగా పోషకాహార లోపం వల్లనే తలెత్తుతున్నాయని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నిపుణులు పేర్కొంటున్నారు. సమతుల ఆహారానికి దూరమైన చిన్నారులు బరువు, ఎదుగుదల, సమస్యలను ఎదుర్కొంటున్నారు. మెదడులో చురుకుదనం తగ్గిపోయి చదువుల్లో వెనుకబడిపోతున్నారు. రోగనిరోధక శక్తి తగ్గి అనేక వ్యాధులకు లోనవుతున్నారు. అయితే దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన,పాఠశాలల్లోమధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు దశాబ్దాల తరబడి కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తు న్నారు. అయినా భారత్‌లో పోషకాహార లోపం కోట్లాది మందిని పట్టిపీడిస్తున్నది. 2022లో ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. జార్ఖండ్, మహారాష్ట్ర, అసొం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ సమస్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇంకో వైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్ల వయసు ఉన్న మహిళల్లో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. 2030నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు దాదాపు మూడు న్నరవేల కోట్ల రూపాయల వ్యయంతో ఒక ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఉద్దేశాలు,పథకాలు అన్నీ సక్రమంగానే ఉన్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. అయినా అందరికి రెండుపూటలా ఆకలి తీర్చేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యం లాంటివి లేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాటి నుంచో 'కాగ్'హెచ్చరిస్తూనే ఉన్నది. ఇది పాలకులకు తెలియంది కూడా కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణను మరింత పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా హృదయ సౌందర్యం లేకపోతే అదంతా వ్యర్థమే.



వివేకానందుడు

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్

# ఇండియా కూటమి భవితవ్యం?

**దీదీ లాంటి ఫైర్ బ్రాండ్‌కి లేదా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపే ఒక బలమైన నేతకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బిజెపిని సంఘటితంగా బలంగా ఎదుర్కోగలుగుతారు. మహారాష్ట్రలో ఇప్పటికే మహా వికాస్ అఘాడీ కూటమి నుండి సమాజ్‌వాది పార్టీ తప్పుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఇక బీహార్‌లో ఆర్‌జెడి నిర్ణయం ఎలా ఉంటుందనే సందేహాల నడుమ భవిష్యత్తులో ఇండియా కూటమిలో బీటలు ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి భవిష్యత్తులో బలహీన కాంగ్రెస్ ఒంటరిగా బిజెపిని ఓడించే అవకాశాలు లేవు కాబట్టికాంగ్రెస్ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం తాను బలపడుతూ ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారానికి దూరం చేయటం.**



డాక్టర్
తిరుణహరి శేషు

రెండువేల పధ్నాలుగు సంవత్సరం తరువాత భారత దేశ రాజకీయాలలో బిజెపి ఒక బలమైన పార్టీగా ఎదగటమే కాదు ఎన్నికలలో తిరుగులేని విజయాలను కూడా సాధిస్తుంది కాబట్టి 18వ లోక్ సభ ఎన్నికలకు ముందు బలమైన భారతీయ జనతాపార్టీని ఎదుర్కోవటానికి2023 లో జనతాదళ్ (యు) నేత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చొరవతో 28 పార్టీలతో ఇండియా కూటమి (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్‌అలయన్స్) ఏర్పాటైంది. దేశంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు, బలమైన పార్టీలు, కాంగ్రెస్ పార్టీతో జతకట్టి కూటమిగా ఏర్పడటంతో బిజెపికి జాతీయ స్థాయిలో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం ఏర్పడిందనే భావన కలిగింది. ఇండియా కూటమికి కాంగ్రెస్‌పార్టీజాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాతకూటమి ఏర్పాటుకు చొరవచూపిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటకి వెళ్లిపోవటం కూటమికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. కానీ 18వ లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిలోని పార్టీలు 230కి పైగా లోక్‌సభ స్థానాలలో గెలిచి ఒకరకంగా అంచనాలకు మించిన విజయాలనే సాధించిందని చెప్పాలి. బెంగాల్, బీహార్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు సమన్వయంతో పనిచేసి ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించేవారు. కానీ లోక్‌సభ ఎన్నికలలో సాధించిన మంచి విజయాల పరంపరని ఇండియా కూటమి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొనసాగించలేకపోవటం వలన ఇండియా కూటమిలో లుకలుకలు ప్రారంభమై దాని భవితవ్యం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో వచ్చిన అనుకూలతను కొనసాగించటంలో ఇండియా కూటమి వైఫల్యం చెందింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో రెండు కూటములు చెరి ఒక రెండు రాష్ట్రాలలో గెలిచినా కీలక రాష్ట్రాలైన హర్యానా, మహారాష్ట్రలో ఎన్‌డిఎ గెలుపుముందు కాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాలలో ఇండియా కూటమి గెలుపు తేలిపోయింది. కాశ్మీర్‌లో గెలుపుకి నేషనల్ కాన్ఫరెన్స్ జార్ఖండ్‌లో గెలుపుకి జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీలు నేతృత్వం వహించాయి. ఈ రెండు రాష్ట్రాల గెలుపులో కాంగ్రెస్ పాత్ర, భాగస్వామ్యం నామ మాత్రమే. మిత్రపక్షం ఆమ్ ఆద్మీపార్టీని విస్మరించి హర్యానాలో కాంగ్రెస్ ఓటమిస్వయంకృతాపరాధమైతే, మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడిని సమన్వయంతో నడిపించడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం స్పష్టంగా కనిపించిన నేపథ్యంలో కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఈ నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడా తన మార్కు ప్రభావాన్ని చూపించలేకపోయింది.

ముఖ్యంగా మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలలో బిజెపికి తిరుగులేదని మరొకసారి రుజువైతే కాంగ్రెస్‌ని రాజకీయంగా మరింత దెబ్బతీసాయనే చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వంలో బిజెపిని ఎదుర్కోలేమనే అభిప్రాయం ఇండియా కూటమిలోని పార్టీలకి కలుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమికి నాయకత్వం వహించటానికి సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటనతో కూటమిలో లుకలుకలు బయటపడ్డాయి.నాయకత్వ బాధ్యతలనుండి తప్పుకోవాలని కూటమిలోని పార్టీలు కాంగ్రెస్‌ని బలంగా డిమాండ్ చేస్తాయా నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకోటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతుందా అనేది ఇండియా కూటమి భవితవ్యాన్ని తేల్చబోతుంది. కాంగ్రెస్‌తోనే సమస్య ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూటమిని సమన్వయంతో ముందుకు నడిపించటంలోనూ, ఎన్నికలను ఎదుర్కొనే బలమైన వ్యూహాలను రూపొందించ



టంలో వైఫల్యం చెందుతుందనే అభిప్రాయం కలుగుతుంది. కూటమిలో పెద్ద పార్టీగా ఉండటమే నాయకత్వానికి తన అర్హతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. కానీ కాంగ్రెస్ తాను బలపడుతూ కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు అదనపు బలంగా మారితేనే బిజెపిని ఎదుర్కొని రాజకీయంగా బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగగలుగుతుంది. గెలుపు అవకాశాలు ఉన్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ముందు చతికిలపడటం రాజస్థాన్‌లో అధికారాన్ని కోల్పోవడం, మహారాష్ట్రలో దారుణ పరాజయం పాలు కావటం కాంగ్రెస్ బలహీనతకు అద్దం పడుతుంటే మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, డిఎంకె నాయకుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వారి రాష్ట్రాలలో బిజెపికి ఎదురొడ్డి నిలిచి మంచి విజయాలను సాధిస్తున్నారు. కూటమిలో ఎదురవుతున్న సమస్యలకు కాంగ్రెస్ పార్టీ మూల కారణంగా మారుతుంది. కాంగ్రెస్ బలహీనత కూటమిపై ప్రతికూల ప్రభావం చూపెడుతుంది. కాబట్టి కాంగ్రెస్ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్,అస్సాం,హర్యానా రాష్ట్రాలలో బలంగా ఎదగాలి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో 49లోక్‌సభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ గెలిచింది కేవలం 18 లోక్‌సభ స్థానాలలో మాత్రమే. గత బీహార్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ బలహీనత ఆర్‌జెడి ని అధికారానికి దూరం చేసింది.

కాబట్టి కాంగ్రెస్ నాయకత్వం, వ్యూహకర్తలు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ బలోపేతంపై,లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకపోవటంపై దృష్టి పెడితే కాంగ్రెస్ బలపడే అవకాశం ఉంటుంది.కాంగ్రెస్ ముందుగా తన ఇంటిని చక్కదిద్దుకునే క్రమంలో ఇండియా కూటమి నాయకత్వ బాధ్యతలు నుండి తప్పుకొని కూటమిలోబలమైన నేతలుగాముద్రపడ్డ మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, స్టాలిన్ లాంటి వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే జాతీయ రాజకీయాలలో బిజెపికి ఇండియా కూటమి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడే అవకాశంఉంటుంది.ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహిస్తుంటే కూటమి మరింత బలహీనపడే అవకాశం లేకపోలేదు. కాబట్టి నాయకత్వ బాధ్యతలు నుండి కాంగ్రెస్ తప్పుకొని మరొక పార్టీకి అవకాశం ఇస్తే ఏ కూటమిలో లేని తటస్థ పార్టీలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, బిజెడి బిఆర్ఎస్, ఎంఐఎం లాంటి పార్టీలు కూడా కూటమిలో చేరే అవకాశాలు లేకపోలేదు.ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నానని దీదిప్రకటించారు. అఖిలేష్ యాదవ్, శరత్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు కూడా ఇండియా కూటమికి దీది నాయకత్వం వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనూహ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత విజయసాయిరెడ్డి కూడా ఇండియా కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దీదీ దేశంలో ఏకైక మహిళా ముఖ్యమంత్రి మాత్రమే కాదు 2019 లోక్ సభ ఎన్నికలలో పశ్చిమబెంగాల్ లో బిజెపి 18 లోక్ సభ స్థానాలు గెలిచిన తర్వాత బెంగాల్‌ని చెజిక్కించుకోటానికి బిజెపి ఒకరకంగా బెంగాల్‌పై రాజకీయంగా దండయాత్ర చేస్తుందనే చెప్పాలి కానీ దీది బిజెపినిసమర్థవంతంగా ఎదుర్కొంటూ శాసనసభ ఎన్నికలలోనూ లోక్‌సభ ఎన్నికలలోనూ బిజెపిపై పైచేయి సాధించి బిజెపిని బలంగా ఒంటరిగా ఎదుర్కొంటున్న నాయకురాలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల బెంగాల్‌లో జరిగిన ఆరు శాసనసభ స్థానాల ఉప ఎన్నికలలో కూడా ఒక్కస్థానంలో కూడా బిజెపిని గెలవనీయకుండా దీది తన సత్తా చాటారు. కాబట్టి దీదీ లాంటి ఫైర్ బ్రాండ్‌కి లేదా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపే ఒక బలమైన నేతకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బిజెపిని సంఘటితంగా బలంగాఎదుర్కోగలుగుతారు. మహారాష్ట్రలో ఇప్పటికే మహా వికాస్ అఘాడీ కూటమి నుండి సమాజ్‌వాది పార్టీ తప్పుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఇక బీహార్‌లో ఆర్‌జెడి నిర్ణయం ఎలా ఉంటుందనే సందేహాల నడుమ భవిష్యత్తులో ఇండియా కూటమిలో బీటలు ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి భవిష్యత్తులో బలహీన కాంగ్రెస్ ఒంటరిగా బిజెపిని ఓడించే అవకాశాలు లేవు కాబట్టికాంగ్రెస్ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం తాను బలపడుతూ ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారానికి దూరం చేయటం. ●

# ప్రజావాక్కు



## ప్రజల సమస్యలు పట్టించుకోండి

గ్రామాలలో పంచాయతీ ఎన్నికల అలజడి మొదలైనది. గతంలో పెట్టుబడి పెట్టిన సర్పంచ్‌లు లబోదిబో అంటూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ముందు నిరసన వ్యక్త పరుస్తున్నారు. గ్రామలలో ఎక్కడి సమస్య లు అక్కడనే ఉన్నవి. కొన్ని పంచాయతీలు కార్పొరేషన్ కల్పలని మంత్రివర్యులు కలెక్టరు నివేదిక ఇచ్చినారు. పంచాయతీ ఓటరు లిస్టు పరిశీలనా సవరణ వివరణ జరుగుతుంది, బడబాబులుపంచాయతీలో కలపోదని, బీదవాళ్లు, మధ్య తరుగతి వాళ్లు యధారాజా తథా ప్రజా అన్నచ్చందంగా ఉన్నారు.అట్లాగే ఎప్పుడు ఏవార్త ఎట్లావస్తదో అని ఎదురు చూస్తున్నారు.అట్లానే గ్రామాలలో స్ట్రీట్ లైట్స్ వేలగటం లేదు,రోడ్ మధ్యలోని లైట్లు కూడా వెల్గటం లెవ్వు,ఎక్కడి చెత్త అక్కడనే ఉన్నది. దోమలు, కుక్కలు, కోతుల బెడదా పెరిగింది.ప్రజలు పౌరులు ఆలోచనలో ఉన్నారు. ముందు ప్రజల సమస్యలు తీర్చండి.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

## ప్రభుత్వ ఆస్పత్రులకై కృషి జరగాలి

భారత ప్రధాని దృష్టిలో గతకాంగ్రెసుపాలనంతా రాజ్యాంగ దుర్వినియోగమైపోయిందనిమాటిమాటికి విలపించడం పరిపాటైపోయింది. పరిపాలనలో ఏ రాజకీయ పార్టీ నూటికి నూరుపాళ్లు పరిశుద్ధపాలన చేయలేదు. అందులోని మంచిని కూడా గ్రహించాలి. మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,ఆయన మంత్రి వర్గంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్,అంబేద్కర్ మరికొందరు, అలాగే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ నిర్మాణంలో ప్రథమ భాగస్వాములు.వీరెవరూ రాజ్యాంగాన్ని అవహేళన చేయడం కాని అవమాన పరచడం కానీ చేయలేదే.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## మరిన్ని అన్నాక్యాంటీన్ల ఏర్పాటు అవసరం

అన్నా క్యాంటీన్లు నగరంలో చిన్న జీతగల్లు అనేకమందికి ,హోటల్ లో ప్రస్తుత అధిక ధరలతో భోజనం చేయలేని వారికి ఎంతో ఉపయోగం. అయితే వాటిని గ్రామాలకు విస్తరింప చేయడం మంచిదేగానీ,గ్రామ ఇళ్ళల్లో ఎక్కువ సీనియర్ సిటిజన్లు ఉన్నారు. నిరుద్యోగులు వృత్తులు లేక పట్టణాల్లో బ్రతుకు శరణ్యం.నిధులు అనుకూలిస్తే నగరాల్లో మరిన్ని ఏర్పాటు చేయాలి.

- బొల్లోజు మేఘనాదాం, విశాఖపట్నం

## తీసికట్టుగా మారుతున్న భద్రతా ప్రమాణాలు

ఈ మధ్య కాలంలో అనేక పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి.మృతదేహాలను పోస్టుమార్టంకితరలించడం, క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు పంపించడం, మృతుల కుటుంబాలకుపరిహారం ప్రకటించడంతో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వాలు భావించినంతకాలం ఇటువంటి దురదృష్టకర ఘటనలు జరుగుతునే వుంటాయి. కార్మికులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలు ప్రమాదం జరిగాక మృతుల కుటుంబాలను, క్షతగాత్రులనుఆదుకోవడానికి కూడా ముందుకు రావడం లేదు. పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇల్లు చేరడం కష్టంగా మారింది.ముఖ్యంగా పలురసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలులేకపోవడం, నైపుణ్యంగల కార్మికులను తీసుకోకపోవడం అధిక ప్రమాదాలకు కారణంగా చెప్పొచ్చు.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సమ ప్రాధాన్యత ఇవ్వాలి

నేడు సమాజంలో మంచికి స్పందన కరవు అయ్యింది. చెడుకు ఆకర్షణ ఆదరణ ఎక్కువయింది. మంచి చేసిన వారికి గుర్తింపు రాదు. మంచి వార్తలకు ప్రచారం రాదు. కేవలం రాజకీయ సినీమా వాళ్ల విషయంలో ఉన్న ఆరాటం మరి ఇతరుల పట్ల ఉండదు. సినిమా వాళ్లజీవితంలో ఎంజరిగినాఅదో పెద్ద సెన్సేషన్.ఒక క్రీడాకారుడు ఎంతో గొప్పవిజయం సాధించినా దానికి పెద్ద గుర్తింపు ఇవ్వరు.ఒక ప్రముఖ సంగీత విద్వాంసుడు మరణించినా పేరుకు స్పందనతప్ప.ఇటీవల చెస్‌యువ క్రీడాకారుడు గుకేష్ పెద్ద ఎత్తున విజయం సాధించాడు. కానీ అతని పట్ల మీడియా అంత పెద్ద ప్రచారం చేయలేదు.అలాగే ఇటీవల కన్నుమూసిన ప్రముఖ తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ పట్ల మీడియా చిన్న చూపుచూసింది.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## భారీ జరిమానాలు విధించాలి

రాష్ట్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. కేసులు నమోదు చేస్తున్నారు. అయితే అందువలన అక్రమ తరలింపు ఆగే పరిస్థితిలేదు. అలాగే పట్టుబడిన బియ్యం కాలం గడిచే కొద్దీ పురుగుపట్టి ఎందుకూ పనికిరాని ప్రమాదంఉంది. అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి,పట్టుబడిన బియ్యాన్నివేలం వేయాలి. అక్రమాలకు పాల్పడిన వారికి భారీ జరిమానాలు విధించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వలసదారుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వివిధ కారణాల వల్ల వలస వెళ్తుంటారు. ఈ వలసలు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికిగానీ, జీవితాన్ని కాపాడుకోవడానికి గానీ జరుగుతుంటాయి. ఇలాంటి వలసదారుల హక్కులను గుర్తించడం, వారి కష్టాలను అర్థం చేసుకోవడం, వారికి సహాయం చేయడం కోసం అంతర్జాతీయ వలస దారుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న జరుపుకుంటారు. డిసెంబర్ 18ను అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా 2000లో ఐక్యరాజ్యసమితి ప్రధాన అసెంబ్లీ ప్రకటించింది. 1990లో ఇదే తేదీన అంతర్జాతీయ వలసదారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన కన్వెన్షన్ ఆమోదించబడింది. ఈ నేపథ్యంలో వలసదారుల హక్కులను, వారితో ఉన్న సమస్యలను చర్చించేందుకు ఈ రోజు గుర్తింపును పొందింది. తక్కువ ఉపాధి అవకాశాలు, దారిద్ర్యం వలన వేలాది మంది మెరుగైన జీవనోపాధి కోసం వలస వెళ్లాల్సివస్తుంది. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు (ఎడతెరిపి లేని వరదలు, కరవులు, అగ్ని పాతాలు) ప్రజలను వలసలకు బలవంతం చేస్తాయి. కొంతమంది జీవితంకోసం శరణార్థులుగా వలస వెళ్తే, మరికొందరు భద్రత కోసం కొత్త ప్రాంతాలను ఆశ్రయిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం యువత వలసలు చెయ్యటం సర్వసాధారణం. వలసదారులు వారి కృషితో అతిధి దేశాలకు ఆర్థికంగా విశేష ప్రయోజనం కలిగిస్తారు రెమిటెన్సుల రూపంలో స్వదేశాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక మద్దతును అందిస్తారు. వారి సాంస్కృతిక సంపదతో కొత్త ప్రాంతాలను సుసంపన్నం చేస్తారు. సంగీతం, భాష,ఆహారపు అలవాట్లు వంటి అంశాల్లో కొత్త మార్పులను తీసుకురావడంలో వీరు కీలక పాత్రపోషిస్తారు. వలసదారులు వారిమేధస్సు, సాంకేతిక నైపుణ్యాలను అతిథి దేశాలకు అందించడంతో పాటు స్థానిక




సమాజ అభివృద్ధికి తోడ్పడతారు. వలసదారులు తరచూ వివక్షకు గురవుతుంటారు. తక్కువ వేతనాలు, నిస్సహాయ పరిస్థితు లు, చట్టపరమైన రక్షణల లోపం కారణంగా వారు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారు. భాషా, ధార్మిక భిన్నత్వాలు వలసదారులను ఒంటరితనానికి గురి చేస్తాయి. అనేక దేశాలు వలసదారుల హక్కులను పరిగణలోకి తీసుకోవడం లేదా వారి అవసరాలను సరైన విధంగా సమర్థించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొన్నిసార్లు వలసదారులు స్థిరమైన ఉపాధి లేకుండా ఆర్థిక అనిశ్చితిలో చిక్కుకుపోతున్నారు. భారతదేశం ప్రాచీన కాలం నుండి వలసదారులను స్వీక రించే సంప్రదాయాన్ని కలిగి ఉంది. ఉపాధి కోసం కార్మిక వలస ఎక్కువగా కనిపిస్తుంది.ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వలసపోయే భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. వీరు భారతీయ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని తెస్తున్నారు. తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, అరుణాచలప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వివిధప్రాంతాల నుండి వచ్చిన శరణార్థులు భారత ప్రభుత్వం ద్వారామద్దతుపొందుతున్నారు. వలసదారుల కష్టాలను సమాజం గుర్తించడం, వారిపై ఉన్న అపనమ్మకాల్ని తొలగించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. వలసదారుల రక్షణ, హక్కులకోసం అంతర్జాతీయ స్థాయిలో పటిష్టమైన విధానాలను రూపొందించేందుకు ఇది ప్రేరణగా పని చేస్తుంది. వలసదారులు స్థానిక సమాజంలో సమగ్ర పరచబడేందుకు అవసరమైన చర్యలను ప్రోత్సహించడానికి ఈ రోజు దోహదపడుతుంది. వలసదారులు ప్రపంచ ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలకు ఎంతగానో తోడ్పడుతున్నారు.వారి కృషిని గౌరవించడం మన కర్తవ్యం. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఈ అంశంపై మరింత అవగాహన కలి గించి, వారి హక్కులకు శ్రద్ధ వహించే దిశగా సమాజాన్ని ప్రోత్సహిస్తుంది. వలసదారులను అర్థం చేసుకుని, వారికి సహకరించడం ప్రపంచ సమాజంగా మన సామూహిక బాధ్యత. ●

# అపర కుబేరుల సంపద అందరిదా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

ఆర్థిక అభివృద్ధి అనేది అందరిదీగా ఉండాలని, మానవ అభివృద్ధిగా ఉండాలని మహాత్మాగాంధీజీ అభిప్రాయం. నేడు ప్రపంచ దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కొందరిదిగానే ఉంటూ ఆయా దేశాలలో ఉన్న వనరులనుఅప్పనంగా పాలకుల నుంచి పెట్టుబడిదారులు పొందుతూ మిలియనీర్లు బిలియనీర్లుగా మారుతూ అరకొర ఉద్యోగావకాశాలు కల్పించుతూ అశేష ప్రజానీకాన్ని పేదరికంలో ఉంచుతూ జరిగే వృద్ధి ప్రక్రియ ఎవరికి ఉపయోగమో పాలకులుగమనించాలి. మన దేశంలో 2023-24లో ఎకనామిక్ సర్వే నివేదిక ప్రకారం మనం 78.5 లక్షల ఉద్యోగాలు వ్యవసాయేతర రంగాలలో ప్రతి సంవత్సరం 2030 వరకు కల్పించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఉద్యోగ కల్పన మన అపర కుబేరులు కల్పించగలరా? భారత్‌లో కుబేరుల సంపద ట్రిలియన్ డాలర్లకు చేరింది. కుబేరుల సంపద అంతా దేశానికి చెందిన సంపదగా భావించాలా? వీరి సంపద ప్రజల ఆస్తిగా భావించి సంతోషించాలనే ఆలోచన కలగడం సహజం. ప్రపంచంలో బిలియనీర్ల సంపద అంతా వారి వారి వ్యక్తిగత సంపద అయినప్పుడు అది దేశ ప్రజల ఆస్తిగా ఎలా భావించగలం. వివిధ వ్యాపారాల ద్వారా, సంస్థల ద్వారా ప్రపంచ కుబేరులు కొంత మేరకు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఊతమిస్తున్నట్టుగా చెప్పలేం. అపర కుబేరులు సంపదంతా న్యాయబద్ధమైన సంపదగా కూడా ప్రజలు భావించడం లేదు.అవినీతి వలన సంపాదించిన ధనమంతా ప్రపంచ ఆర్థికవ్యవస్థలను బలోపేతం చేయగలవా? భారత దేశంలో కూడా బిలియనీర్లసంఖ్య 334చేరింది. వీరిమొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రభుత్వఆస్తులను ప్రైవేట్ పరం చేయడం అవినీతి అవుతుంది. ధనికుల నుంచి వచ్చే పన్నులను తగ్గించి వారికి రాయితీలిస్తే ప్రభుత్వ ఆదాయం తగ్గి ప్రజాసేవలో తగ్గేదిగా చేయడం కూడా అవినీతి. ఆర్థికాభివృద్ధిలో నిరుపేదల మమేకం కాలేకపోవడం వలన వనరులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వలన ఆదాయ అసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా మారుతున్న ముఖచిత్రమే అవినీతి. ఇక్కడ అవినీతిలో ఇచ్చేవాడు తీసుకునేవాడు ఇద్దరూ బాగుపడుతున్నారు చెడిపోయేది పేదోడే.ఈ దోపిడీ ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నది. ప్రజలందరికీ ఆ వృద్ధిఫలాలు అందవు.ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అవినీతి ఒక అవరోధంగా ఉంది. ఉత్పత్తి కార్యక్రమాలు తగ్గిపోతున్నాయి. ధనవంతులు రాజకీయాలు నిర్ణయించడమే కాకుండా బ్యాంకులను నియంత్రించడం ఉత్పత్తి కార్యక్రమాలను నియంత్రించడం వలన డెమోక్రసీ ప్లూటోగ్రఫీగా మారి ప్రజలను నిరుపేదలుగా ఉంచుతున్నారు. అవినీతి అంటే అధికారంలో నిజాయితీ లేనితనం.అవినీతి అవగాహన సూచిక 2021లో 180 దేశాలను మన దేశం 85వ స్థానంలో ఉందంటే ఆశ్చర్యమేస్తుంది.దీనివల్ల ప్రజల ఆర్థిక అభివృద్ధి పనులలో మమేకం కాలేక ఉచితాల కోసం ఎగబడుతున్నారు.అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధం ఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ఆర్థిక అభివృద్ధిజరిగి పేదరికం తొలగిపోయే సమయంలో అవినీతి అడ్డంగా ఉండడంతో వృద్ధి ఫలాలు పేదలకు అందకుండా పోతున్నాయి. ప్రజల సొమ్ము అవినీతి సొమ్ముగా మారిపోతున్నది. ఈ అక్రమ సంపాదనతో ఆదాయ అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అభివృద్ధి మార్గాలు మూసుకుపోతున్నాయి. వనరుల ఉపయోగంలో అసమర్థత ఏర్పడుతుంది. నైపుణ్యం తగ్గి మార్కెట్లో నిర్వీర్యం అవుతున్నాయి. ఫలితంగా జాతీయ ఆర్థిక అభివృద్ధికి ముప్పు ఏర్పడుతున్నది. పన్ను ఎగవేతల వలన లక్షల కోట్లు ధనికులు స్వాహా చేస్తున్నారు. ప్రాజెక్టులు నిర్మాణం జాప్యం వలన కోట్లాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టంజరుగుతున్నది. విద్యుత్ శక్తిరంగంలో 50శాతం ఆదాయం అవినీతిలో రాకుండా పోతున్నది.మనదేశంలో ప్రజలకు అందవలసిన సదుపాయాల శాతం అవినీతి రూపేణా దోచబడుతున్నాయని ప్రపంచ బ్యాంకు అంచనా.అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధం ఉన్నదని,అందువలన యువత అక్రమ మార్గాలే మంచివిగా భావించి డబ్బుసంపాదన చేయబడి చేయరాని పనులు చేస్తూ సమాజాన్ని అధోగతి పాలు చేస్తున్నారు. మినిస్టర్స్ బ్యూరోక్రాట్స్ అనేక స్కాముల్లో ఇరుక్కుని వేలకోట్ల ప్రజాధనాన్ని వనరులను చేజిక్కించుకొని రాత్రికిరాత్రే కుబేరుల జాబితాలో చేరుతున్నారు. నూతన ఆర్థిక విధానాలు 1991 లో చేపట్టిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతం పుంజుకుంది. సంక్షేమ రాజ్యస్థాపన లక్ష్యాన్ని విరుద్ధంగా దేశపాలకులు 1991లో ఆర్థికసంస్కరణ పత్రాలపై సంతకాలు చేయడం వలన విదేశీ పెట్టుబడులు ప్రత్యక్షంగా దేశంలోకి ప్రవేశించాయి. ఫలితంగా 1995లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు దేశంలో ఉండగా నేడు 334పెరిగారు. 1991లో కేవలం ఒకే ఒకశాతం ప్రపంచ జీడీపీలో మన వాటా ఉండగా నేడు నాలుగో లేదా ఐదు శాతానికి పెరిగింది. ఈ పెరిగిన జీడీపీ ఎవరి జేబులోకి పోతుంది. ప్రపంచపేదల్లో 1/4వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు అవినీతిపరమైన భారతీయులు కొందరి సిస్ బ్యాంకులో డబ్బు దాచుకున్నారని 2015-16 లో ఆ బ్యాంక్ అధికారులు ఒప్పుకోవడం జరిగింది. ప్రతి రూపా యిని వెనక్కి తెస్తామని ఆనాడు అన్నారు. ఇది తెచ్చి దేశాభివృద్ధికి ఉపయోగించి ఉంటే, అభివృద్ధి రీత్యా మన దేశం ఎంతో అభివృద్ధి ఉండేది. ●

# రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశానికి ఓటింగ్




'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం రాజ్యాంగ సవరణ బిల్లు

269 మంది అనుకూలం, 198మంది వ్యతిరేకం

సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం నిర్దేశించిన రాజ్యాంగసవరణ బిల్లును ఓటింగ్ మెజార్టీతో ఎన్డీయే సర్కారు లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈబిల్లుకు అనుకూలంగా 269 మంది ఎంపిలు ఓటువేయగా 198 మంది వ్యతిరేకిస్తూ ఓటువేసారు. మెజార్టీ ఎంపిలు రాజ్యాంగసవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంతో న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా పార్లమెంటు, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు వీలు కలుగుతుంది. మొత్తం 461 ఓట్లలో మూడింట రెండొంతులమెజార్టీ అవసరం అవుతుంది. అంటే 307మంది మద్దతు రావాలి. అయితే ప్రభుత్వం 269 ఓట్లు మాత్రమే సాధించింది. ఇక విపక్షం 198ఓట్లు సాధించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన ప్రతిపాదన మూడింట రెండొంతుల మెజార్టీని సాధించడంలో విఫలం అయిందని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ ప్రకటించారు. అంతేకాకుండా ఓటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన పోస్టు చేసారు. ఠాగూర్ సహచ ఎంపి శశిథరూర్ కూడా ఓటింగ్ గణాంకాలను లేవనెత్తుతూ మెజార్టీ కూడగట్టలేకపోయిందని విమర్శించారు. నిజానికి బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 మంది ఎంపిలున్నారు. విపక్ష కాంగ్రెస్‌కూటమి ఇండియాకు 234 మంది ఉన్నారు. ఎన్డీయేకు ఉన్న పూర్తి బలం కూడా మెజార్టీకి సరిపోదు. అయినా కూడా పాలకపక్షం నియంతృత్వంతో బిల్లులను ప్రవేశపెడుతోందని అన్నారు. మెజార్టీ తగ్గుతున్నందువల్లనే బిజెపి మిత్రపక్షాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌నుంచి నలుగురు ఎంపిలు, అకాలిదళ్ నుంచి ఒకరు మద్దతునిచ్చారు. దీనితో ప్రధాని మోడీకి మరో తొమ్మిది మంది ఓట్లు అవసరం అయ్యాయి. ఇందుకోసం వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి ముందు బిల్లును ప్రవేశపెట్టి ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగా ఈ కమిటీలో సభ్యులుంటారు. మంగళవారం మధ్యాహ్నం 129వ సవరణ బిల్లును లోక్‌సభలో న్యాయశాఖమంత్రి ప్రవేశపెట్టారు. విపక్షాల తీవ్ర నిరసనల నినాదాల మధ్య ఈ బిల్లు ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్‌నుంచి మనీష్ తివారి, సమాజ్‌వాది ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి నుంచి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె నుంచి టిఆర్ బాలులు ఈ బిల్లుప్రవేశ పెట్టిన తీరుపై విరుచుకుపడ్డారు. థాకరే శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ అధినేత శరద్‌చంద్ర పవార్‌లు కూడా ఈబిల్లును వ్యతిరేకించారు. టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఈ బిల్లుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజ్యాంగ మౌలిక స్వరూపస్వభావాన్నే ఈ సవరణ బిల్లు మార్చివేస్తోందని లౌకికతత్వ వ్యతిరేక కసరత్తు అని మరింత నియంతృత్వ పోకడలకు దారితీస్తుందని అన్నారు. ప్రతి 15 ఏళ్లకు పదివేలకోట్లుకావాలనడం అధిక వ్యయం కాదా? ఎక్కడ ఖర్చు కట్టడిచేసినట్లని చెప్పిన టిఆర్‌బాలు జెపిసికి నివేదించాలని డిమాండ్ చేశారు. బిజెపి మిత్రపక్షాలు తెలుగుదేశం, షిండే శివసేన, జెడియు నితీష్ కుమార్‌పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏకకాలంలో ఎన్నికలు జరుపుకున్న అనుభవం ఉందని, సంపూర్ణ మద్దతిస్తున్నట్లు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కేవలం ఎన్నికల ప్రక్రియలో సంస్కరణల కోసమే ఈ చట్టాలను తెస్తున్నామని దీనివల్లసులభతరం అవుతుందని, రాజ్యాంగానికి, రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండబోదన్నారు.



## నిన్న పాలస్తీనా, నేడు బంగ్లాదేశ్ బ్యాగ్‌లు

### వినూత్నంగా ప్రియాంక గాంధీ సంఘీభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో అరంగేట్రంచేసిన కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి, వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా రోజురోజుకూ కొత్త గెటప్‌తో వస్తున్నారు. ముందురోజు పాలస్తీనా బ్యాగ్‌ను చేతధరించి వచ్చిన ప్రియాంక రెండోరోజు అంటే మంగళవారం బంగ్లాదేశ్ అని రాసి ఉన్న చేతిబ్యాగ్‌ను ధరించి పార్లమెంటు ఆవరణలో కనిపించి అందరినీ ఆకర్షించారు. బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న హిందూ, క్రిస్టియన్ మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ ఈ బ్యాగ్‌లను ధరించి పార్లమెంటుకువచ్చారు. ఈచేతిబ్యాగ్‌లతోనే ఎంపిలు కూడా నిరసన ప్రదర్శననిర్వహించారు. బంగ్లాదేశ్ మైనార్టీల వెన్నంటే మేం అన్న నినాదాలు రాసి ఉన్న బ్యాగ్‌లు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ ఉదారంగ బ్యాగ్‌ను ధరించి పార్లమెంటులో కనిపించారు. ఆ బ్యాగ్‌పై బంగ్లాదేశ్‌లోని హిందూ, క్రిస్టియన్ల వెన్నంటే మేం ఉంటామని నినాదాలు రాసి ఉన్నాయి. ముందురోజు పాలస్తీనా వాసులకు సంఘీభావం ప్రకటించిన ప్రియాంక మంగళవారం బంగ్లాదేశ్‌లోని హిందూ క్రిస్టియన్ మైనార్టీలకు సంఘీభావం ప్రకటించారు. జీరో అవర్‌లో కూడా ప్రియాంక మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్‌చేసారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో వెంటనే చర్చించి ఆ వర్గాలకు న్యాయం చేయాలన్నారు.


## రష్యా లెఫ్టినెంట్ జనరల్ హత్యలో ఉక్రెయిన్ హస్తం



**కీవ్, డిసెంబరు 17:** సాయుధ బలగాల్లో ఓ ఉన్నతస్థాయి అధికారి బాంబు పేలుడులో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ ఇగోర్ కిరిలోవ్‌ను హత్య చేసింది తామేనని సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ ఉక్రెయిన్ (ఎస్‌బియు) వెల్లడించింది. స్పెషల్ ఆపరేషన్‌లో కిరిలోవ్‌ను అంతం చేశామని ఎస్‌బియు చెప్పినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఉక్రెయిన్ సైన్యంపై నిషేధిత రసాయన ఆయుధాల వినియోగానికి లెఫ్టినెంట్ జనరల్ కిరిలోవ్ అనుమతులు జారీ చేశారని ఉక్రెయిన్ ఇటీవల ఆరోపించింది. ఆయనను యుద్ధ నేరస్థుడిగా పరిగణిస్తున్నామని పేర్కొంది. ఇలా ప్రకటించిన కొన్ని గంటల్లోనే లెఫ్టినెంట్ జనరల్ లక్ష్యంగా దాడి జరిగింది. ఈ ఘటనలో కిరిలోవ్‌తోపాటు ఆయన సహాయకుడు ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్‌పై దాదాపు మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో రష్యా కోల్పోయిన అత్యంత సీనియర్ స్థాయి అధికారి ఈయనే కావడం గమనార్హం. ఇటీవల రష్యాకు చెందిన ఓ ఆయుధాల నిపుణుడు కూడా తన సొంత ఇంట్లో హత్యకు గురయ్యాడు.

2017 నుంచి రష్యా జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా లెఫ్టినెంట్ ఇగోర్ కిరిలోవ్ కొనసాగుతున్నారు. ఉక్రెయిన్‌పై రసాయన ఆయుధాలను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డ్రోన్ల సహాయంతో ఉక్రెయిన్ సైనికులపై రసాయనాలు విడుదల చేస్తున్నారని, దీంతో అనేకమంది అనారోగ్యం బారినపడ్డారని ఉక్రెయిన్ భద్రతా విభాగం ఎస్‌బియు గతంలో పేర్కొంది. ఈ క్రమంలోనే జనరల్ కిరిలోవ్‌పై బ్రిటన్‌కూడా ఆంక్షలు విధించింది. రష్యా తరఫున అసత్యప్రచారాలు చేస్తున్న వ్యక్తిగా పేర్కొంది. అయితే, ఉక్రెయిన్‌పై రసాయన ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు విస్తోన్న వార్తలను ఖండిస్తోన్న రష్యా జెలెన్‌స్కీ సేనలే ఈ తరహా దాడులకు ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడింది. ఇదిలా ఉంటే, మాస్కోకు సమీపంలో రిజియాన్స్కీ ప్రాస్పెక్టెలోని నివా సముదాయం వద్ద ఈ పేలుడు జరిగింది. ఓ స్కూటర్‌లో పేలుడు పదార్థాలు అమర్చినట్లు రష్యా దర్యాప్తు కమిటీ గుర్తించింది. ఈ పేలుడు ప్రదేశం అధ్యక్ష భవనం క్రెమ్లిన్‌కు కొంత దూరంలోనే ఉంది.

## వనౌటు ద్వీపంలో భారీ భూకంపం..ఎంబసీలు ధ్వంసం




**పోర్టువిలా, డిసెంబరు 17:** పసిఫిక్ ద్వీప దేశం వనౌటులో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోఉన్న వనౌటు తీరంలో ఈ విపత్తు చోటు చేసుకుంది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలో అతిపెద్ద నగరమైన పోర్ట్‌విలాకు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్న ట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూకంపం తర్వాత పలుమార్లు ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్లపాటు తీవ్రంగా కంపించడంతో దేశవ్యాప్తంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపం ధాటికి పలుచోట్ల భవనాలు నేలకూలాయి. పోర్ట్‌విలాలోని పలు దేశాల రాయబారకార్యాలయాలు ఉన్న భవనం తీవ్రంగా ధ్వం సమైంది. ఈ భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో అమె రికా, ఫ్రాన్స్ సహా పలు దేశాల ఎంబసీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. భూకంపం వల్ల పైఅంతస్తులు కూలిపోవడంతో ఆ ఆఫీసులు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో తమ కార్యకలాపాలను నిలిపి వేసినట్లు ఆయా ఎంబసీలు ప్రకటించాయి.

భూకంపం కారణంగా ఇప్పటివరకు ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. పలువురు గాయపడినట్లు సమాచారం. పూర్తి నష్టంపై ఇప్పుడే అంచనాకు రాలేమని అధికారులు చెబుతున్నారు. ప్రకంపనల నేపథ్యంలో ప్రభుత్వ వెబ్‌సైట్లు ఏవీ పనిచేయడంలేదు. పోలీసు స్టేషన్లు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ఫోన్లు కలవడం లేదని పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. భూకంపం సమయంలో ప్రజలు పరుగెడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

పసిఫిక్ మహాసముద్రంలోని 80 చిన్నచిన్న దీవుల సముదాయమే వనౌటు. ఇక్కడ 3.30 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇది రింగ్ ఆఫ్ ఫైర్‌జోన్‌లో ఉండటంతో ఇక్కడ తరచూ ప్రకంపనలు సంభవిస్తుంటాయి. తాజా భూకంపంతో తీరంలో సునామీ హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే, కొంతసేపటి తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు.

## రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్‌గాంధీ భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ కెంపి రాహుల్‌గాంధీ ఈ నెల 19న తమ పార్టీ ఎంపిలతో భేటీ కానున్నారు. పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ జరగనుంది. వన్ నేషన్, ఎన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంట్‌లో అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. గౌతమ్ అదానీ అంశం, రైతులకు కనీస మద్దతు ధర తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో సభలు వాయిదా పడుతూ వచ్చాయి. చివరకు ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో, ఈ నెల 16, 17 తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో వాడీవేడి చర్చ జరిగింది. రాజ్యాంగాన్ని దేశ పరిస్థితులకు అనుకూలంగా మార్చకుండా కాంగ్రెస్ పాలకులు వందలకొద్ది సవరణలు చేస్తూ వచ్చారని ప్రభుత్వం విమర్శించింది. దేశం కోసం ఇంతవరకు ఏమీ చేయని బిజెపి మాకు రాజ్యాంగం గురించి పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ క్రమంలో ఈ నెల 19న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఎంపిలతో భేటీ కానుండడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాంగంపై చర్చ జరిగిన రెండు రోజులు మినహా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇంతవరకు ఉభయ సభలు సజావుగా సాగలేదు. ఇకముందైనా సభాకార్యకలాపాలు సజావుగా సాగుతాయా లేదా? అనేది అనుమానంగా ఉన్నది.

## అధినేతల చేతుల్లో కీలుబొమ్మను కానేకాను..

### ఎన్సీపీ అజిత్ వర్గంనేత చగన్ భుజబల్ అసమ్మతిగళం



**నాసిక్, డిసెంబరు 17:** మహారాష్ట్ర మహాయుతిలో లుకలుకలు పతాకస్థాయికి చేరుతున్నాయి. మొదటగా షిండేశివసేనలో సీనియర్ ఎమ్మెల్యే తనకు బెర్త్‌రాకపోవడంతో పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. మరో 24గంటలకే ఇపుడు అజిత్‌పవార్ ఎన్సీపీలో బయలుదేరింది. సీనియర్ ఎన్సీపీ ఎమ్మెల్యే, సమతా పరిషద్ వ్యవస్థాపకుడు చగన్ బుజబల్ మంగళవారం పార్టీ అధ్యక్షుడు డిపూనయటి సిఎం అజిత్‌పవార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్‌లను విమర్శించారు. నేనేమీ వారిచేతిలో బొమ్మను కాదని కీలుబొమ్మను అసలే కాదని భుజబల్ స్పష్టంచేసారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతోనే ఆయన మంగళవారం తన సొంత ప్రాంతం నాసిక్‌కు వెళ్లిపోయారు. అనేకమంది తన మద్దతుదారులను కలిసిన చగన్ సమావేశం అయి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతారని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఫడ్నవిస్ తనకు బెర్త్ ఇచ్చేందుకు సుముఖంగానే ఉన్నా అడ్డుకున్నది ఎవరన్నది తేల్చాల్సిందేనని చగన్ బాహాబాహీకి సిద్ధం అవుతున్నారు. అజిత్‌ఫవార్, ప్రఫుల్‌పటేల్‌లు తనతో మాట్లాడతామని చెప్పారని కానీ కనీసం తనను పిలవలేదని, అజిత్ లేదా ప్రఫుల్ కార్యాలయాల నుంచి ఎవ్వరూ కూడా తనను పిలవలేదని, నేనేమీ వారి చేతిలో కీలుబొమ్మను కాదని, నేను రాజీనామాచేస్తే తన నియోజకవర్గ ప్రజలకు నష్టం జరుగుతుందని, వారిచ్చిన ఆఫర్ మేరకు రాజ్యసభకు వెళితే తన ప్రజలను నష్టంచేసినవాడిని అవుతానన్నారు. వాళ్లిద్దరూ కూర్చోమంటే కూర్చుని, నిల్చోమంటే నిలుచునే వాడిని మాత్రం కాదని పార్టీ మొత్తం కార్యకర్తలందరితోను చర్చిస్తానని, తదుపరి ముందుకువెళ్లే విషయమై మాట్లాడతానని చగన్ భుజబల్ అన్నారు. కేబినెట్ బెర్త్ ఇచ్చేందుకు తనపేరును ఎవరు తిరస్కరించారో ముందు స్పష్టం చేయాలన్నారు. ఏపార్టీలో అయినా పార్టీచీఫ్ నిర్ణయం తీసుకుంటారని, బిజెపికి ఫడ్నవిస్ అయితే షిండే సేనకు ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీకి అజిత్‌పవార్‌లు మాత్రమే నిర్ణయాధికారాలతో ఉంటారని భుజబల్ చెప్పారు. లోక్‌సభకు అడిగానని, నాపేరు లేదని, రాజ్యసభకు అడిగానని, తనపేరు అప్పుడు కూడా రాలేదన్నారు. పార్టీ ఎమ్మెల్యే మక్రంద్ పాటిల్ సోదరుడు నితిన్‌పాటిల్‌కు నామినేషన్ ఇచ్చారన్నారు. 40 ఏళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఆసమయంలోనే పార్టీ నాయకులు తనను రాష్ట్రానికఅవసరమని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలనికోరారన్నారు. పోటీచేసి గెలిచి చూపించానన్నారు. ఇపుడు పార్టీ తనకు రాజ్యసభ ఇస్తానంటున్నదని, మకరంద్‌పాటిల్‌కు కేబినెట్ పదవి ఇచ్చారని, ఆతని సోదరుడు నితిన్‌పాటిల్‌ను ఎంపిగా రాజీనామాచేయాలని కోరతామని చెపుతున్నారన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి యాలావా ప్రజలు తనను గెలిపించారని అలాంటి వారికి ఎలా నష్టం చేస్తానని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికీ మంత్రిపదవి పొందాలనే ఉంటుందని, తన సమస్య కేబినెట్ బెర్త్‌గురించి కాదని, తనను కించపరిచిన తీరు, అవమానించిన తీరే తనకు బాధకలిగిస్తోందన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనంత తానుగా చగన్‌భుజబల్ నాసిక్ సీటునుంచి పోటీ చేస్తారని భావించారని, అన్ని ఏర్పాట్లు జరిగాయని, మద్దతదారులు వచ్చితనను కలిసారని, ఒక నెలరోజులు సమయం గడిచిన తర్వాత నాసిక్‌నుంచి తనపేరును ఉపసంహరిస్తున్నట్లు చెప్పారని భుజబల్ తనకు పార్టీ ఎలా గిఫ్ట్ ఇచ్చిందో చెప్పుకుంటూ వాపోయారు.

## తోషాఖానా కేసులో ఇమ్రాన్‌కు బెయిల్ పొడిగింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆయన భార్య బుష్రా బీబీకి రెండో తోషాఖానా కేసులో మంజూరుచేసిన బెయిల్‌ను జనవరి ఏడోతేదీవరకూ పొడిగించింది. 72 ఏళ్ల క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఇమ్రాన్ ఖాన్‌పై మరికొన్ని కేసులు విచారణ జరుగుతున్నాయి. ఆయన భార్యను గత అక్టోబరులోనే విడుదలచేసారు. ఇస్లామా బాద్ హైకోర్టు ఆమె బెయిల్ అభ్యర్థనను మన్నించింది. అలాగే ఇస్లామాబాద్ కేంద్రంగా ఉన్న జిల్లాకోర్టున్యాయమూర్తి ముహ్మద్ అఫ్జల్ ముజోకా ఈబెయిల్‌పిటిషన్లను విచారించి బెయిల్‌ను పొడిగించారు. ప్రధాన మంత్రికి విదేశాలనుంచి అందిన విలువైన బహుమతులను తక్కువ మొత్తం ముట్టచెప్పి నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్రైవేటు వ్యక్తులకు అధికధరలకు విక్రయించారన్న అభియోగాలు ఇమ్రాన్‌పై ఉన్నాయి. వాస్తవానికి ఈ విదేశీ విలువైన బహుమతులను తోషాఖానాలో డిపాజిట్ చేయాలి. ఈకేసులో భార్యాభర్తలిద్దరినీ చేర్చారు. ప్రత్యేక జడ్జి షారూక్ అర్జుమండ్ వారిద్దరిపైనా ఉన్న ఛార్జిషీట్‌ఖకోర్టులో చదివి వినిపించారు. ఇద్దరిని చేర్చినతర్వాత ఈ కేసు విచారణను డిసెంబరు 18కి వాయిదావేసారు. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ మొత్తం 28 మంది సాక్షుల్లో నలుగురిని హాజరుపరుస్తామని చెప్పింది. సౌదీ అరేబియా పర్యటనకువెళ్లినపుడు మాజీ ప్రధానికి బుల్గారీ ఆభరణాల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు. వాటిలో వేలి ఉంగరం, బ్రాస్‌లెట్, నెక్లెస్, చెవిరింగులు కూడా ఉన్నాయి. వీటి విలువ పాకిస్తానీ కరెన్సీలో సుమారు 75.7 మిలియన్‌రూపాయలుగా ఉంది. అయితే ఈ దంపతులు వీటి విలువను కావాలనే తక్కుచేసి చూపించారని, దీనివల్ల 32.9 మిలియన్ రూపాయలు ఖజానాకు నష్టం కలిగించారని ఆరోపించారు. ప్రభుత్వం గద్దెదిగిన తర్వాత ఇమ్రాన్‌పై కొన్ని డజన్లకొద్దీకేసులు నమోదయిన సంగతి తెలిసిందే. వాటిలోనే కొన్ని ఇపుడు విచారణకు వస్తున్నాయి. వాటిలో ఈ తోషాఖానా కేసు కూడా ఉంది.

## భావ్‌నగర్‌హైవేపై ప్రమాదం

### ఆరుగురు మృతి, పదిమందికి గాయాలు

**భావ్‌నగర్, డిసెంబరు 17:** ప్రైవేటు బస్సు డంపర్‌ట్రక్‌ను ఢీకొనడంతో ఆరుగురు చనిపోగా మరో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌జిల్లా హైవేపై మంగళవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. త్రాపాజ్ గ్రామం వద్ద ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదంలో బస్సుకు తీవ్రనష్టం జరిగింది. మహువానుంచి భావ్‌నగర్‌కు ఈ బస్సు వెళుతున్నట్లు ఎస్పీ హర్షద్‌పటేల్ తెలిపారు. ఈ బస్సు డంపర్‌ట్రక్కును వెనుక నుంచే వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలయినవారికి సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదని, వారంతా ప్రమాదంనుంచి కోలుకుంటున్నారని అన్నారు. బస్సు కుడివైపు ముందుభాగంతీవ్రంగా దెబ్బతిన్నదని అందువల్ల ఎక్కువ మంది చనిపోయారని ఎస్పీ తెలిపారు.

## సమాజంలో ప్రతికూల అంశం ఒకటి జరిగితే

# 40 రెట్లు మంచి జరుగుతోంది

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ముంబయి, డిసెంబరు17:** ప్రతి ఒక్కరు ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాథంలో పడిపోతారని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హితవు పలికారు. శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేస్తారని, అదే ఇతరులకు సహాయపడే ధోరణిని పెంచుతుందని అన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరం. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుంది. రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం మనలో రెండు 'నేను'లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థం గానే ఉంటామంటే అగాథంలో పడిపోతాం అని అన్నారు. అలాగే అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. దేవుళ్లమని మనకు మనం స్వయంగా ప్రకటించుకోకూడదని ఆ విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. కొంతమంది మెరుపులా మెరవాలని కోరుకుంటారు. కానీ పిడుగు పడిన తర్వాత మరింత చీకటిగా మారుతుందని గుర్తించరు అని నేతలను ఉద్దేశించి అన్నారు.

## బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

### వచ్చే ఫిబ్రవరికల్లా నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** బిజెపిలో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. జోడుపదవుల నిర్వహణ బిజెపిలో విరుద్ధం కావడంతో ఇపుడు పార్టీజాతీయ అధ్యక్షుడుగాను, కేంద్ర ఆరోగ్య మంత్రి గాను కొనసాగుతున్న జగత్‌ప్రకాష్ నడ్డా కొనసాగుతున్నారు. అందువల్ల ఇపుడు కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. ఇందుకోసం రాష్ట్రాల్లో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. 60శాతం బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పదవీకాలాలుముగిసాయి. వీటన్నింటికీ జనవరిలోనే ఎన్నికలు నిర్వహించి ఫిబ్రవరికల్లా జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. అన్ని సజావుగా సాగితే బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నడ్డాస్థానంలో కొత్తవ్యక్తి వస్తారు. తెరపైకి పలువురి సీనియర్ల పేర్లు ఉన్నప్పటికీ మహిళా నేతలు కూడా ఈ రేసులోకి వస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన స్మృతి ఇరాని, రాజస్థాన్‌మాజీ సీఎం వసుంధరరాజే పేర్లు ఉన్నాయి. ఇప్పటికే బిజెపిలో పటిష్టంగా విధులు నిర్వహిస్తున్న వినోద్‌తావ్డేపేరు కూడా వస్తోంది. ఇక మధ్యప్రదేశ్‌కు ప్రాధాన్యతనిస్తే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌చేత రాజీనామాచేయించి ఆ పదవిని కట్టబెడతారన్న ప్రచారం కూడా సాగుతోంది. పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా పనిచేసిన మరో సీనియర్ నాయకుడు సునీల్ బన్సాల్‌లు కూడా ఈ పదవికోసం ఆశపడుతున్నట్లు సమాచారం. రాష్ట్రాల్లో పోలింగ్ ప్రక్రియ జనవరిలోనే పూర్తయిపోతుంది. దీనితో ఫిబ్రవరి నెలాఖరుకల్లా నడ్డాస్థానంలో కొత్త అధ్యక్షుడు రానున్నారు. 2020లో నియమితులయిన జెపినడ్డా మూడేళ్ల పదవీకాలం పూర్తి అయినా లోక్‌సభ, కొన్ని అసెంబ్లీల ఎన్నికలు కావడంతో ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. అంతేకాకుండామూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చినతర్వాత ఆయన్ను కేంద్రకేబినెట్‌లోకి కూడా తీసుకున్నారు. దీనితో నడ్డాస్థానంలో కొత్త అధ్యక్ష ఎన్నిక అనివార్యం అయింది. జెపినడ్డా హయాంలో పార్టీ జాతీయ స్థాయిలోకార్యక్రమాలు సజావుగానే కొనసాగించింది. ప్రతిపక్ష రాష్ట్రాల్లో పర్యటించి పార్టీకి పునరుత్తేజం కల్పించడంలో నడ్డా కీలకంగా వ్యవహరించారు. అనూహ్యంగా కేంద్ర మంత్రిపదవినుంచి తప్పించి మళ్లీ నడ్డాకే ఆ పదవిని అప్పగించినా ఆశ్చర్యంలేదని బిజెపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## మణిపూర్‌లో సిఎం ప్రైవేట్ నివాసం వద్ద బాంబు.. నిర్వీర్యం చేసిన పోలీసులు


**ఇంఫాల్, డిసెంబరు 17:** మైతేయ్, కుకీ తెగల మధ్య చెలరేగిన ఘర్షణల తో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ ఏడాదిన్నరగా అతలాకుతలమవుతూనే ఉంది. పటుచోట్ల హింసాత్మక ఘటనలు, బాంబుదాడులు, ఆందోళనలతో అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి నివాసం వద్దే బాంబు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. మణిపూర్‌లోని కొయిరెంగేయ్ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు ప్రైవేట్ నివాసంఉంది. ఈ ఇంటికి కొన్ని మీటర్ల దూరంలో మంగళవారం తెల్లవారుఝామున ఓ మోర్టార్ బాంబును గుర్తించారు. దీంతో స్థానికులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాంబును నిర్వీర్యం చేశారు. అయితే ఘటన సమయంలో సిఎం నివాసంలో లేరని సమాచారం.

## విస్కాన్సిన్ మాడిసన్ స్కూలులో కాల్పులు: ఐదుగురు మృతి




**విసాన్సిన్, డిసెంబరు 17:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తుపాకుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో కాల్పులు చోటుచేసు కున్నాయి. 12వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయి ఈ ఘటనకు కారణమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించారు. నిందితురాలు మృతుల్లో ఉందని పోలీసులు తెలిపారు. మృతులు విద్యార్థులా లేదా సిబ్బందా అనే విషయం తెలియాల్సి ఉంది. కాల్పులు ఘటనకు సంబంధించి దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు సమాచారం అందించారు. 400 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పుల ఘటనతో ఒక్కసారిగా భయాందోళనలు చోటు చేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహనాలు, అంబులెన్స్, ఫైరింజన్లు పాఠశాలలో మోహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తుచేపట్టారు. తాజా ఘటనతో అగ్రరాజ్యంలో మరోసారి తుపాకి సంస్కృతిపై చర్చ సాగింది. తుపాకీ నియంత్రణ పాఠశాలలభద్రత యుఎస్‌లో ప్రధాన రాజకీయ సామాజిక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలో పాఠశాలల్లో కాల్పుల ఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు తేలింది.

## అమృత్‌సర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు, తమ పనేనంటూ గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ పోస్ట్



**పంజాబ్, డిసెంబరు 17:** పంజాబ్‌లో పేలుడు కలకలం సృష్టిస్తోంది. అమృత్‌సర్‌లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెలవారుఝామున 3 గంటలకు పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు సంభవించింది. అయితే స్టేషన్‌లో ఎటువంటి పేలుడు జరగలేదని ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పోలీసులు స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఈ పేలుడు తమ పనేనంటూ జర్మనీకి చెందిన గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ సామాజిక మాధ్యమాల్లోపోస్ట్ చేశారు. దీంతో పోలీసులు 10 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 4న అమృత్‌సర్‌లోని మజితా పోలీస్‌స్టేషన్‌లోనూ పేలుడు సంభవించింది. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్‌లలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇది ఆరోసారి కావడం గమనార్హం.

# భూనిర్వాసితులపై మీ తీరును గుర్తుచేసుకోండి

## బిజెపి, బిఆర్ఎస్ వల్ల సభ సజావుగా సాగడం కష్టం

## శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** భూసేకరణ కోసం గత పది సంవత్సరాలు ఎంత దారుణంగా అంక్షలు విధించి భూనిర్వాసితులను ఇబ్బంది పెట్టారో బీఆర్ఎస్ పార్టీ నేతలు గుర్తుచేసుకోవాలని శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. మంగళవారం మధ్యాహ్నం విరామం అనంతరం సభ మొదలు కాగానే బీఆర్ఎస్, బీజెపి సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బీజెపి సభ్యులు వెల్‌లో బైఠాయింపు చారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూసుకుపోయి వాయిదా తీర్మానాలపై చర్చజరుపాలని డిమాండ్ చేశారు.

శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ లగచర్ల ఘటనలో 17 మంది బీఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్తలు జైళ్లో ఉన్నారు వారిని విడిపించుకోవడానికి, ఏదో రకంగా రేపు పేపర్లలో హెడ్‌లైన్‌లో రావడానికి ఈ అజెండ చేస్తున్నారని దుయ్యబట్టారు. గత పదిసంవత్సరాలు రైతులకు ఏంచేయలేదని మేం సంవత్సరకాలంలో రైతులకు రెండులక్షల రుణమాఫీచేశామని ఆయన తెలిపారు. మీరు లక్షరూపాయల రుణమాఫీ చేస్తామని పదేళ్ళ సమయం తీసుకొని చివరికి వడ్డీకూడా మాఫీచేయలేదని ఎద్దేవాచేశారు. రైతుల గురించి మాట్లాడే నైతికత మీకు లేదని ఆయన అన్నారు.

ఒకవైపు యువత కోసం క్రీడా యూనివర్సిటీబిల్లు, ఉపాధి కల్పించే పర్యాటక విధానం స్వల్పకాలిక చర్చ వుంటే వాటిపై ఇంట్రెస్ట్‌లేక ఇలా ఆందోళన చేయడం తగదని అన్నారు. బిజెపి వాళ్ళు కూడా ఆందోళన చేయడమేంటని ఆయన ప్రశ్నించారు. మధ్యాహ్నం 3:49కి స్పీకర్ గడ్డం ప్రసాద్ వాయిదా వేసేవరకు సభలో గందరగోళం నెలకొని అని అన్నారు.

**ఐటీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు**

**మండలిలో మంత్రి శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో సమాధానమిచ్చారు. మంగళవారం ప్రారంభమైన శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ఐటీ రంగానికి సంబంధించి ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. రాష్ట్ర ఐటీ రంగం అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కి హైదరాబాద్‌లో గ్లోబల్ సమిట్ నిర్వహించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సంస్థలన్నీ తీసుకురావడంతో పాటు స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరముందన్నారు. ఐటీ రంగమనేది టాలెంట్ ఆధారంగా నడుస్తుందని.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఐటీ ఉద్యోగాలు పొందేందుకు స్కిల్ ట్రైనింగ్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. స్కిల్స్ ఉన్న వారు ఇప్పటికే ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారని.. రాష్ట్రంలో 3 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు చేరాయన్నారు. ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీ ఎక్కడికి పోలేదని.. రాష్ట్రంలో త్వరలోనే ఫాక్స్ కాన్ మల్టీ నేషనల్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత అడిగినట్టు.. టీఎస్ ఫ్రైడ్ యధావిధిగా కొనసాగిస్తున్నామన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థ ఎక్కడికీ పోలేదని, ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయవద్దని మంత్రి శ్రీధర్ బాబు సభలో తెలిపారు. పాక్స్‌కాన్ సంస్థపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని, ఆ సంస్థ ఎక్కడికి పోలేదని ఇక్కడే ఉందని స్పష్టం చేశారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లిహిల్స్‌లోని సిఎం నివాసంలో ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సిఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఏపీ జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి సహా ఇతర పాలకవర్గాన్ని సిఎం అభినం దించారు. అనంతరం వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధిపై ఒలింపిక్ అసోసియేషన్‌తో చర్చలు జరిపినట్లు తెలిసింది. క్రీడా రంగం అభివృద్ధికి అందరూ దోహదపడాలని పలు సలహాలు,సూచనలు చేసినట్లు తెలుస్తోంది.



మల్లికార్జునస్వామి కళ్యాణానికి రావాలని కోరుతూ సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందిస్తున్న దృశ్యం

## కొమురవెల్లి మల్లికార్జునస్వామి కళ్యాణానికి రండి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత

**కొమురవెల్లి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం ఈ నెల 29న నిర్వ హిస్తుండడంతో కళ్యాణానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం హైదా రాబాద్ లో సిఎం రేవంత్‌రెడ్డికి దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఆహ్వానపత్రికను అందజేశారు. ఆలయ అర్చకులు సిఎం రేవంత్‌రెడ్డికి వేదాశీర్వదనం అందించి స్వామివారి శేషవస్త్రాలను, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అలాగే సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని స్వామివారి కళ్యాణానికి హాజరు కావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఆలయ ఇఒ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, ప్రధానఅర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు అంజనేయులు, పడిగన్నగారి మల్లేశం తదితరులు ఉన్నారు.



ప్రజావాణికి తరలివచ్చిన దరఖాస్తుదారులు.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 465

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 17, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 465 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 130 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 87, విద్యుత్‌శాఖకు సంబంధించి 87, విద్యుత్ శాఖకు సంబంధించి 68, రెవెన్యూ శాఖకు సంబంధించి 60, హోంశాఖకు సంబంధించి 20, ప్రవాసీ ప్రజావాణీకి ఒకటి ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ ప్రజావాణి ఇంచార్జి డా.చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు ఇచ్చారు. చిన్నారెడ్డి సూచన మేరకు సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి హౌసింగ్ అధికారులకు అందజేసారు.

## ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

### హాస్టల్‌లో చదవడం ఇష్టం లేకపోవడం..

### ఒత్తిడి భరించలేకపోవడమే కారణం

**హైదరాబాద్ (హయత్‌నగర్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** తమ కుమారుడు బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలలో చేర్పిం చడం.. చదువు కోసం పాఠశాలలో ఉపాధ్యాయుల ఒత్తిడి వెరసి విద్యార్థి ఆత్మహత్యకు దారితీసింది. హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలు పోలీసులు, మృతుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా రేవల్లి మండలం శానాయిపల్లికి చెందిన పండగ మధుసూదన్‌రెడ్డి కుమారుడు లోహితస్యరెడ్డి(12)ని ఈ యేడాది హయత్ నగర్‌లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్‌లో అడ్మిషన్ తీసుకున్నాడు. ఈ నెల 16న రాత్రి 8 గంటలకు భోజనం తరవాత మిగతా విద్యార్థులు చదువుకోవడానికి స్టడీరూమ్‌కు వెళ్లగా అతనొక్కడే గదిలో ఉన్నాడు. స్టడీ అవర్ పూర్తయ్యాక విద్యార్థులు గదికి వచ్చేసరికి లోహితస్య రెడ్డి టవల్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కన్పించాడు. తోటి విద్యార్థులు గమనించి హాస్టల్‌లో ఉపాధ్యాయులకు చెప్పగా వారు బాలుడిని హయత్ నగర్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. పోలీసులు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తనకు హాస్టల్‌లో ఉండడం ఇష్టంలేదని, అనారోగ్యంతో బాధపడుతున్నానని రెండు నెలల క్రితం కుమారుడు తల్లిదం డ్రులకు తెలిపారు. మరో నాలుగు నెలలైతే 7వ తరగతి పూర్తవు తుందని అనంతరం హాస్టల్‌నుంచి మారుస్తామని సర్దిచెప్పి నట్లు వారు వివరించారు. అంతలోనే తమ కుమారుడు ఇలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుకోలేదని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని హాస్టల్‌వాళ్లు కనీస సమాచారం అందించలేదన్నారు.



లోహితస్యరెడ్డి (ఫైల్)

## కొత్త నల్లా కనెక్షన్ల దరఖాస్తులు పెండింగ్‌లో లేవు

### గజ్వేల్ కోసం రూ.210 కోట్లు, సిద్ధిపేటకు రూ. 3 కోట్లు మంజూరు

### శాసన మండలిలో మంత్రి సీతక్క సమాధానం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పథకంలో అన్ని ఇండ్లకు త్రాగునీటి కనెక్షన్లను ఇచ్చినట్టు ప్రచారం చేశారని.. కానీ ఇంకా లక్షలాది ఇళ్లకు ఇవ్వలేదని.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత లక్షలాది నల్లా కలెక్షన్లను ఇచ్చామని మంత్రి సీతక్క శాసనమండలిలో ప్రకటించారు. రాష్ట్రంలోని తాగు నీటి నల్లా కనెక్షన్లకు సంబంధించిన అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్ అడిగిన ప్రశ్నకి మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 2021 వరకు 53.98 లక్షల ఇళ్లకు 100 శాతం తాగునీరు అందుతుందని మంత్రి సీతక్క సభకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జూన్, జులైలో గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి సర్వే చేశామని.. సర్వేలో 4 లక్షల 49 వేల ఇళ్లకు తాగునీరు నల్లా కనెక్షన్లు లేవనీ గుర్తించినట్టు తెలిపారు. వాటిలో 3 లక్షల 21 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేశామన్నారు. మరో లక్షా 28 వేల ఇళ్లకు తాగునీరు నల్లా కనెక్షన్లు అందించాల్సిన అవసరముందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త నల్లా కనెక్షన్ల కోసం ప్రస్తుతం పెండింగ్‌లో ఎలాంటి అప్లికేషన్లు లేవని మంత్రి సీతక్క తెలిపారు. మరో 3 లక్షల ఇళ్లకు మంచి నీటి సరఫరాను మెరుగు పరాచాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో 12,791 బోర్లను, 7227 సింగిల్ ఫేస్ మోటార్లను, 5,946 పీడబ్ల్యుఎస్ స్కీమ్‌ల మరమ్మతులు జరిపించామని తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో గొప్పగా నీళ్లు అందించిందని చెప్పుకున్నప్పటికి ఇంకా అనేక లక్షల ఇండ్లకు మంచినీటి సరఫరా జరుగలేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఉట్నూరు పరిధిలో రూ.60కోట్లు, గజ్వేల్, భువనగిరి కోసం రూ.210కోట్లు, సిద్ధిపేటకు కూడా రూ.3కోట్లు మంజూరు చేశామన్నారు. మెయింటనెన్స్ కోసం రూ.469 కోట్లు పెండింగ్ లో పెట్టిందని తెలిపిన మంత్రి సీతక్క సభలో తెలిపారు.



**అధికారంలో ఉంటే ఒక రూల్ ప్రతిపక్షంలో ఉంటే మరో రూలా?! : మంత్రి సీతక్క**

అధికారంలో ఉన్నప్పుడు శాసనసభలో రూల్‌బుక్ ఒకటి రూపొందించిన బిఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి వాళ్ళు రూపొందించిన రూల్ బుక్‌లకు భిన్నంగా సభమర్యాదలకు భంగం కలిగించేరీతిలో ఆందోళనలు చేయడం ఎంతవరకు సమంజసం అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తంచేశారు. ఖమ్మంలో గిరిజన రైతులకు బేడీలు వేశారని ఆదిలాబాద్‌లో మహిళా రైతులను భువనగిరిలో రైతులను అరెస్టుచేశారని ఆమె బిఆర్ఎస్‌పాలనలో జరిగిన సంఘటనలు ఏకరువు పెట్టారు. మీ హయాంలో రైతులకు బేడీలు వేసినా ప్రజలు ప్రజాసంఘాలు నిరసన తెలిపినా కనీసం సానుభూతి కూడా తెలుపలేదని అన్నారు. పైపెచ్చు ఎవరైతే వాళ్ల హయాంలో పదిసార్లకు పైగా రైతులకు బేడీలు వేశారని ఆందోళన చేశారో వారిపై ఎదురుదాడిచేశారని గుర్తుచేశారు. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుకు బేడీలు వేసిన అధికారిని సస్పెండ్ చేశారని ఆమె గుర్తుచేశారు. రైతుల గురించి ఆందోళన చేసే నైతికతన బిజెపికి,బిఆర్ఎస్‌లకు లేదని ఆమె అన్నారు.

## త్వరలోనే 'మన ఊరు-మన బడి పెండింగ్' బిల్లుల చెల్లింపు

### శాసనమండలిలో

### మంత్రి దామోదర రాజనరసింహ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు- మన బడి పెండింగ్ బిల్లులను త్వరలోనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటుందని మంత్రి దామోదర రాజనరసింహ శాసనమండలిలో ప్రకటించారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సమాధానమిచ్చారు. మన ఊరు మన బడి పెండింగ్ నిధులు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్స్ మీద ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో 25 లక్షల మంది విద్యార్థులు చదివితే.. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 18 లక్షలకు చేరిందన్నారు. విద్యార్థుల డ్రాపౌట్స్ మీద ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి దామోదర్ రాజ నరసింహ విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వాటిలో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన మెరుగు పడాల్సిన అవసరముందన్నారు. మన ఊరు- మన బడి పనుల పెండింగ్ బిల్లులు రూ. 1064 కోట్లు ఉన్నాయన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని.. త్వరలోనే మన ఊరు- మన బడి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు -మన బడి పథకంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా స్పందిస్తూ.. మన ఊరు - మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు - మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని.. ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు - మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని.. స్లాబ్ వేశారు.. గోడలు, కిటికీలు లేవన్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని.. ప్రస్తుతం అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందన్నారు.



## మూడు సెట్స్ కన్వీనర్లు, నిర్వహణ యూనివర్సిటీల మార్పు

### సెట్స్ కన్వీనర్లను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలోని కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ల కన్వీనర్లను.. వాటిని నిర్వహించే యూనివర్సిటీలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరంలో చేపట్టనున్న అడ్మిషన్ల కోసం ఉన్నత విద్యా మండలి వివిధ సెట్స్‌ను నిర్వహించడానికి సెట్స్ కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు ఏడు సెట్లకు సంబంధించిన కన్వీనర్లను నియమిస్తూ ఉన్నత విద్యామండలి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏ యూనివర్సిటీ ఏ సెట్‌ను నిర్వహిస్తుందో కూడా ప్రకటించింది. సెట్స్ నిర్వహణకు సంబంధించిన తేదీలను ఉన్నత విద్యా మండలి త్వరలోనే ప్రకటించనుంది. అయితే మంగళవారం ప్రకటించిన సెట్స్ కన్వీ నర్లు, నిర్వహణ యూనివర్సిటీల్లో గతంలో నిర్వహించిన వాటిలో మూడు యూనివర్సిటీలను మార్చింది. గతంలో ఎడ్‌సెట్ పరీక్షను ఒయు నిర్వహించగా.. వచ్చే యేడాది ఆ బాధ్యతను కాకతీయ వర్సిటీకి ఇచ్చింది. అలాగే గత ఏడాది ఐసెట్‌ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించగా ఈ ఏడాది ఆ బాధ్యతను మహాత్మాగాంధీ యూనివర్సిటీకి అప్పగించింది. ఇక గత ఏడాదిలో పిజికల్ ఎడ్యుకేషన్(పీఈ) సెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహించగా.. ఈ ఏడాది కాస్త ఆ బాధ్యతను పాలమూరు యూనివర్సిటీకి ఇచ్చింది. దీంతో ఈ యేడాదిసెట్స్ నిర్వహణలో మూడు వర్సిటీలు మారగా.. వాటి కన్వీనర్లు కూడా కొత్తవారు ఎంపిక య్యారు. ఎప్‌సెట్‌ను జేఎన్‌టీ యూ నిర్వహిస్తుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ డీన్ కుమార్‌ను ఎంపిక చేశారు. మరో వారం పది రోజుల్లో వివిధ సెట్స్ తేదీలను ప్రకటించనున్నారు.

**సెట్ల కన్వీనర్లు వీరే..**

టీజీ ఎప్‌సెట్-ప్రొ. బీడీన్‌కుమార్( జేఎన్ టీయూ హెచ్) టీజీ పీజీఈసెట్-ప్రొ.అరుణకుమారి (జేఎన్‌టీయూహెచ్) టీజీఐసెట్- ప్రొ.అలువాల రవి (మహాత్మాగాంధీవర్సిటీ) టీజీ ఈసెట్-ప్రొ.పి. చంద్రశేఖర్(ఒయు)టీజీ లాసెట్, టీజీ పీజీ ఎల్‌సెట్-ప్రొ.బి.విజయలక్ష్మి(ఒయు) టీజీ ఎడ్ సెట్-ప్రొ. బి.వెంకట్రామ్‌రెడ్డి(కాకతీయ వర్సిటీ) టీజీపీఈసెట్-ప్రొ.ఎన్ఎస్‌దిలీప్(పాలమూరువర్సిటీ).

## ఆదివాసీ ప్రజల రక్షణ బాధ్యత పౌర సమాజానిదే




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

### వారిపై హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలి

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీ ప్రజల పరిస్థితి ఆదోళనకరంగా ఉందని, ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న హత్యల సమూహం మనుగడకు ప్రశ్నార్ధకంగా మారిందని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ప్రమాదంలో బస్తర్ ఆదివాసీ ప్రజల మనుగడ ఉందని, తక్షణమే ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న హత్యాకాండలను నిలిపి వేయాలని వేదిక డిమాండ్ చేసింది.

ఆదివాసీ సమూహాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత పౌరసమాజంపైన ఉందని, ఆది వాసీ ప్రజల ప్రమాదానికి కారణమైన సైనిక శిక్షణా కేంద్రాన్ని ఎత్తివేయాలని, ఆదివాసీ ప్రజల పరిరక్షణకు పనిచేస్తున్న 'మూలవాసి బచావో మంచ్'పై నిషేదాన్ని ఎత్తివేయాలని వేదిక నాయ కులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక కన్వీనర్లు ప్రొఫెసర్లు జి.హరగోపాల్, అన్వర్‌ఖాన్, గడ్డం లక్ష్మణ్, కో-కన్వీనర్లు ఎన్.నారాయణ రావు, అనురాధ, షేక్ షావలి తదితరులు మాట్లాడుతూ ఈ నెల 12న అబూజ్‌మిడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని ఆరోపించారు. ఎన్‌కౌంటర్‌లో 12 మంది మృతి చెందారని, ఆదే ప్రాంతంలో రెండు రోజుల పాటు పర్యటించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 2026, మార్చినాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

### దమ్ముంటే ఫార్ములా వన్‌పై చర్చపెట్టండి :

### మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సవాల్ చేశారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ప్రహసనంగా మార్చేసిందని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలను సీఎం రేవంత్ రెడ్డినిర్వీర్యం చేశారని.. శాసనసభ రూల్ బుక్ ప్రకారం నడవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు బేడీలపై రెండు రోజులుగా చర్చకు పట్టు బడుతున్నామని అయినా ప్రభుత్వం పారిపోతోందని విమర్శించారు. కేటీఆర్ అరెస్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు లీకు లిచ్చి బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. ఫార్ములా వన్ మీద దమ్ముంటే చర్చ పెట్టండి అని జగదీష్ రెడ్డి సవాల్ చేశారు. తాము కాంగ్రెస్ మోసాలపై చర్చకు సిద్ధమని దమ్ముంటే శాసనసభను పదిహేను రోజులు నడపాలని డిమాండ్ చేశారు.

**టూరిజంపై చర్చకు తొందరేముంది ?: బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



టూరిజంపై చర్చకు తొందరేముందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. లగచర్ల ఘటన పై చర్చకు రెండు రోజులుగా పట్టు బడుతున్నా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని అన్నారు. సభా నియమాలపై నీతులు చెబుతూ ప్రభుత్వమే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. పాలకపక్షం ప్లకార్డులు లోనికి తెస్తే స్పీకర్ ఎలా అనుమతించారని పల్లా ప్రశ్నించారు. నిరసనల మధ్య బిల్లులు ఆమోదించుకున్నారని సెటైర్ వేశారు. ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు టూరిజంపై చర్చకు తొందరేముందని అడిగారు. లగచర్ల ఘటనపై విషయం లో ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

**బిఆర్ఎస్‌పై కక్షసాధింపు చర్యలు : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద**

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కక్షసాధింపు చర్యలు ఉంటున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పేరుతో కేసీఆర్‌పై, ఫార్ములా ఈ, ఇంట్లో ఫంక్షన్, లగచర్ల విషయంలో కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏడాది నుంచి బీఆర్ఎస్‌పై అధికారపార్టీ కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎలాగైనా కేటీఆర్‌ను జైల్లో పెట్టాలని రేవంత్ సర్కార్ ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎప్పుడు?**

**తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారు :**

**బిజెపి శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి**



ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్త యిందని.. హామీలు నెరవేర్చకుండా ఇంకెంత కాలం ప్రజలను మోసం చేస్తారని బిజెపి శాసన సభా పక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఆరు గ్యారంటీలు నెరవేర్చేందుకు తగినంత బడ్జెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నారు. అన్ని వాస్తవాలు తెలిసినా అధికారం కోసం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆరు గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ హామీలపై వాయిదా తీర్మానం ఇస్తే స్పీకర్ తిరస్కరించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అధికార పక్షం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తున్నాం' అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

**బిఆర్ఎస్, బిజెపిది చీకటి ఒప్పందం : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పందం చేసుకుని ప్రభుత్వ బిల్లులను అడ్డుకుంటున్నాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపిలు గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ కీలకబిల్లుపెడితే మద్దతు తెలపకుండా అడ్డుకున్నారని మండి పడ్డారు. వీరికి చర్చలో పాల్గొనే దమ్ము ధైర్యం లేక లగచర్లను సాకుగా చూపుతున్నారని మండిడప్డారు. రైతులపై లాఠీఛార్జ్‌చేసిన చరిత్ర బిఆర్ఎస్‌దని స్పీకర్ పోడియందగ్గరకు చొచ్చుక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు వారి హాయంలో చీకటి బిల్లులు పెట్టి ఖజానాను కొల్లగొట్టారని మండిపడ్డారు.

**ఏమైందని నల్లబట్టలతో వచ్చారు : కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరామారావు**

ఏడాదిలో రాష్ట్రంలో ఏమైందని అయిందని నల్ల బట్టలు వేసుకొని అసెంబ్లీకి వచ్చారని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరామారావు బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ లగచర్లలో కలెక్టర్‌పై దాడి చేస్తే ఎదో జరిగిందని ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీని ఎదో ఒకరకంగా డిస్టబ్ చేయాలని హరీశ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు.

## జార్జియా రెస్టారెంట్‌లో 11 మంది భారతీయ సిబ్బంది మృతి

**తిబ్లిసి, డిసెంబరు 17:** జార్జియాలోని ఒక భారతీయ రెస్టారెంట్లో పనిచేస్తున్న 11 మంది భారతీయులు మృత్యువాత పడ్డారు. జార్జియాలోని భారతీయ దౌత్యకార్యాలయం ఈమేరకు ఈ మరణాలను ధృవీకరించింది. గుడౌరిలోని పర్వత రిసార్టుకు చెందిన బెడ్‌రూమ్‌ల్లో వాళ్లంతా విగతజీవులుగా పడి ఉన్నట్టు భారతీయ మిషన్ వెల్లడించింది. మృతుల వివరాలు ఇంకా గుర్తించాల్సి ఉందని పేర్కొన్నది. ఐదురోజులక్రితమే ఈసంఘటన జరిగి ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఫోరెన్సిక్ వైద్యపరీక్షల బృందం కూడా అక్కడకు వచ్చింది. విషపూరిత వాయువు కార్బన్ మోనాక్సైడ్ పీల్చడంవల్లనే వారంతా మృత్యువాత పడినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి

## 77 సవరణలు తెచ్చిన కాంగ్రెస్‌కు విమర్శించే నైతిక హక్కులేదు

### రాజ్యసభలో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టిన హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** రాజ్యాంగాన్ని 77సార్లు సవరించిన కాంగ్రెస్ పార్టీకి ఇపుడు వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కోసం చేస్తున్న సవరణలను వ్యతిరేకించే నైతిక హక్కులేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. రాజ్యసభలో వన్‌నేషన్ వన్ ఎలక్షన్ సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లునుప్రవేశపెట్టి ఆయన ప్రసంగించారు. భావప్రకటనా స్వేచ్ఛను కూడా తన సవరణలతో కాంగ్రెస్ పార్టీ హరించివేసిందని, అలాంటిపార్టీ ఇపుడు ఒకేదేశం ఒకే ఎన్నికలను వ్యతిరేకించడానికి కనీస నైతిక హక్కుకూడా లేదన్నారు. ఎంతో అనివార్యం అవుతున్నందువల్లనే ఇపుడు ఏకకాలం ఎన్నికలకోసం రాజ్యాంగ సవరణలు తెస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగానికి కాని, రాష్ట్రాల హక్కులకు కానీ ఎలాంటి భంగం వాటిల్లదని అమిత్‌షా పేర్కొన్నారు. కాంగ్రెస్ 55 ఏళ్లపాలనలో 77సార్లు రాజ్యాంగ సవరణ జరిగిందని అన్నారు. రు. 42వరాజ్యాంగ సవరణద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేసారన్నారు.

## మహిళా సంఘాలకు చీరలు..

### డిజైన్ ఫైనల్ చేసిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు,స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇవ్వబోయే చీరలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పంచాయతీరాజ్ సీతక్క ఫైనల్ చేసిన చీరలను మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డికి అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో చూపించారు. లైట్ బ్లూకలర్ రంగులో ఉన్న ఈ చీరల అంచులో జాతీయ జెండా రంగులో ఉండేలా మూడు రంగులను డిజైన్ చేసారు. సీఎంకు చీరలు చూపించిన వారిలో మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్,సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నతాధికారులు ఉన్నారు.

## జెపిసి ఏర్పాటుకు కసరత్తులు

### మొత్తం 31 మంది సభ్యులు.. లోక్‌సభ నుంచి 21, రాజ్యసభ 10.. ఛైర్మన్‌గిరీ బిజెపికే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణబిల్లును జెపిసికి నివేదించిన సంగతి తెలిసిందే. మంగళవారం నాటకీయ పరిణామాలమధ్య జెపిసికి నివేదిస్తున్నట్లు ఉభయసభల్లో అటు హోంమంత్రి, ఇటు న్యాయశాఖ మంత్రులు ప్రకటించారు. వాస్తవానికి జెపిసిలో గరిష్టంగా 31 మంది ఎంపిలు సభ్యులుగా ఉంటారు. వారిలో 21 మంది లోక్‌సభనుండే ఎన్నికవుతారు. రాజకీయ పార్టీలకు తమతమ సభ్యులపేర్లను పంపించాలని లేఖలు పంపిస్తారు. 48 గంటల్లోపే స్పీకర్ ఓంబిర్లా ఈకమిటీ ఏర్పాటుపై ప్రకటన చేయాల్సి ఉంటుంది. పార్లమెంటు సమావేశాలు శుక్రవారంతో ముగుస్తున్నందున మరో రెండురోజుల్లోనే ఈ కమిటీని ప్రకటించాల్సి ఉంటుంది. కమిటీ ఏర్పాటు కాకుండా ఉంటే బిల్లు మురిగిపోతుంది. తదుపరి పార్లమెంటు సమావేశాల్లో మళ్లీ ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఆయా పార్టీలకు లోక్‌సభ, రాజ్యసభల్లో ఉన్న సీట్లఆధారంగా సభ్యులను నామినేట్‌చేస్తారు. ఇపుడు బిజెపికి లోక్‌సభలో ఎక్కువమంది ఉన్నందున బిజెపి ఎంపిలు ఎక్కువ మంది ఉంటారు. కమిటీ ఛైర్మన్‌కూడా బిజెపికే వెళుతుంది. వాస్తవానికి 21 మంది లోక్‌సభ నుండి, 10మందిరాజ్యసభనుంచి నామినేట్ అవుతారు.

## అసెంబ్లీలో సమాధానం ఇస్తా..

>> నరేందర్ రెడ్డి ఉక్కుమనిషిగా మారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భవిష్యత్తులో తుక్కుతుక్కు చేస్తాడని చెప్పారు.గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి నక్క వినయాలు ప్రదర్శించి, అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ నుంచి మొదలుకొని అన్ని హామీలను తుంగలో తొక్కడం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ ఎక్కడ 100 పూర్తి కాలేదు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డి పల్లె కానీ లేదా తెలంగాణలోని ఏ గ్రామంలోనైనా ఈ సవాల్‌కు సిద్ధమని చెబితే ముఖ్యమంత్రి పారిపోయాడన్నారు.ఒక్క ఏడాది కాలంలోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై హామీలను అమలు చేయలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారు. పట్నం నరేందర్ రెడ్డి తో పాటు లగచర్ల రైతులు బెయిల్ కోసం అనేక రకాలుగా మా పార్టీ ముందు నుంచి కొట్లాడుతున్నారు. ఇప్పటికే వారి బెయిల్‌కు సంబంధించిన వాదనలు పూర్తి అయ్యాయి. కోర్టులో మాకు న్యాయం లభిస్తుందన్న నమ్మకం ఉన్నన్నారు.లగచర్ల భూముల గుంజుకోవాలన్న దుర్మార్గంతోనే రేవంత్ రెడ్డి కుటుంబం వ్యవహరిస్తుందని ఆరోపించారు.అందుకే ఫార్మా విలేజ్ క్యాన్సిల్ చేసుకున్నామని చెప్పి... ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో కొత్త నాటకానికి ముందుకు పోతుందన్నారు.తిరుపతి రెడ్డి అనేటోడు కనీసం వార్డ్ మెంబర్ కాదు జెడ్పిటిసి కాదు కానీ పోలీసులు అండతో అరాచకం చేస్తున్నాడని ఆరోపించారు. కొడంగల్‌లో సేకరిస్తున్న రైతన్న భూములు పరిశ్రమల కోసం కానే కాదు కేవలం అల్లుడి కోసం ఆదానీ కోసంపరిశ్రమలు పెట్టడమన్నారు. ఉపాధి కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రాధాన్యత అయితే వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూమిలో పరిశ్రమలు పెట్టి ఉపాధి ఇవ్వాలని డిమాండ్ చేశారు.జమిలి ఎన్నికలు వస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లే ఉంటుందన్నారు.

# తరచూ ఎన్నికలతో ఆర్థికవృద్ధికి విఘాతం

### మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్



**కోల్‌కతా, డిసెంబరు 17:** ప్రతి ఏటా ఏదో ఒక ఎన్నికలు జరగడం ఓట్లకోసం వచ్చే నాయకులతో ప్రజలు విసిగిపోయారని, అంతేకాకుండా దేశ ఆర్థికవృద్ధికిసైతం విఘాతం కలుగుతుందని, అందువల్లనే ఇపుడు వస్తున్న జమిలి ఎన్నికలతో ఎన్నికల ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అన్నారు. కోల్‌కత్తాలో ఒక ఆదివాసీ సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మాజీ రాష్ట్రపతి దేశప్రజలు తరచూ ఎన్నికల పరిస్థితిని కోరుకోవడంలేదన్నారు. జమిలి బిల్లుపార్లమెంటుకు వచ్చిన సమయంలో కోవింద్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. జమిలి ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చినతర్వాత ఏదో ఒక ఎన్నికకోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదంచేస్తుంది. ప్రస్తుతం ఉన్న జిడిపికి అదనంగా మరో 1.5శాతంపెరుగుతుందన్నారు. అదే జరిగితే జిడిపి 10శాతంవరకూ పెరిగేందుకుఎంతోకాలం పట్టదన్నారు. ప్రపంచంలోనే మూడు,నాలుగో ఆర్థికశక్తిగా భారత్ నిలుస్తుందని కోవింద్ అన్నారు. ప్రతిసారి ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఓటర్లు కూడా విముఖత చూపిస్తారని చెప్పారు. జమిలి నివేదికపై మాట్లాడుతూ ఉన్నతస్థాయి కమిటీ ఛైర్మన్‌గా అనేకరాజకీయ పార్టీలప్రతినిధులు ఎన్నికల సంఘం అధికారులతో సమావేశం అయిన అంశాన్ని కోవింద్ గుర్తుచేసుకున్నారు. తన కమిటీకి సంబంధించిన 18 వేల పేజీల నివేదికప్రస్తుతం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని ఎలాంటి గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒకే ఒక్క మౌస్ క్లిక్‌తో అన్నింటినీ చదువుకోవచ్చని కోవింద్ అన్నారు.

## మూసీ ప్రక్షాళనకు రెడీ అవుతున్న డిపిఆర్

### వరల్డ్ బ్యాంక్‌కు రూ. 4,100 కోట్ల ప్రతిపాదనలు మూసీ ప్రక్షాళన కోసం కాదు: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మూసీ ప్రక్షాళనపై శాసనమండలిలో మంగళవారం వాడి వేడిగా చర్చ జరిగింది. మూసీ ప్రక్షాళన కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేశారా? అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ పేద మరియు మధ్యతరగతి ప్రజల ఇండ్లను కూల్చివేస్తున్న విషయంపై సభ్యులు సుంకరి రాజు, మధుసూదనాచారి, జీవన్ రెడ్డి, అమీర్ అలీ ఖాన్ ప్రశ్నలు అడిగారు. అందుకు ముఖ్యమంత్రి తరపున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. 2014లో బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళన చేస్తామని, కాలుష్య రహితంగా మారుస్తామని ప్రకటించి పదేళ్లు గడిచినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో గుర్తు చేశారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్‌ను తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వరల్డ్ బ్యాంకుకు ప్రభుత్వం ఇచ్చిన రూ. 4,100కోట్ల ప్రతిపాదనలు మూసీ ప్రక్షాళన ప్రతిపాదనలు కాదని, మూసీ ఇరువైపుల ట్రంక్ సివరేజీ లైన్లు కావాలని మెట్రో వాటర్ వర్క్స్ ఎస్టిమేట్స్ అని స్పష్టం చేశారు. డీపీఆర్ ఫైనలైజ్ కాదని, నిధులపైన స్పష్టత ఇంకా లేదన్నారు. మూసీ రివర్ బెడ్ లో నివసిస్తున్న పేదలకు మంచి నాణ్యమైన జీవనం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుందరీకరణ అంటే అక్కడి పేదల జీవితాల్లో తీసుకొచ్చే అంశమన్నారు. రూ. 1.50 లక్షల కోట్ల నిధులపై ప్రతిపక్షాలకు రాద్ధాంతం అవసరం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనలో చెప్పిన లక్షన్నర కోట్లు మొత్తం అవటర్ రింగ్ రోడ్డు వరకు చేపట్టాలన్న రోడ్లు, కారిడార్లు, లింక్ రోడ్లు, ఎస్టీపీలు, గోదావరి నీటి తరలింపు, మెట్రో విస్తరణ, మూసీ నిర్వాసితులకు సహాయ, పునరావాసాలు వంటి వాటికి సంబంధించిన ఖర్చులన్ని ఉన్నాయన్నారు. మూసీ బఫర్ జోన్‌ను 30 మీటర్ల నుంచి 50 మీటర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వమే పెంచిందని మంత్రి గురున చేశారు. . రివర్ బెడ్ నిర్వాసితుల సంఖ్యను 7వేలకు చూపించగా, బఫర్ జోన్ లో 2,108 నిర్వాసితుల సంఖ్యను గుర్తించగా.. నేడు ఆ సంఖ్య పెరిగిపోయిందన్నారు. లక్ష ఇండ్లకు మార్కింగ్ చేశామంటున్నారని, బఫర్‌జోన్‌లో మార్కింగ్ చేయలేదని దీనిపై ప్రతిపక్ష సభ్యులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. 2,116 ఇండ్లు రివర్ బెడ్ లో ముంపుకు గురవుతున్నాయని, వాటిలో 309 ఇండ్లకు కలెక్టర్ ఇన్సెంట్ ఇచ్చారన్నారు. 715 బఫర్ జోన్‌లో గుర్తించామన్నారు. మానవీయ కోణంలో రివర్ బెడ్‌లో కట్టుకున్న ఇండ్లకు డబ్బులు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు సభకు తెలిపారు.

## మధ్యాహ్న భోజనం వికటించడంపై చర్యలు తీసుకుంటున్నాం

### శాసనమండలిలో ప్రకటించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా మధ్యాహ్నం భోజనం కలుషితం అయిన సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం శాసనమండలి సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతోపాటు ఇతర సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడిగా చర్చ జరిగింది.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ ఆశ్రమ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటించి అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని.. ఇప్పటి వరకు ఎంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని.. ఎంత మంది విద్యార్థులు మరణించారని మండలిలో ప్రతిపక్ష నే మధుసూదనాచారి, సభ్యులు మీర్జా రహమత్ బేగ్, ఏవీఎన్ రెడ్డి, ఎంఎస్ ప్రభాకర్ రావు తదితరులు ప్రశ్నించారు.

ఫుడ్ పాయిజన్ ఘటనల మీద అనేక అనుమానాలు వస్తున్నాయని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ అన్నారు. గతంలో సీనియర్ ఐపిఎస్ ఆఫీసర్ గురుకుల సెక్రటరీగా కొనసాగారని.. ఆయన ఒక సామ్రాజ్యంగా వారి సంస్థను ఏర్పాటు చేసుకున్నారని.. ఆ సంస్థకు నచ్చిన వాళ్లకే కుకింగ్ కాంట్రాక్టులు ఇచ్చుకున్నారని.. ప్రస్తుతం ఆ ఐపిఎస్ ఆఫీసర్ ఒక రాజకీయ పార్టీలో ఉన్నాడని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ఫుడ్ పాయిజన్ల మీద విచారణ జరగాల్సిన అవసరముందన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానమిచ్చారు.

**త్వరలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల**

రాష్ట్రంలో వృత్తివిద్యా కోర్సులకు సంబంధించిన ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు ఎక్కువగా గత ప్రభుత్వంలోనివేనని, వాటిని త్వరలోనే విడుదల చేయనున్నట్టు మంత్రి సీతక్క శాసనమండలిలో ప్రకటించారు. రాష్ట్రంలోని వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి.. ఇప్పటి వరకు ఎంత పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తారని సభ్యులు ఎస్ వాణీదేవి ప్రశ్నించారు.మంత్రి సీతక్క మండలిలో సమాధానమిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించిన సీతక్క.. వారు చెల్లించక పోవడంతో ఇప్పటి వరకు రూ.5,197కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని మంత్రి సీతక్క తెలిపారు.

### లఘు చర్చ చేయడానికి సిద్ధమన్న ప్రభుత్వం

## నల్ల రంగు దుస్తులతో శాసనమండలికి బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** లగచర్ల ఘటనపై చర్చించాలని బీఆర్ఎసన ఎమ్మెల్సీలు మంగళవారం కూడా పట్టుబట్టారు. లగచర్ల రైతులపై దమనకాండకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నల్ల రంగు దుస్తులు ధరించి శాసనమండలికి హాజరయ్యారు. లగచర్ల రైతులకు సంఘీభావంగా మండలికి నల్ల రంగు దుస్తులుతో హాజరైనట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్రకటించారు. రైతుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై శాసన మండలిలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. కానీ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందు అంగీకరించలేదు. దీంతో సభలో లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు. కేడీల రాజ్యం.. బేడీల రాజ్యమంటూ నినాదాలు చేశారు. నిరసనలు కొనసాగు తున్న సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలుగ జేసుకొని.. ఆందోళన విరమించాలని కోరారు. లగుచర్ల ఘటనపై సభలో చర్చించడానికి తమకు అభ్యంతరం లేదని అయితే.. అందుకు తగిన రీతిలో చర్చకు ప్రతిపక్ష సభ్యులు కోరాలని అన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా వ్యవహారించడం సరైంది కాదన్నారు. వెంటనే స్వల్ప కాలిక చర్చను చేపట్టాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో మండలి ఛైర్మన్ అంగీకరించక పోవడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తమ ఆందోళనను కొనసాగించారు. దీంతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

# సనత్‌నగర్ టిమ్స్ఆస్పత్రి నిర్మాణ పనుల పరిశీలన

### సిఎం రేవంత్‌తో ప్రారంభిస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



సనత్‌నగర్ టీమ్స్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), డిసెంబరు 17, ప్రభాతవార్త:** పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సనత్‌నగర్(ఎర్రగడ్డ) టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సనత్‌నగర్ (ఎర్రగడ్డ) టీమ్స్ ఆసుపత్రిని ప్రారంభించేదుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. పేద ప్రజలు రూపాయి లేకున్నా కార్పోరేట్‌ను మించిన వైద్యం అందుకునేలా టీమ్స్ ఆసుపత్రిని మలుస్తున్నారు. పేద ప్రజలకు క్వాలిటీ వైద్యం విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మేము స్కీములను అమలు చేస్తూ ప్రజలకు చేరువవుతుంటే బీఆర్ఎస్ పార్టీ స్కామ్‌లు బయట వడుతున్నాయన్నారు. విదేశాలలో నాణ్యమైన ఉచిత విద్య వైద్యం అందించినట్లే తెలంగాణలోనూ అమలు చేస్తామని పేర్కొన్నారు. సనత్‌నగర్(ఎర్రగడ్డ) టీమ్స్ ఆసుపత్రి నిర్మాణంలో ఆర్ అండ్ బి వైద్య శాఖ సమన్వయం చేసుకునేలా మోడల్ ఆఫీసర్‌ను నియమి స్తామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేయడం అంటే సొంత ఇల్లు నిర్మించుకున్నట్లే పనిచేయాలని మెగా సంస్థకు సూచించారు. ఎమర్జెన్సీ పికప్, డ్రాప్ పాయింట్స్ మరింత విశాలంగా ఉండేలా నిర్మించాలని సూచించారు. ఎమర్జెన్సీ వార్డులో పేషెంట్లు వెయిటింగ్ లేకుండా ఉండేలా మానిటరింగ్ సిస్టమ్‌ను కూడా సిద్దం చేస్తున్నామన్నారు. గోల్డెన్ అవర్‌లో పేషెంట్‌కు తగిన చికిత్స అందితే ప్రాణాలు రక్షించినట్లే అని తెలిపారు.

## బిఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్యాకేజీ 19-ఎ నిర్లక్ష్యానికి గురైంది

### అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజీ 19 ఏ నిర్లక్ష్యానికి గురైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిచన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ప్యాకేజీ 17,18,19 లను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేశారు. ప్యాకేజీ 19 ఏ ఉద్దేశించిన 39 వేల ఎకరాలు పెద్దారెడ్డిపేట ఎత్తిపోతల పథకం కిందికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. సింగూర్ రిజర్వాయర్ నింపేందుకు ఆర్థిక అలైన్‌మెంట్ ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని తెలిపారు. పెద్దారెడ్డిపేట ఎత్తిపోతల పథకం సర్వే అంచనాలు రూపొందిస్తున్నామని, అంచనాలు రాగానే తుది నిర్ణయం తీసుకుంటామని తేల్చి చెప్పారు. వెంగళరావుసాగర్ ప్రాజెక్ట్‌పై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బసమేశ్వర, సంఘమేశ్వర ప్రాజెక్ట్‌లను పూర్తి చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయత్నం చేయలేదని విమర్శించారు. నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గలకు సంబంధించిన ఆ రెండు ప్రాజెక్టులు, లింక్‌లు చెపడతామని శాసనసభలో మంత్రి తెలిపారు.

# మరింత పెరిగిన చలి

### ఆదిలాబాద్ జిల్లాలో 5.8 డిగ్రీల కనిష్టం

**హైదరాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గాయి. సోమవారంతో పోలిస్తే మంగళవారం నాడు ఈ ఉమ్మడి ఏడు జిల్లాలలో ఉష్ణోగ్రతలు మరింతగా తగ్గినట్లు వాతావరణ శాఖ నివేదిక వెల్ల డించింది. ఇదే సమయంలో హైదరాబాద్, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధుల్లో పరిస్థితులు కాస్త నయంగా వుంది. ఈ ఉమ్మడి జిల్లాలలో సోమవారంతో పో లిస్తే మంగళవారం ఉష్ణోగ్రతలు కాస్త పెరిగాయి.

తెలంగాణలో సూర్యాపేట్‌లో అత్యధిక కనిష్ఠ ఉష్ణోగ్రత 12.3 డిగ్రీలు నమోదవగా అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లా బే లాలో 5.8 డిగ్రీలకు పడిపోయింది. ఈ ప్రాంతంలో ప్రజలు చలిమంటలు కాచుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. ఇక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో చలితీవ్రతను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లోని భీంపూర్‌లో బేలాలో 5.8 డిగ్రీలు, నిర్మల్‌లోని పెంబిలో 6.7, సంగారెడ్డిలోని గుమ్మడిదలలో 6.7, రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో 6.8, కా మారెడ్డిలోని జుక్కల్ లో 6.9, వికారాబాద్‌లోని మోమిన్‌పేట్ 6.7, రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నంలో 6.7, ఆసిఫాబాద్‌లోని సిర్పూర్‌లో 6.7, సిద్దిపేట్‌లోని అక్బర్ పేట్‌లో 6.9, ఆసిఫాబాద్‌లోని కేరమేరిలో 7.1, సిద్దిపేట్‌లోని అక్బర్‌పేట్‌లో 7.6, మెదక్‌లోని శివంపేట్‌లో 7.8, సిరిసిల్లాలోని గంభీరావు పేట్‌లో 8.2, మేడ్చల్‌లో ని ఉప్పల్‌లో 8.2, జగిత్యాలలోని మల్లాపూర్‌లో 8.5, మహబూబ్‌నగర్‌లోని రాజాపూర్‌లో 8.6, నిజామాబాద్‌లోని కోటగిరిలో 8.8, మంచిర్యాలలోని జన్నారంలో 9.1, నాగర్‌కర్నూలులోని కల్వకుర్తిలో 9.1, హనుమకొండలోని ఏకతుర్తిలో 8.5, వరంగల్‌లోని దుగ్గొండలో 9.4, భూపాలపల్లిలోని మోగులపల్లిలో 9.3, ములుగు లోని గోవిందరావుపేటలో 9.5, నారాయణ్‌పేట్‌లోని దామరగిద్దలో 9.6, పెద్దపల్లిలోని దమారంలో 9.7, మహబూబ్‌నగర్‌లోని రాజాపూర్‌లో 8.6, భువనగిరిలోని మోత కొండూరులో 9.8, కరీంనగర్‌లోని కొత్తపల్లెలో 9.9, జనగాంలోని బచ్చన్నపేట్‌లో 10, హైదరాబాద్‌లోని మారేడ్‌పల్లిలో 10.7, నల్లగొండలోని చింతపల్లెలో 10.4, మహబూబాబాద్‌లోని కొత్తగూడలో 10.5, జోగులాంబ గద్వాలోని గద్వాల్‌లో 10.9, వనపర్తిలోని గోపాల్ పేట్‌లో 10.9, భద్రాద్రిలోని అలపల్లిలో 11,2, ఖమ్మంలోని లింగాలలో 11.3, సూర్యాపేట్‌లోని చివెంలాలో 12,3 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.


**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీ చేయబడిన నోటీసు**

(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 18.12.2024

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి రుద్ర పీపుల్స్ పవర్ పార్టీ అధ్యక్షులు మరియు కోశాధికారి అయిన శ్రీ పాలేటి శ్రీనివాస రావు గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీ'గా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ పాలేటి శ్రీనివాస రావు గారు, అధ్యక్షులు మరియు కోశాధికారి, 2) శ్రీమతి పాలేటి భూలక్ష్మి గారు, ఉప అధ్యక్షులు, (3) శ్రీమతి వెరిశాని సుగుణమ్మ గారు ప్రధాన కార్యదర్శి మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము ఇంటి నెం.1-7-1/155, ప్లాట్ నెం.155, శ్రీనివాస కాలనీ, ఆర్.పి. నిలయం, అల్వాల్, సికింద్రాబాద్-500010, తెలంగాణ రాష్ట్రం. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, డి.టి.సి.పి. భవనము, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు రుద్ర పీపుల్స్ పవర్ పార్టీను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

అధ్యక్షులు మరియు కోశాధికారి సంతకం
పాలేటి శ్రీనివాస రావు
రుద్ర పీపుల్స్ పవర్ పార్టీ

**FORM NO. URC-2**

Advertisement giving notice about registration under Part I of Chapter XXI
[Pursuant to section 374 (b) of the companies Act, 2013 and rule 4 (1) of the companies (Authorised to Register) Rules, 2014]

1. Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application has been made to the Registrar at Telangana that M/s. Valmar Projects LLP may be registered under Part I of Chapter XXI of the Companies Act 2013, as a company limited by shares.
2. The principal objects of the company are given below:
   i) To purchase, establish, conduct, manage, takeover, acquire, lease, promote, develop and to carry on the business of running Student stay facility centres, Hostels, boarding and lodging houses, hotels, restaurants, cafes, resorts, vacation/ holiday resorts, villas, lodgings, stalls, summer houses, castles, inns, road houses, motels, taverns, rest houses, guest houses, retreats, cottages, rest rooms, holiday camps, time share resorts, country clubs, mass housing, row housing, tourist bungalows, health care clinics, health spas, health rejuvenation hospitals and all other types of accommodations of all descriptions both across the country and abroad and to carry on similar or connected activities with all facilities and providing all services thereto, to purchase and develop land for visitors, guests or customers to construct ecofriendly buildings, to lease the land to visitors, customers or guests to build pools, spas, cottages and other facilities on their own or on contract basis, to fit up and furnish any property for the purpose of letting the same to visitors, customers or guests either in room, suites, cottages, chalets or otherwise, to sell them, lease them on a time sharing or property sharing basis by days, weeks, months and any undivided shares with or without holiday exchange basis both in India and outside India (outright sale basis);
   ii) To carry on the business of buying and selling land, taking and giving on lease, entering into joint development agreements for commercial, industrial or residential purposes or to buy properties already leased, rented etc to third parties.
   iii) To run educational programmes and courses for training personnel in various fields such as hotel, financial and technical management and to run schools, coaching centers, research centers, hostels, institutes and other allied educational activities.
3. A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at Plot No.6, Road No.1, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana - 500 030.
4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Registrar of Companies, 2nd Floor, Corporate Bhawan, GSI Post, Nagole, Bandlaguda, Hyderabad - 500 068, within twenty one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Dated this 18th day of December, 2024
Name of Applicants
**For Valmar Projects LLP**
1. Vishnuvardhan Babu Manchu (Designated Partner)
2. Pothugunta Gajendra (Designated Partner)


# మంచు మోహన్‌బాబు కుటుంబ వివాదాల్లో మరో ట్విస్ట్

### తొలిసారిగా లేఖ ద్వారా స్పందించిన మోహన్‌బాబు సతీమణి

### ఫాంహౌస్ జనరేటర్‌లో పంచదార వ్యవహారంపై పోలీసులకు లేఖ

### విష్ణుపై మనోజ్ చేస్తున్న ఫిర్యాదులో వాస్తవం లేదన్న నిర్మల

**హైదరాబాద్ (సరూర్‌నగర్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** టాలీవుడ్ సీనియర్ నటుడు, నిర్మాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పటి రాజ్యసభ సభ్యుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంచు మోహన్‌బాబు కుటుంబ వివాద వ్యవహారాల్లో మరో ట్విస్ట్ వెలుగు చూసింది. గడచిన వారం, పది రోజులుగా రోజుకో వివాదంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వార్తల్లోకెక్కిన మంచు కుటుంబం నుండి ఈ సారి మోహన్‌బాబు సతీమణి మంచు నిర్మల తొలిసారిగా స్పందించారు. ప్రత్యక్షంగా కాకుండా ఆమె పోలీసులకు పంపిన లేఖ ద్వారా కుటుంబ వివాదానికి సంబంధించిన తన గళం వినిపించారు. హైదరాబాద్ నగర శివార్లలోని జల్‌పల్లి మంచు టౌన్‌షిప్‌లో తాము నివాసం ఉంటున్న మంచు ఫాంహౌస్ (మోహన్‌బాబు ఇల్లు) వచ్చే సంబంధిత పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓ పేరిట ఆమె సోమవారం లేఖను పంపారు. ఆ లేఖలో ఏముందంటే..

గత శనివారం డిసెంబర్ 14వ తేదీన తన పుట్టిన రోజు ఉన్నందున ఆ రోజు పెద్ద కుమారుడు మంచు విష్ణు కేకుతో ఇంటికి వచ్చి వేడుక చేశాడని తెలిపారు. అయితే చిన్న కుమారుడు మంచు మనోజ్ ఇంటికి విష్ణు వచ్చినప్పటి వీడియో పుటేజీని బయట పెట్టి గొడవ చేసినట్లు విష్ణుపై లేని పోని అభాండాలు వేసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె లేఖలో పేర్కొన్నారు.

వాస్తవానికి విష్ణు ఇంట్లో ఉన్న కొద్ది సేపు తనతో కేకు కట్ చేయించి తన గదిలో ఉన్న సామాను తీసుకొని వెళ్ళాడే తప్ప ఎవరిపై దౌర్జన్యం గానీ, గొడవలు గానీ చేయలేదని ఆమె లేఖలో పేర్కొన్నారు. కాగా మనోజ్ చేసిన ఫిర్యాదులో ఎలాంటి నిజం లేదని ఆమె తెలిపారు. తన పుట్టిన రోజు వచ్చిన విష్ణు తనతో కేకు కట్ చేయించి తన సామాను తీసుకుపోయాడే తప్ప అంతకు మించి ఏ ఇబ్బంది చేయలేదని ఆమె పేర్కొన్నారు.

**మరి మనోజ్ ఆరోపణలో వాస్తవమెంత?**


ఇదిలా ఉండగా గత శనివారం తన తల్లి నిర్మలాదేవి పుట్టిన రోజు సందర్భంగా ఫాంహౌస్‌కు తన మనుషులతో వచ్చిన తన అన్న మంచు విష్ణు డీజిల్ జనరేటర్‌లో పంచదార పోయించి ప్రమాదం సంభవించే పరిస్థితి కల్పించారని ఆరోపిస్తూ మంచు మనోజ్ మీడియాకు వెల్లడించిన సంగతి విదితమే. తాజాగా మంచు మనోజ్ ఆరోపణలను కొట్టి పారేస్తూ మోహన్‌బాబు భార్య నిర్మలాదేవి విష్ణు ఎలాంటి ఇబ్బంది చేయలేదని పేర్కొనడం గమనార్హం.

**డీజిల్ జనరేటర్‌లో పంచదార పోసిందెవరు?**

ఫాం హౌస్‌లోని డీజిల్ జనరేటర్‌లో విష్ణు పంచదార పోసి ప్రమాదం జరిగేలా చూశారని ఒక వైపు మనోజ్ ఆరోపణలు.. మరో వైపు తాజాగా విష్ణు అలాంటి ఇబ్బందులు చేయలేదని తల్లి నిర్మలాదేవి పేర్కొనడాన్ని పరిశీలిస్తే అసలు ఫాంహౌస్‌లో జరిగిందేంది.. జరుగుతున్నదేందో ఎవరికీ అర్థం కాకుండా ఉంది.

# 'సంబరాల ఏటిగట్టు'లో సాయి దుర్గతేజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన భారీ పాన్ఇండియా ప్రాజెక్ట్ సంబరాల ఏటిగట్టులో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి దుర్గతేజ్ మేకోవర్ అయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్‌గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన సంబరాల ఏటిగట్టు సినిమా కార్నేజ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ వీడియోలో వారియర్ లాంటి ఫిజిక్‌తో సాయిదుర్గ తేజ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. స్ట్రిక్ట్ డైట్, ఎక్సర్ సైజ్‌తో ఈ సినిమా క్యారెక్టర్‌కు తగినట్లు మారిపోయారు సాయిదుర్గ తేజ్. ఈ ఇంటెన్స్ యాక్షన్ సినిమాకు, తన క్యారెక్టర్‌కువంద శాతం న్యాయం చేసేందుకు సుప్రీమ్ హీరో పెడుతున్న ఎఫర్ట్స్‌ను ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారు. సంబరాల ఏటిగట్టు కార్నేజ్ చూస్తే ఈసినిమాతో సాయి దుర్గతేజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారో తెలుస్తోంది. సంబరాలఏటిగట్టు చిత్రాన్ని సాయిదుర్గతేజ్ 18వ చిత్రంగా నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు రోహిత్ కేపీ రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 25న సంబరాల ఏటి గట్టు సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మంచు విష్ణు కన్నప్ప లుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా కన్నప్ప చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ చేపట్టిన ప్రమోషన్ కార్యక్రమాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ లాంటి స్టార్లు భాగమవుతున్నారు. ఇటీవలి కాలంలో చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేసిన యూనిట్.. తాజాగా సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్ లాల్, కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ రిలీజ్ చేశారు. గంభీర మైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్‌లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్‌గా మారింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఎంతో వ్యయ ప్రయాసతో, భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహానటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు, అన్నిరకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి.






# అందరికీ గుర్తుండిపోయే మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్‌రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో అల్లరి నరేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

డైరెక్టర్ సుబ్బు ఈ కథ చెప్పినప్పుడు సింగల్ సిట్టింగ్‌లోనే ఓకే అయింది. కథ అంత అద్భుతంగా ఉంది. ఇప్పటివరకు నేనుచేసిన సినిమాల్లో చాలా వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ఇది. ఇందులో హాస్య రసం తప్పా అన్ని వేరియేషన్స్ వున్నాయి. నాంది తర్వాత డిఫరెంట్ సినిమాలని చేద్దామనుకున్నాను. అలా మంచి కంటెంట్ సినిమాల కోసం చూస్తున్న టైంలో ఈసినిమా వచ్చింది. నిర్మాత రాజేష్‌కి కూడా చాలా నచ్చింది. ఆయన చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. అలా ఈ ప్రాజెక్టు మొదలైంది.



**బచ్చలమల్లి క్యారెక్టర్ ఇంపాక్ట్ ఎలా వుంటుంది?**

గమ్యంలో గాలి శీను ఎలా గుర్తుండిపోయాడో బచ్చల మల్లీ కూడా ఓ పదేళ్ళ పాటు గుర్తుండిపోతాడు. క్యారెక్టర్ ఇంపాక్ట్ అలా ఉంటుంది. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కొత్తగా ట్రై చేశాను. ఇది ఆటో బయోగ్రఫీ కాదు. డైరెక్టర్ సుబ్బు ఊర్లో బచ్చల మల్లి అనే ఒక క్యారెక్టర్ ఉంది. ఆయన ఊర్లో గొడవలను కూడా తన గొడవలుగా ఫీల్ అయ్యే మనిషి. ఆయన జీవితంలోని మూడు ఇన్సిడెంట్ తీసుకొని కంప్లీట్ గా ఒక డిఫరెంట్ సబ్జెక్టు చెప్పడం జరిగింది. బచ్చల మల్లి చాలా ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్. ప్రతి మనిషిలోనూ బచ్చలమల్లి లాంటి క్యారెక్టర్ ఉంటుంది. మనకు తెలియకుండానే జీవితంలో కొన్ని నిర్ణయాలు మూర్ఖత్వంతో తీసుకుంటాం.

**ఈ సినిమాలో మీకు మోస్ట్ చాలెంజింగ్ పార్ట్ ఏంటి?**

మా డైరెక్టర్ నడకలో కూడా ఒక మూర్ఖత్వం చూపించాలి అని అడిగారు. కాస్త కొత్తగా ఏడవండి అని చెప్పేవారు( నవ్వుతూ). ప్రతిదీ కొత్తగా చేయాలనే ఉద్దేశంతో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. నా గత సినిమాల బాడీ లాంగ్వేజ్ ఎక్కడ కూడా కనిపించకూడదని చాలా జాగ్రత్తగా పడ్డారు.

**లుక్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

ఈ కథ 90లో జరుగుతుంది. బచ్చల మల్లీ చాలా రెస్టిక్ క్యారెక్టర్. తను ట్రాక్టర్ నడుపుతుంటాడు. తన బాడీ గురించి ఎక్కువ కేర్ తీసుకునే పర్సన్ కాదు. అలాంటి లుక్ ని తీసుకురావడం కోసం హెయిర్‌కి కాస్త రెడ్డిష్ కలర్ ట్రై చేశాం.

# హైదరాబాద్‌లో 'డకాయిట్' షూటింగ్

అడివి శేష్ మెగా పాన్ ఇండియా యాక్షన్ డ్రామా డకాయిట్ అడ్రినలిన్ పంపింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో రూపొందుతోంది. షనైల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు. అడివి శేష్, షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్ ప్లే రూపొందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మహారాష్ట్రలో లాంగ్ షెడ్యూల్‌తో కొనసాగుతుంది. తన పుట్టినరోజు సందర్భంగా, అడివి శేష్ తన లీడింగ్ లేడిని ఈ హైఆక్టేన్ ఫేస్ ఆఫ్‌లోకి స్వాగతిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌గా చేరారు. ఇద్దరు ఎక్స్ లవర్స్ మధ్య యాక్షన్, ఎమోషన్, డ్రామాతో నిండిన కథలోకి ఎంటరవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. యాక్టర్ పుట్టినరోజున సినిమా అనౌన్స్ మెంట్ చేసే ట్రెండ్‌కి బిన్నంగా, అడివి శేష్ తన ఫీమేల్ లీడ్ మృణాల్ ఠాకూర్‌ని అనౌన్స్ చేసి, అతని పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా చేశారు. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ పాత్రల మధ్య కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ డకాయిట్ టీం ఇంటెన్స్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్‌పై ప్రతీకారం తీర్చుకునే కోపంతో ఉన్న దోషి కథగా డకోయిట్ వుండబోతుంది. ప్రేమ, ద్రోహం, ప్రతీకారం పవర్ ద్వారా నడిచే తీవ్రమైన యాక్షన్ డ్రామాకు వేదికగా ఆమెను ట్రాప్ చేయడానికి అతను ప్రమాదకరమైన ప్లాన్‌ని రూపొందించాడు. అడివిశేష్, మృణాల్ ఠాకూర్‌లతో కూడిన రెండు కొత్త పోస్టర్‌లు విడుదల చేశారు. వారి పాత్రల ఇంటెన్స్ డైనమిక్స్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఒక పోస్టర్‌లో, శేష్ ఫెరోషియస్‌గా కనిపించారు. మృణాల్ అతని వైపు విచారంగా చూస్తోంది. శేష్ కారులో స్టైలిష్‌గా కూర్చుని, సిగరెట్ వెలిగించగా, మృణాల్ కారు నడుపుతూ, చేతిలో తుపాకీతో కనిపించింది. రెండు పోస్టర్లు క్యారెక్టర్స్ కాంప్లెక్స్‌సిటీని హైలైట్ చేస్తున్నాయి. మృణాల్ ఠాకూర్‌ను డకాయిట్ ప్రపంచానికి స్వాగతిస్తూ, అతని పుట్టినరోజు సందర్భంగా ఈ గ్రేట్ అనౌన్స్‌మెంట్ చేసిన అడివిశేష్ మాట్లాడుతూ డకోయిట్ టచ్చింగ్ లవ్‌స్టోరీతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ మూవీ. మృణాల్ బిగ్ స్క్రీన్‌పై కొన్ని అత్యుత్తమ పాత్రలకు జీవంపోషించింది. ప్రతి పాత్రకు ఒక ప్రత్యేకతను తీసుకురావడం, ప్రతి పాత్రను ఎలివేట్ చేయడంలో ఆమె అసాధారణమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. మృనాల్‌ను డకాయిట్ టీమ్‌కి స్వాగతిస్తున్నాను బిగ్‌స్క్రీన్స్‌పై తలపడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. డాకాయిట్ టీమ్‌లో చేరినందుకు సంతో షించిన మృనాల్ ఠాకూర్ మాట్లాడుతూ, డకాయిట్ టీమ్‌లో చేరినందుకు సంతోషిస్తున్నాను, అడివి శేష్, షానీల్ డియో స్టైలిష్ విజన్‌తో ఇంటెన్స్ కథలను బ్లెండ్ చేస్తూ డకాయిట్ కథని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.



# 'లీలా వినోదం' ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్

ట్యాలెంటెడ్ యాక్టర్ షణ్ముఖ్ జస్వంత్ లీడ్ రోల్ లో నటించిన ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ లీలా వినోదం. పవన్ సుంకర దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో అనగ అజిత్, గోపరాజు రమణ, ఆమని, రూపాలక్ష్మి తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీధర్ మారిసా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. లీలా వినోదం ఈటీవీ విన్‌లో డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో షణ్ముఖ్ జస్వంత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను కంటెంట్ చేసి వన్ అండ్ హాఫ్ ఇయర్ అవుతుంది. అయినప్పటికీ ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాకు కరెక్ట్ టైంలో లీలా వినోదం వచ్చింది. భరత్, సాయికి థాంక్యూ సో మచ్. నన్ను నమ్మి అవకాశం ఇచ్చారు. వారిపట్ల ఎప్పుడు కృతజ్ఞతతో ఉంటాను. లీలా వినోదం మీ అందరికీ చాలా చాలా నచ్చుతుంది. అందరూ కష్టపడ్డారు. కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నాం. నన్ను సపోర్ట్ చేయమని అందరినీ కోరుతున్నాను. లీలా వినోదం టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. డిసెంబర్ 19 నుంచి ఈటీవీ విన్‌లో లీలా వినోదం స్ట్రీం అవుతుంది. తప్పకుండా చూసి మమ్మల్ని సపోర్ట్ చేయమని కోరుతున్నాను. థాంక్యూ అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, లీలా వినోదం క్యూట్ లవ్ స్టోరీ. మేము ఇంట్రడ్యూస్ చేసిన 5వ డైరెక్టర్ పవన్, తప్పకుండా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అవుతాడు. అందరికీ థాంక్యూ సో మచ్. లీలా వినోదం మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. ఈవిన్ కంటెంట్ హెడ్ నితిన్ చక్రవర్తి మాట్లాడుతూ, పవన్ ఈ కథ చెప్పిన వెంటనే సింగల్ సిట్టింగ్లో ఓకే అయింది. అలా సింగల్ సిట్టింగ్లో ఓకే అయిన కథలు చాలా అరుదు. తను చాలా ఫెంటాస్టిక్ రైటర్, డైరెక్టర్. ఇండస్ట్రీలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటాడు. ఈ సినిమాలో నటించిన చాలామంది నా ఫ్రెండ్స్. షణ్ముఖ్ జస్వంత్ జెన్యూన్ పర్సన్. చాలా హార్డ్ వర్క్ చేస్తాడు. తను లేకుండా లీలా వినోదం అయ్యేది కాదు. డిసెంబర్ 19న ఈవిన్‌లో తప్పకుండా సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.



డైరెక్టర్ పవన్ సుంకర మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ జర్నీలో మా పేరెంట్స్ ఫ్రెండ్స్ చాలా సపోర్ట్ చేశారు, నా ఎక్స్పీరియన్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా లీలావినోదంలో చూస్తారు. శ్రీధర్ అన్నకి భరత్ అన్నకి థాంక్యూ సో మచ్. నన్ను నమ్మి ఈ ప్రాజెక్ట్‌ని ఇంత అద్భుతంగా చేశారు. ఉషా కిరణ్ మూవీస్‌లో డైరెక్టర్‌గా పరిచయం కావడం ఒక గొప్ప అదృష్టం. లీలా వినోదంలో ఓవర్ థింకింగ్ అనే కాన్సెప్ట్‌ని చూపిస్తున్నాం. కచ్చితంగా ఆడి యన్స్ సర్ ప్రైజ్ ఫీల్ అవుతారు.

# ఫిబ్రవరి 14న 'లైలా'

బోల్డ్, యూనిక్ సబ్జెక్ట్స్ ఎంచుకునే మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్‌కమింగ్ మూవీ లైలాలో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన లైలా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మేకర్స్ గతంలో లైలా ఐ లుక్ ని రిలీజ్ చేయగా విశ్వక్సేన్ క్యారెక్టర్ అందరినీ మెస్మరైజ్ చేసింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున లైలా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రొమాంటిక్ జానర్‌లో వస్తున్న సినిమాకి లవ్ సీజన్ రిలీజ్‌కి పర్ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ స్టైలిష్ అవతార్, స్పోర్టింగ్ ట్రెండీ ఎటైర్, సన్ గ్లాసెస్‌తో కనిపించారు. చొక్కాతో తన ముఖాన్ని దాచుకున్నట్లు ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు. 2025 న్యూ ఇయర్ రోజున లైలా ఫస్ట్ రోజ్ (ఫస్ట్ లుక్)ని రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. విశ్వక్సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ ఓవర్ అయ్యారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. లైలా విజువల్‌గా అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా వుంటుంది. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. త్వరలోనే ప్రమోషనల్ యాక్టివిటీస్‌ని మేకర్స్ ప్రారంభించనున్నారు. నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది:బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి దర్శకత్వం: రామ్ నారాయణ్ రైటర్: వాసుదేవ మూర్తి సంగీతం: లియోన్ జేమ్స్ సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి పీఆర్వో: వంశీ శేఖర్.



# 'హరికథ'కు భారీ స్పందన

వెర్సటైల్ యాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, దివి, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో హరికథ వెబ్ సిరీస్ గత వారం విడుదలైన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఖిటీజీ విశ్వ ప్రసాద్‌ఖి నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌కు మ్యాగీ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ డిసెంబర్ 13న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలై ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. హరికథ సిరీస్‌లోని స్క్రీన్ ప్లే, గ్రిప్పింగ్ కథనం, మాటలు, విజువల్స్ ఇలా క్రాఫ్ట్స్ గురించి ఆడియెన్స్ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని పంచుకుం టున్నారు. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు, ఈ సిరీస్ ఓటిటిలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకుల అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంత అద్భుతమైన విజయం సాధించిన క్రమంలో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ హరికథ టీంతో కలిసి గ్రాండ్ సక్సెస్ పార్టీని నిర్వహించారు. ఈ వెబ్ సిరీస్‌కు తమ నటనతో ప్రాణం పోసిన దివి, రుచిర సాదినేని, శ్రీమతి విక్రమ్, తేజ కాకమాను, భాను ప్రకాష్, నవీన్ రాజ్, ఉషా శ్రీ మరియు క్రూ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శశి కిరణ్ నారాయణ తదితరులు మొత్తం ఈ పార్టీలో పాల్గొన్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ హరికథ సిరీస్ ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతోంది. నిర్మాత: టిజి విశ్వప్రసాద్ సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, కృతి ప్రసాద్, దర్శకుడు: మ్యాగీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శశికిరణ్ నారాయణ డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: విజయ్ ఉలగనాథ్, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, ఎడిటర్: జునైద్ సిద్ధిక్, సంగీత దర్శకుడు: సురేష్ బొబ్బిలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి చౌదరి, రచయిత: సురేష్ జై, సహ దర్శకుడు: రమేష్ మూర్తి బోనం కాస్ట్యూమ్ డిజైనర్: గాయత్రీదేవి జోస్యుల దర్శకత్వ శాఖ శివ కుమార్.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' గ్రిప్పింగ్ ట్రైలర్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. మేరీ అనే యువతి హత్య సంచలనంగా మారడంతో బీచ్‌లో జరిగే వరుస హత్యల చుట్టూ కథ తిరుగుతుంది. కేసును ఛేదించలేక, పోలీసులు క్రియేటివ్, కాలిక్యులేటివ్ ఎప్రోచ్‌తో పాపులరైన ఒక ప్రైవేట్ డిటెక్టివ్‌ను నియమిస్తారు. డిటెక్టివ్ గ్రామంలోని ప్రేమ జంటతో సహా అనుమానితులను ఏడుగురిని గుర్తిస్తాడు. రైటర్ మోహన్ కథను ఎంగేజింగ్, సస్పెన్స్‌గా ప్రజెంట్ చేశారు. వెన్నెల కిషోర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ టైటిల్ క్యారెక్టర్‌కు జీవం పోశాడు. అతని హ్యూమర్ బిహేవియర్ ఉన్నప్పటికీ, కేసును పరిష్కరించడంలో అతని పద్ధతి, తెలివితేటలు ఆకట్టుకునేలా ఉనాయి. రవితేజ మహద్యం, అనన్య నాగళ్ల ప్రేమజంటగా నటించగా, సీయా గౌతమ్ పోలీస్ కానిస్టేబుల్‌గా ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ ఇతర ముఖ్య తారాగణం. మల్లికార్జున్ ఎన్ సినిమాటోగ్రఫీ థ్రిల్లర్ టెన్షన్ యు క్యాప్చర్ చేస్తూ ప్రత్యేకంగా నిలిచింది. సునీల్ కశ్యప్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంది, ప్రొడక్షన్ డిజైన్ జానర్‌కి పెర్ఫెక్ట్‌గా వున్నాయి. అవినాష్ గుర్లింక్ ఎడిటింగ్ నిర్వహిస్తుండగా, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ లిరిక్స్ రాశారు. ఆర్ట్ డైరెక్షన్ బేబీ సురేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ రామ్ బాల్. ట్రైలర్‌తో మరింత ఉత్కంఠను రేకెత్తించిన ఈ చిత్రం డిసెంబరు 25న థియేటర్లలో విడుదల కానుంది. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయాగౌతమ్, స్నేహగుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ్ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవిఎన్ కశ్యప్.



# ఓటమితో పాఠాలు నేర్చుకుంటే విజయం మీదే..



**త్రిపాఠి ప్రస్తుత వల్గొండ జిల్లా కలెక్టర్, సివిల్స్ మొదటి ప్రయత్నంలో 711 మార్కులతో ప్రిలిమ్స్ దాటలేకపోయారు. పీనట్ చేస్తే... రెండోసారి 1054 మార్కులతో దేశంలోనే 51వర్యాంకు కొట్టారు. మరి మొదటిసారి చేసిన తప్పులేంటి? రెండో ప్రయత్నంలోనే వాటిని ఎలా అధిగమించగలిగారు? ఇదంతా తెలుసుకోవాలంటే... ఆవిడ రాసిన 71 టు 51 ప జర్నీ ఫ్రమ్ ఫెయిల్యూర్ టు ఐఏఎస్ పుస్తకం చదవాల్సిందే. ప్రస్తుతం అమెజాన్ ట్రెండింగ్ పుస్తకాల్లో ఇది ఒకటి. ఆ విశేషాలను తెలుసుకుందాం..**

చిన్నప్పుడు నాన్నను ఓ ప్రశ్న అడిగేదాన్ని. ఎప్పుడూ ప్రజలతో మమేకమవుతూ సేవ చేయగలిగే పని ఏంటో చెప్పమని. దానికి నాన్న సమాధానం ఇచ్చిన కలెక్టర్ అని అది అలా మనసులో నాటుకుపోయింది. సివిల్స్‌కు తొలిబీజు అక్కడే పడింది. మా స్వస్థలం లఖ్నపూలోని అలీగంజ్ వాన్న పీఎన్ త్రిపాఠీ ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి. అమ్మ గిరిజ త్రిపాఠీ ప్రైవేట్ టీచర్. అక్క వినీత. 2013లో ఢిల్లీలో ఇంజినీరింగ్ పూర్తిచేశా ఆ తరువాత లండన్‌లో ఏకనామిక్స్ చేసి అక్కడే రెండున్నర సంవత్సరాలు ఫైనాన్స్ కన్సల్టెంట్‌గానూ పనిచేశా, కానీ, నాలో ఏదో అసంతృప్తి అనుకున్నది చేయలేకపోతున్నానే అన్న ఆలోచన అందుకే 2015లో మనసుమాట విన్న ఉద్యోగం వదిలేసి 2015లో సివిల్స్ సన్నద్ధత మొదలుపెట్టా, స్ఫూర్తినింపిన నాన్న.. గుండెపోటు కారణంగా 2011లో మాకు దూరమయ్యారు. ఇక అమ్మ నాకోసం తన ఉద్యోగాన్ని వదిలేసి, నా ప్రిపరేషన్‌కు సాయపడడం మొదలు పెట్టింది. అలా 2016లో సివిల్స్ తొలిసారి కానీ, ప్రిలిమ్స్ సాధించలేక పోయింది. తిరిగి 2017లో రెండోసారి ప్రయత్నించా. ఈసారి మాత్రం ఆల్ ఇండియా 51వ ర్యాంకు వచ్చింది. ఉత్తరాఖండ్లోని ముస్సోరీలో ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యూరోక్రసీ పాఠాలు నేర్చుకున్నా. మొదట శిక్షణ ఐఏఎస్‌గా భద్రాద్రి కొత్తగూడెంలో విధులు నిర్వర్తించా. ఆ తరవాత మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్, ములుగు జిల్లా కలెక్టర్‌గా, హైదరాబాద్‌లో పర్యటకశాఖ సంచాలకురాలిగానూ పనిచేశాను.



**పోషణ్ పోటీతో...** నా భర్త భవేశ్ మిశ్రా. ప్రస్తుత రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ బాధ్యత ఉప కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. నా కంటే రెండేళ్ల సీనియర్, బిహార్‌లోని బాగల్ పూర్‌లో పనిచేస్తున్నప్పుడు ఆయనతో పరిచయం ఏర్పడింది. సివిల్స్‌కి సిద్ధమయ్యేలా ఆయన సలహాలు నాకు ఎంతగానో ఉప యోగపడ్డాయి. నేను అదనపు కలెక్టర్‌గా ఉన్న సమయంలో... ప్రభుత్వాసుపత్రిలోనే మా బాబుకి జన్మనిచ్చా. ఇక ములుగు లాంటి ఏజెన్సీలు మహిళలు తీవ్ర పోషకాహార లోపంతో ఉండటం చూసి చాలా బాధేసింది. అందుకే, నా బిడ్డకు ఎలాంటి పోషకాహారం అందించానో అక్కడి పిల్లలకు అదే అందించాలనుకున్నా, బాలింతలు, గర్భిణులకోసం 13 రకాల చిరుధాన్యాలతో 'పోషణ పోటీ'ని తీసుకొచ్చా..

**ఆ బందాతనం చూసి...**నా చిన్నప్పుడు ఉత్తరప్రదేశ్ క్యాలో అభిషేక్ ప్రకాశ్ అనే సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు ఉండేవారు. ఆయన ఎక్కువగా అంబాసిడర్ కారులో ప్రయాణించేవారు. ఆయన వస్త్రధారణ, హుందాతనం, వెనకాల వచ్చే కార్ల వరస... ఇవన్నీ చూసి అక్కడి గ్రామస్థులు ఆయన్ని ఆరాధించేవారు. అతని హోదా ఏంటో తెలియక అందరూ 'అంబాసిడర్ వాలీ నౌకరీ' అని పిలిచేవారు. తమ పిల్లలు కూడా అలాంటి పనే చేయాలని కలలు కనేవారు. ఆయన్ని చూసి నాకు కూడా ఐఎస్ అవ్వాలనే ఆశ మరింత బలపడింది. కష్టపడి దాన్ని నెరవేర్చుకున్నా. ఫలితాలు వచ్చాక ' లఖ్నవూ కా టాపర్' అని స్థానిక పత్రికలో నా కథ ప్రచురితమ వడం అమితా నందాన్ని ఇచ్చింది. నాలా కలలు కనేవాళ్లు ఎందరో ఉంటారు కదా? అలాంటి వాళ్లతో నా అనుభవాలు పంచుకోవాలనుకున్నా. అందుకే, నా ఈ సివిల్స్ ప్రయాణాన్ని 71టుఖ్ల్ మై జర్నీ ఫ్రమ్ ఫెయిల్యూర్ టు ఐఏఎస్ పేరుతో పుస్తకరూపంలోకి తీసుకొచ్చారు. అందులో జనరల్ స్టడీస్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, మాక్ టెస్ట్, సమకాలీన డిస్ప్లేస్ సాధన విశ్లేషణలను పొందుపరిచా, ఇప్పుడు ఈ పుస్తకానికి మంచి ఆదరణ దక్కుతోంది. ఒక్క పుస్తకమనే కాదు... సామాజిక మాధ్యమాల ద్వారా అడిగిన వారికి నా సూచనలు అందిస్తా. నా అనుభవాలు కొందరికైనా ఉపయోగపడాలన్నదే నా తాపత్రయం. నా వల్లకాదు అనుకుంటే ఏమీ సాధించలేం. అ పరిస్థితి ప్రయత్నించాలి. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకునేవాళ్లు ఎప్పటికైనా విజయం సాధిస్తారు. □

## తిరుప్పావై
## 3వ పాశురము



ఓంగి యులకళన్ద ఉత్తమన్
పేర్ పాడి
నాంగళ్ నమ్బావైక్కుచ్చాత్తి
నీరాడినాల్,
తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్
ముమ్మారి పెయ్దు
ఓంగు పెరుం శెన్నెలూడు
కయలుగళ,
పూంగువళై ప్పోదిల్ ప్పొఱివణ్డు
కణ్పడుప్ప,
తేం గాదే పుక్కిరున్దు శీర్తములై
పత్తి వాంగ,
క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్
పెరుమ్బశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో
రెమ్బావాయ్.

బలిచక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడులోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించు దాము. నెలకు మూడువానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువపూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరందాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా. ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తుంది.

ఫలం: 'ఇహలోక, పరలోక సంపద పొందుటకు'

# పిల్లలకు అతి పొగడ్త వద్దు..

**ఇంటికెవరైనా వస్తే చాలు. తన పిల్లలిద్దరినీ పొగడటం మొదలుపెట్టి ఆ వచ్చినవాళ్లకు బోర్కొట్టిస్తుంది రమ్య. ఇలా అతిగా పొగడటం మంచిది కాదంటున్నారు నిపుణులు. మన పొగడ్త పిల్లల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటే చాలంటున్నారు.**


పిల్లల ఆత్మగౌరవాన్ని పెంచి, వారిలో మంచి ప్రవర్తన రావడానికి ప్రోత్సహించేలా ప్రశంసించాలి. వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి



ఉపయోగపడేలా పొగడ్త ఉండాలి. ఇది పరిమితంగా ఉంటేనే మంచిది. మంచి ప్రవర్తన, సమయాన్ని వృథా చేయకుండా వినియోగించుకోవడమెలాగో తెలుసుకున్నప్పుడు, స్వీయ క్రమశిక్షణ కనిపించినప్పుడు పిల్లలకు ప్రశంస అందించే తీరాలి. అలాగే సహాయగుణం, ఇతరులను చూసి జాలిపడటం వంటివి కూడా ప్రశంసాత్మకమైనవి. అంతేకాదు, తన పనిమాత్రమే కాకుండా ఇతరుల పని పూర్తికావడానికి కూడా కృషి చేయడం వంటివి పిల్లల్లో కనిపించే మంచి లక్షణాలు, ఇటువంటి సందర్భాల్లో వాళ్లను పొగడ్తతో మరింత ప్రోత్సహించాలి. ఇవన్నీ వారిలో మరిన్ని మంచి లక్షణాలు నేర్చుకోవడానికి పురిగొల్పుతాయి. పిల్లలను పొగిడేటప్పుడు అందులో నిజాయతీ ఉండాలి. ప్రశంసించేటప్పుడు అది నిజమా కాదా అని పెద్దవాళ్ల బాడీ లాంగ్వేజ్ పిల్లలు గుర్తించగలరు. ఆ సమయంలో వాళ్లకు అపనమ్మకాన్ని కలిగించకూడదు. పిల్లల్లో ఆత్మగౌరవాన్ని నింపడం మాట అటుంచి, పూర్తిగా మంచి పనులు పాచేయడానికి అయిష్టతను పెంచినవాళ్లం అవుతాం. అలాగే వ్యంగ్యంగానూ పిల్లలను ప్రశంసించకూడదు. పిల్లలు సాధించే చిన్నచిన్న విజయాలను పొగుడుతూనే, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను చేరాలనే అభిలాషను తెలియ జేయాలి. అలాగే పొగుడుతూనే వారు సాదించగలిగే స్థాయిలో మాత్రమే ప్రోత్సహించాలి. లేదంటే భవిష్యత్తులో, తల్లిదండ్రుల ఆశయా లను అందుకోలేనప్పుడు పిల్లలు కుంగుబాటుకు లోనయ్యే ప్రమాదం ఉంది.

**మితంగా..** చిన్నారులు చేసే చిన్నచిన్న పనులను ప్రశంసించాలి. అలాగని అతిగానూ చేయకూడదు. దేనికైనా మితంగా పొగుడుతూనే వారిలో ఉత్సాహాన్ని నింపాలి. అలాగే తమ పనులను తాము పూర్తిచేసుకోవడమెలాగో నేర్చుకుంటున్న స్థాయిలోనే నిన్ను మించినవాడు లేడంటూ పొగిడితే అక్కడితోనే ఆగిపోతాడు. అలాగే మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు పక్కవారికన్నా ఎక్కువ తెచ్చుకున్నందుకు అద్భుతం అంటూ ప్రశంసించకూడదు. మంచి ర్యాంకు తెచ్చుకున్నప్పుడు, బాగా చదివావు, అందుకే వచ్చాయి. ఈసారి మరింత పర్సంటేజ్ వచ్చేలా కష్టపడు నువ్వు చదవగలవు.. అని ప్రోత్సహిస్తే చాలు. పిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తారు. □

## తెలుసుకుందాం..



**వ్యాయామం చేసేటప్పుడు** కెలోరీలు కరుగుతాయని తెలుసు కదా. అయితే, ఈ సమయంలో మహిళల్లో ఎక్కువగా ఫ్యాట్(కొవ్వు) కరగడం ప్రారంభమవుతుందట. ఆడవారిలో పోల్చితే మగవాళ్లలో కొవ్వు కరిగే శాతం తక్కువట. కార్బొహైడ్రేట్లు మాత్రం అధికంగా ఖర్చు అవుతాయట. □

# ముఖానికి ఇవి వాడకూడదట !



**అందమంటే ముఖ్యంగా ముఖ సౌందర్యం పైనే శ్రద్ధ పెడుతుంటారు అమ్మాయిలు. ఈ క్రమంలో ఇటు ఇంటి చిట్కాలను, అటు బయట దొరికే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే వీటిలో ముఖానికి వాడకూడని పదార్థాలు కూడా కొన్నాయంటున్నారు నిపుణులు.**

ఆ విషయం తెలియక చాలామంది తమ ముఖ సౌందర్యాన్ని చేజేతులా పాడుచేసుకుంటున్నారని చెబుతున్నారు. మరి, ఇంతకీ అందాన్ని సంరక్షించుకునే ముఖానికి వాడకూడదని ఆ పదార్థాలేంటో తెలుసుకుందాంరండి...

ఇందు చర్మానికి తేమనందించడానికి బాడీ లోషన్ ఉపయోగించడం మనకు అలవాటే అయితే కొంతమంది దీన్నే ముఖానికి కూడా వాడుతుం టారు. ఫలితంగా జిడ్డుదనం ముఖ చర్మ చర్మాల్లోకి చేరి.. క్రమంగా మొటిమలు రావడానికి ఇందులో ఉన్నాయి. ఇక



నిర్మాణంలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉంటే ముఖం చర్మంపై అలర్జీలు రావడానికి కారణం. కాబట్టి ముఖం కోసం. ప్రత్యేకంగా తయారుచేసిన బ్యూటీ ఉత్పత్తులు.. అది కూడా పారాబెన్.. రసాయనం లేనివి ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకే వీటిని కొనేముందు ఓసారి లేబుల్ పరిశీలించడం మర్చిపోవద్దు.

**నిమ్మకు బదులు..!..** ముఖానికి ఉపయోగించే స్క్రబ్స్‌లు, ఫేస్‌ప్యాక్‌లు. వంటి వాటిలో నిమ్మను ఉపయోగించడం సహజమే. కొంతమందైతే నిమ్మచెక్కను నేరుగా ముఖంపై రుద్దుకుంటుంటారు. అయితే ఇందులోని కొన్ని సమ్మేళనాలు కొంతమంది ముఖ చర్మాన్ని మరింత సున్నితంగా మార్చుతాయి. ఎండలోకి వెళ్లినప్పుడు చర్మం ఇరిటేషన్‌కి గురై దురద, మంట.. సమస్యలొస్తాయి. కాబట్టి బదులుగా బంగాళా దుంప, టొమాటో.. వంటి ప్రత్యామ్నాయ మార్గాలైతే మంచివి. నిపుణులు



**టూత్ పేస్ట్ వద్దు!** మొటిమలున్న చోట టూత్‌పేస్ట్ రాయమని సలహా ఇస్తుంటారు చాలా మంది. కానీ వద్దంటున్నారు. ". నిపుణులు. ఎందు కంటే ఇది అప్లై చేసిన చోట చర్మంలో మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా కొంతమందిలో ఆ ప్రదేశంలో నల్ల మచ్చలు, రంగు మారడం.. వంటి సమస్య లొచ్చే అవకాశం ఉంటుందట. అలాగే ఇందులోని గాఢమైన పదార్థాల వల్ల కొంతమందిలో ఇన్ఫెక్షన్లు, అలర్జీలు కూడా రావచ్చు!

**వ్యాక్స్ చేస్తున్నారా?** ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది అనుసరించే పద్ధతి వ్యాక్స్ చేసుకోవడం. ఇందుకు అనుగుణంగానే వ్యాక్స్ స్ట్రిప్స్ మార్కెట్లో లభిస్తున్నాయి. అయితే చర్మతత్వాన్ని బట్టి వీటిని ఎంచు కోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్మం ఎరుపెక్కడం, దద్దుర్లు రావడం, ముడతలు పడడంతో పాటు చర్మం మరింత సున్నితంగా మారుతుంది. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు కందిపోవడం, ర్యాషెస్., వంటి సమస్య లొస్తాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ ఎంచు కునే ముందు చర్మతత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడం, ఇంట్లో తయారు చేసుకున్న వ్యాక్స్ అయినా.. బయటి నుంచి తెచ్చిన స్ట్రిప్ అయినా.. అప్లై చేసుకునే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. □

# ఈ కాలంలో ఆకు

**ఈ చల్లని వాతావరణంలో అన్నీ వేడివేడిగా తినాలనిపిస్తుంది. అలాగని పోషకవిలువలకు పెద్దపీట వేయకుండా ఉండకూడదు. నెలసరి, మెనోపాజ్, ప్రసవించిన తల్లులు ఈ సీజన్‌లో ప్రత్యేకంగా కొన్నిరకాల ఆకుకూరలను ఆహారంలో తప్పక చేర్చుకోవాలి. అవేంటో చూద్దాం.**



**మెంతికూర ....** ఇందులో ప్రొటీన్లు, ఖనిజ లవణాలుసహా ఎంబిబిసి, ఈ విటమిన్లు మెండుగా ఉంటాయి. ప్రసవించిన తర్వాత కొందరికి పాలు ఉత్పత్తి కాక ఇబ్బంది ఎదురైనప్పుడు ఆహారంలో మెంతికూర ఉంటే చాలు. సమస్యకు పరిష్కారం ఉంటుంది. నెలసరి నొప్పికి ఉపశమనం కలిగించడంలో, అలాగే హార్మోన్ల అసమతౌల్యతను సరిదిద్దడంలో ఈ ఆకుకూర ముందుంటుంది. అంతేకాదు, ఈ చలిగాలులకు చర్మం పొడారి బిగుసుకున్నట్లుగా మారుతుంది. మెంతికూరను సూప్స్, ఆవిరిపై ఉడికించి కొబ్బరి చల్లి తీసుకున్నా మంచిదే..



**ఆవకూర:** ఆకుల్లో కెరీలు తక్కువ, పోషకాలెక్కువ, బి1,బి2, బి6, సి, ఐ, కె విటమిన్లు, ఫోలిక్ యాసిడ్, ల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ తదితర ఖనిజ లవణాలు వీటిలో ఉంటాయి. మెనోపాజ్ లో ఉన్నవారికి ఈ పోషకాలవల్ల ఎముకలు బలహీనపడకుండా ఎండి ఆర్థరైటిస్ సమస్యను నివారిస్తాయి. గర్భం దాల్చినవారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. రక్తహీనతను తగ్గిస్తాయి.

**పాలకూర :** కెలోరీలు తక్కువగా ఉండి అధికబరువు తగ్గుతుంది. చలి వాతావరణంలో సోకే వ్యాధులను అరికడుతుంది. మెనోపాజ్‌లో ఉన్నవారి ఎముకలు బలహీనపడకుండా కాపాడుతుంది. రక్తపోటు సమస్యను నియంత్రి స్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. శ్వాస కోస సమస్యలను దూరం చేస్తుంది. గర్భిణులను ఈ సీజన్‌లో వచ్చే అనారోగ్యాల నుంచి దూరంగా ఉంచుతుంది. □



# పనికి '3' మంత్రం !

**ఆఫీసు కానీ... ఇంటి పని కానీ... ఒక్కో సారి చేయాల్సిందేమో బోలెడు కనిపిస్తుంటుంది.**

దాన్ని చూడగానే పూర్తవుతుందో లేదోనని మనకేమో కంగారు. ఏది చేయాలి, ఎలా చేయాలి అని ఆలోచించుకోవడంలోనే బోలెడు సమయం వృథా అవు తుంది. తీరా పని అవ్వలేదని దిగులు పడుతూ కూర్చుంటాం. ఇలాంటప్పుడు '33 3' మంత్రం వేయండి... తేలిగ్గా పూర్తవుతుంది అంటున్నారు నిపుణులు.ఏవి ముందు పూర్తవ్వాలి అన్నదానిపై స్పష్టత ఉంటుంది కదా... వాటిని తొలి మూడు గంటల్లో పూర్తిచేయాలని నిర్ణయించుకోండి. దీనితో దృష్టి అంతా చేసే పనిమీదే ఉంటుంది. సమయం మించిపోతుందేమోనని వేగంగా చేస్తాం కాబట్టి, త్వరగా పూర్తి అయినట్లూ అనిపిస్తుంది. ఇక రెండో 3.... కొన్ని పూర్తిచేయక తప్పదు. కానీ ఆసక్తే రాదు. అలాంటప్పుడు 'మూడు నిమిషాల' నియమం పెట్టుకోండి. కదలకుండా ఆ సమయంలో అనుకున్న పని చేయాలి. అప్పటికీ పూర్తిచేయాలన్న ఆసక్తి రాకపోతే వేరే దానిలోకి వెళ్లాలి. కొనసాగించాలి అనిపిస్తే వెళ్లిపోవడమే! దేనిమీదైనా ఆసక్తి కలగాలంటే కనీసం 3 నిమిషాలు పడుతుందట. అప్పటికి ఆ పని. మీద మనసు లగ్నమై పూర్తిచేస్తామట. అందుకే ఈ నియమం. ఇక చివరి మూడు.... ఇది విరామానికి సంబంధించింది. పని పెద్దదైనా, చిన్నదైనా తదేకంగా చేసుకుంటూ వెళ్లొద్దు. అదే పనిగా కట్టెలు కొడుతూ వెళితే ఏమవుతుంది? గొడ్డలి మొద్దుబారుతుంది.



అవునా? మేదడూ అంతే! అందుకే ప్రతి పని పూర్తయ్యే లోపు మూడు చిన్న విరామాలు తీసుకోండి. ఇవి మనసు, శరీరం రెంటినీ ఉత్తేజితం చేస్తుంది. 333... చూడటానికి తేలిగ్గా ఉన్నా ఇది చూపే ప్రభావమెంతో.. సమయాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడం, సమయపాలన, పనుల ప్రాధాన్యతను గుర్తించుకోవడం వంటివెన్నో నేర్పుతుందీ సూత్రం. అంతేకాదు... ఫోకస్ నీ పెంచుతుంది. ముఖ్యంగా పనితోపాటు వ్యాపకాలకి ప్రాధాన్యత ఇస్తాం కాబట్టి, ఆసక్తులు, పనికి మధ్య సమన్వయం వస్తుంది. ఇన్ని ప్రయోజనాలున్నాయి. కాబట్టే, ఈ విధానానికి ప్రాధాన్యత పెరుగుతోంది. మరీ మీరూ పాటిస్తారా '3' సూత్రం? □

# చికెన్ కీమా సాండ్‌విచ్

**కావలసిన పదార్థాలు:** చికెన్ కీమా: ఒక కప్పు, బ్రెడ్ ముక్కలు: ఆరు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ధనియాల పొడి: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, గరం మసాలా: ఒక టీస్పూన్, ఉల్లిగడ్డ తరుగు: ఒక కప్పు, చీజ్ స్లైస్‌లు: మూడు, చిల్లీ సాస్: ఒక టీస్పూన్.

**తయారీ విధానం:** ముందుగా ఒక గిన్నెలో నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు వేయించాక, చికెన్ కీమా వేసి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి. తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు కలపాలి. రెండు నిమిషాల తర్వాత చిల్లీ సాస్‌తోపాటు కొన్ని నీళ్ల పోసి




మంట ఎక్కువ చేయాలి. మిశ్రమంలో నీరంతా ఆవిరయ్యాక దింపేయాలి. ఆపైన టోస్ట్ చేసుకున్న బ్రెడ్ ముక్కపై చీజ్ స్లైస్ పెట్టాలి, దానిపై చికెన్ కీమా వేయాలి. మరో బ్రెడ్ ముక్కను కప్పి పెట్టి సర్వ్ చేసుకోవాలి. □

## రంగవల్లీ



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు



- శాంతి నర్వా
సరూర్‌నగర్

## ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్
పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com



## గబ్బా ఫలితం కంటే ముందే..

# టీమిండియాకు బిగ్ షాక్

### డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు డౌట్?

### మిగిలిన జట్ల ఫలితాలపైనే ఆశలు

**ఢిల్లీ:** గబ్బా టెస్టులో టీమిండియా పేలవ ప్రదర్శన చూస్తే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆడాలన్న ఆశలపై నీళ్లు చల్లినట్లేనని అవుతోంది. అయితే, ఫైనల్ ఆడేందుకు భారత జట్టుకు మరికొన్ని అవకాశాలు ఉన్నాయి. అవి నెరవేరాలంటే మాత్రం బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (బీజీటీ) ఫలితం కూడా అనుకూలంగా మారాల్సిందే. అడిలైడ్ తర్వాత గబ్బా లోనూ టీమిండియాపై ఓటమి నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా వేదికగా మూడో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇందులో టీమిండియా బ్యాటర్లు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందుతున్నారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పరుగుల స్కోరు పరుగెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 445 పరుగులకు ఆలౌటైంది. దీనికి ప్రతిగా భారత్ టాప్ ఆర్డర్ ఘోరంగా విఫలమైంది. గబ్బాలో టీమ్ ఇండియా ఓడిపోతే, వరల్డ్ ఛాపియన్‌షిఫ్ ఫైనల్-2025 ఆడాలనే ఆశలకు కూడా భారీ దెబ్బ తగులుతుంది. గబ్బాలో భారత్ ఓడిపోతే, 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా స్థానం ఎలా ఉంటుంది, డబ్ల్యూటిసి ఫైనల్‌కు సమీకరణాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్ రేసులో దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియా మాత్రమే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63.33 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 60.71 శాతం మార్కులతో రెండో స్థానంలో, టీమ్ ఇండియా 57.29 శాతం మార్కులతో మూడో స్థానంలో నిలిచాయి. గబ్బా టెస్టులో టీమిండియా ఓడిపోతే మూడో స్థానంలో నిలిచినా పాయింట్లు తగ్గుతాయి. ఆ తర్వాత, సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలిస్తే, దాని పాయింట్లు 58.8, ఆస్ట్రేలియా పాయింట్లు 57 గా ఉంటాయి. ఆ తర్వాత భారత్ 2వ స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో నిలుస్తాయి. భారత జట్టు మరే ఇతర జట్టుపై ఆధారపడకుండా నేరుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లోకి ప్రవేశించాలనుకుంటే, గబ్బా టెస్ట్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా గెలవాల్సి ఉంటుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా 13 లేదా 14 తేడాతో ఓడిపోతే, డబ్ల్యూటిసి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంటుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2-2తో డ్రా అయితే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరుకోవడానికి టీమ్ ఇండియా కోసం శ్రీలంక అద్భుతాలు చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియాను శ్రీలంక వైట్‌వాష్ చేయాల్సి ఉంటుంది. ఇది కాకుండా, మరొక సమీకరణం ఏమిటంటే, గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను 3-2తో గెలిస్తే, స్వదేశంలో పాకిస్తాన్‌తో జరిగే రెండు టెస్ట్ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికా ఓడిపోవాల్సి ఉంటుంది. అప్పుడు టీమిండియాకు అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక జట్ల మధ్య కనీసం ఒక్క మ్యాచ్ అయినా డ్రా కావాల్సి ఉంటుంది. ఇన్ని అద్భుతాలు జరిగితేనే టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరే అకాశం ఉంటుంది.

## ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్ సూపర్ విజయం



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో 423 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టుల సిరీస్ వైట్ వాష్ నుంచి కివీస్ తప్పించుకుంది. తొలి రెండు టెస్టుల్లో విజయం సాధించిన ఇంగ్లండ్ 21 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. కాగా హామిల్టన్ వేదిక గా 658 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 234 పరుగులకే కుప్ప కూలింది. కివీస్ బౌలర్లలో స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ 4 వికెట్లు పడగొట్టగా, మాట్ హెన్రీ 2 వికెట్లు, టిమ్ సౌథీ 2 వికెట్లు సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జాకబ్ బెతల్ 76 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, జో రూట్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేయగా, అట్కినిసన్ 43 పరుగులతో రాణించారు. అంతకముందు రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ జట్టు 453 పరుగుల భా రీస్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్లో లభించిన అధిక్యాన్ని జోడించి 657 పరుగుల భారీ లక్ష్యాన్ని పర్యాటక జట్టు ముందు కివీస్ ఉంచింది. కివీ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ 204 బంతుల్లో 156 పరుగులు, 20 ఫోర్లు, 1 సిక్స్)తో అద్భుతమైన సెంచరీ చేసి చెలరేగాడు. విలియమ్సన్స్‌తో పాటు, రచిన్ రవీంద్ర 90 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, డరైల్ మిచెల్ 84 బంతుల్లో 60 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులు, టామ్ బ్లండెల్ 55 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులు, సాంట్నెర్ 38 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సుల సాయంతో 49 పరుగులు చేసి రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెథెల్ 3 వికెట్లు తీయగా, బెన్ స్టోక్స్ 2 వికెట్లు, షోయబ్ బషీర్ 2 వికెట్లు పడగొట్టారు. పాట్స్, అట్కిన్సన్, రూట్లకు ఒక్కో వికెట్ దక్కింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 347 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 143 పరుగుకే కుప్పకూలింది. కాగా ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సౌదీ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు ప్రకటించాడు.

## వెస్టిండీస్‌పై బంగ్లా గెలుపు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేలో వైట్‌వాష్ అయిన బంగ్లాదేశ్, టీ20 సిరీస్‌లో శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సెయింట్ లూసియాలోని కింగ్స్ టౌన్‌లో రాత్రి జరిగిన తొలి టీ20లో బంగ్లాదేశ్ 7 పరుగుల తేడాతో ఆతిథ్య వెస్టిండీస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత బంగ్లా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 147 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్ సౌమ్య సర్కార్ 43 పరుగులు, జాకెర్ అలీ 27 పరుగులు, మెహిదీ హసన్ 26 పరుగులతో నాటౌట్‌గా, షమీమ్ హుస్సేన్ 27 పరుగులతో ఆకట్టుకున్నారు. ఆతిథ్య బౌలర్లలో అకీల్ హుసేన్ 2 వికెట్లు, ఒబెడ్ మెకాయ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేజింగ్‌కు వచ్చిన విండీస్ 19.5 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రోవ్మన్ పావెల్ 60 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేయగా, చివర్లో రొమారియో షెఫర్డ్ 22 పరుగుల చేసినా ఆ మెరుపులు కరీబియన్ జట్టును గెలిపించలేకపోయాయి. బంగ్లా స్పిన్నర్ మెహిదీ హసన్ నాలుగు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 బుధవారం జరుగుతుంది.





## టీమిండియాకు తప్పిన ఫాలోఆన్ గండం

### నాల్గవ రోజు ఆట ముగిసే సరికి 252/9

### 445 పరుగులతో ఆస్ట్రేలియా భారీ స్కోరు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ నాల్గవ రోజు ఫాలో ఆన్ గండం నుంచి టీమిండియా గట్టెక్కింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరుగుతున్న టెస్టులో నాలుగవ రోజు మంగళవారం పలుమార్లు వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగినా, ఆట ముగిసే సమయానికి ఇండియా 9 వికెట్ల నష్టానికి 252 రన్స్ చేసింది. పదో వికెట్‌కు బుమ్రా, ఆకాశ్‌లు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ ఇద్దరూ అజేయంగా 39 పరుగులు జోడించారు. బుమ్రా 10 పరుగులు, ఆకాశ్ దీప్ 27 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఆస్ట్రేలియాపై భారత్ ఇంకా 193 రన్స్ వెనుకబడి ఉంది. అయిదో రోజు బుధవారం ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా శ్రమించే అవకాశాలు ఉన్నాయి. కాగా గబ్బా మైదానంలో జరుగు తున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఆరంభంలో కాస్త తడబడినా అనూహ్య రీతిలో పుంజుకుంది. టీమిండియా పేసర్ల ధాటికి 75 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడ్డవేళ ట్రవిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఆసిస్‌ను ఆదుకున్నారు. హెడ్ 152 పరుగులతో భారీ శతకం బాదగా, స్టీవ్ స్మిత్ 101 పరుగులతో సెంచరీ చేసి చెలరేగాడు. ఫలితంగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీస్కోరు సాధించింది. ఇక బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాకులు తగిలాయి. టాపార్డర్లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4), వన్డౌన్ బ్యాటర్ శుబ్మన్ గిల్ (1) ఘోరంగా విఫలమయ్యారు. మిడిలార్డర్లో వచ్చిన విరాట్ కోహ్లి(3), రిషభ్ పంత్(9), కెప్టెన్ రోహిత్ శర్మ(10) సైతం పూర్తిగా నిరాశపరిచారు. ఈ క్రమంలో ఓపెనర్ కేఎల్ రాహుల్ (84) అద్భుత అర్ధ శతకంతో రాణించి భారత ఇన్నింగ్స్‌ను గాడిన పెట్టగా, స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సూపర్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. అతడికి తోడుగా నితీశ్ రెడ్డి (61 బంతుల్లో 16) పట్టుదలగా నిలబడ్డాడు. ఇక సిరాజ్ (11 బంతుల్లో 1) కూడా కాసేపు క్రీజులో నిలబడేందుకు ప్రయత్నించాడు. కాగా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన జడ్డూ మొత్తంగా 123 బంతులు ఎదుర్కొని 77 పరుగులు సాధించాడు. అయితే జడేజా అవుటయ్యే సమయానికి టీమిండియా ఇంకా ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కలేదు. అలాంటి సమయంలో జడ్డూ తొమ్మిదో వికెట్‌గా వెనుదిరగడంతో టీమిండియా పని అయిపోయిందని కంగారూలు సంబరాలు చేసుకున్నారు. ఇక ఫాలో ఆన్ ఆడించడమే తరువాయి అని భావించారు. అయితే, పది, పదకొండోస్థానాల్లో బ్యాటింగ్ చేసిన బుమ్రా, ఆకాశ్ దీప్ ఊహించని రీతిలో బ్యాట్ ఝులిపించారు. ఆచితూచి ఆడుతూనే వికెట్ పడకుండా బుమ్రా జాగ్రత్త పడగా, మరో ఎండ్ నుంచి సహకారం అందించిన ఆకాశ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. వీరిద్దరి చక్కటి సమన్వయం, బ్యాటింగ్ కారణంగా 246 పరుగులు పూర్తిచేసుకున్న టీమిండియా ఎట్టకేలకు ఫాలో ఆన్ గండం నుంచి బయటపడింది.



## ప్రొ కబడ్డీ ప్లే ఆఫ్స్‌లో ఢిల్లీ

### 47-25 పాయింట్ల తేడాతో బెంగళూరు ఓటమి

**ఢిల్లీ:** అద్భుత ప్రదప్రర్శన కొనసాగిస్తున్న దబంగ్ ఢిల్లీ ప్రొ కబడ్డీ లీగ్‌లో ప్లే ఆఫ్స్ దశకు చేరింది. ఈ సీజన్‌లో టాప్-6కు అర్హత సాధించిన రెండో జట్టుగా నిలిచింది. పుణెవేదికగా బెంగాల్ వారియర్స్తో జరిగిన మ్యాచ్‌లో 47-25 పాయింట్ల తేడాతో ఢిల్లీ ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. ఇక ప్రొ కబడ్డి లీగ్ తాజా ఎడిషన్లో ఇప్పటికే హరియాణా స్టీలర్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత పొందింది. కాగా ఈ సీజన్లో 20 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఢిల్లీ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది.మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఇంకో 4 మ్యాచ్‌లను టై చేసుకొని 71 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. మొత్తం 12 జట్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీలో లీగ్ దశ ముగిశాక టాప్-6లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. హరియాణా, ఢిల్లీ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరో నాలుగు జట్లకు బెర్తు ఖరారు కావాల్సి ఉంది. ఇక బెంగాల్‌తో జరిగిన పోరులో ఢిల్లీ తరఫున అశు మలిక్ ఏకంగా 17 పాయింట్లతో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అతడు 18 సార్లు రెయిడింగ్ వెళ్లి తొమ్మిదిసార్లు పాయింట్లతో తిరిగి వచ్చాడు. ఆరుసార్లు పాయింట్ నెగ్గకుండానే తిరిగివచ్చాడు. మరో మూడుసార్లు విఫలమయ్యాడు. ఈ క్రమంలో 4 బోనస్ పాయింట్లతో పాటు, 12 టచ్ పాయింట్లు సాధించిన అశు ఒక ట్యాకిల్ పాయింట్ కూడా నెగ్గాడు. ఢిల్లీకే చెందిన యోగేశ్ 9 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లు స్కోరు చేశారు. బెంగాల్ తరఫున విశ్వాస్ అత్యధికంగా 8 పాయింట్లు సాధించాడు. నితేశ్ కుమార్ 5 పాయింట్లు, కెప్టెన్ ఫజల్ అత్రాచలి 4 పాయింట్లు స్కోరు చేశారు. కాగా మరో మ్యాచ్లో పట్నా పైరేట్స్ 37-32 పాయింట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ పుణేరి పల్టన్ జట్టును ఓడించింది. ఈ గెలుపుతో పట్నా పైరేట్స్ 68 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకొని ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. ఇక ఇరవై మ్యాచ్‌లో పదకొండు గెలిచిన తెలుగు టైటాన్స్ 60 పాయింట్లతో పట్టికలో ప్రస్తుతం ఆరో స్థానంలో ఉంది.

## ఆర్‌బిఐ కొత్త గవర్నర్ ముందున్న సవాళ్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి చాలా ఏళ్లుగా కీలకపాత్ర పోషిస్తోంది. ఏ దేశ సెంట్రల్ బ్యాంకు గవర్నరకైనా ఆర్థిక సవాళ్లు తప్పవు. ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బ ణం, అధికమవు తున్న ఆహార ద్రవ్యోల్బణం, తగ్గుతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి చాలా సమస్యలు ఆయనకు స్వాగతం పలుకుతున్నాయి. సంజయ్ మల్హోత్రా ముందు కొన్నిసవాళ్లను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వార్షిక ద్రవ్యోల్బణం ఈ ఏడాది అక్టోబరులో గరిష్ఠంగా 6.21శాతం చేరింది. సెప్టెంబరులో ఇది 5.49 శాతంగా నమోదైంది. మార్కెట్ అంచనాల ప్రకారం ద్రవ్యోల్బణం 24 ఉండాలి. కానీ దాన్ని మించిపోతుంది. ఈ ఏడాది సెప్టెంబరులో 9.2 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం అక్టోబరులో 10.8శాతం ఎగబాకింది. కూరగాయలు, వంట నూనెలు, ఉల్లి, ఇతర ఆహార పదార్థాల ధరలు పెరగడానికి కారణం. చాలాచోట్ల వివిధ వాతావరణ మార్పుల వల్ల ఆశించిన వ్యవసాయ దిగుబడి రావడం లేదు. దాంతో ఆహార పదార్థాల సప్లై చెయిన్లో సమస్యలు ఎదురవుతున్నాయి. దానికితోడు ఉల్లి ఎగుమతులపై కేంద్రం ఇటీవల ఆంక్షలు ఎత్తివేసింది. దాంతో దళారులు కృత్రిమ కొరతను సృష్టించి ధరల పెరుగుదలకు కారణం అవుతున్నారు. వర్షాభావం కారణంగా మహారాష్ట్ర వంటి అధికంగా ఉల్లి పండించే రాష్ట్రాల్లో పంటసాగు వెనక్కు వస్తుంది. వంట నూనెలకు సంబంధించి ముడిఆయిల్ దిగుమతుల పై ప్రభుత్వం ఇటీవల సుంకాన్ని పెంచింది. దాంతో నూనె ధరలు అమాంతం పెరిగాయి. ఇటీవలకాలంలో మార్కెట్లు భారీగా పడిపోయాయి. క్రమంగా రెండు నెలల కాలంలో దాదాపు లక్ష కోట్ల రూపాయాలకు పైగా ఎఫ్పీఐలు పెట్టుబడులు ఉపసంహరించారు. ఈరోజు (డిసెంబర్ 17) మధ్యాహ్నం 2 గంటల వరకు మార్కెట్ల నుంచి దాదాపు రూ.3 లక్షల కోట్ల సంపద ఆవి రైంది. ఇలా మార్కెట్లు పడిపోతున్నప్పుడు ఎఫ్పీఐలు గణనీయంగా నే తమ పెట్టుబడులు ఉపసంహరి స్తున్నారు. వారికి మరింత దీమా కలిగేలా ఆర్బీఐ వ్యవహ రించాల్సి ఉంటుంది. అగ్రరాజ్య విధానాల ప్రభావం ఈ పెట్టుబడుల పై అధికంగా ఉంటుందని గుర్తుంచు కోవాలి. పెరుగుతున్న సాంకేతి కతకు తోడుగా ఆర్థికవ్యవస్థను పటిష్ఠ భద్రత కల్పించాలి. లేదంటే సైబరాడ్ల రూపంలో ఆర్థిక మోసాలు అధికమవుతాయి. ప్రస్తుతం కాలంలో డిజిటల్‌చెల్లింపుల సంఖ్యఎక్కువగా ఉంటుంది. వినియోగదారుల సమాచారానికి భం గం వాటిల్లకుండా, లావాదేవీలు సజావుగాసాగేలా ఆర్‌బిఐ చర్యలు తీసుకోవాలి. బ్యాంకింగ్ వ్యవస్థపై వినియోగదారులకు నమ్మకం సన్నగిల్లకుండా చూడాల్సి న బాధ్యత ఆర్‌బిఐపై ఉంది.



## ఈ యేడాది ఇన్వెస్టర్లను నిరాశపరచిన అంబానీ!



**ముంబై, డిసెంబరు 17:** ముఖేష్ అంబానీ ఈ సంవత్సరం వార్తల్లో ఎక్కువగా నిలిచిన వ్యాపారవేత్తల పేర్ల లో ఒకటి. దేశంలోనే కాకుండా ఆసియా లో అత్యంత సంపన్నుల జాబితాలో ఒకరిగా ఉన్న రిలయన్స్ అధినేత ఈ ఏడాది తన ఇన్వెస్టర్లకు మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చారని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, అంబానీ నేతృత్వంలో ఆయిల్ నుంచి టెలికాం వరకు అనేక వ్యాపారాలను నిర్వహిస్తున్న సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. స్టాక్ మార్కెట్లలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ ఏడాది మాత్రం తన ఇన్వెస్టర్లకు నిరాశాజనకమైన రాబడులనుఅందించింది. అవును ఇటీవలి నెలల్లో కంపెనీ షేర్లు ప్రతికూల రాబడులను అందించటంతో 2024ను స్టాక్ నెగటివ్ నోట్ లో ముగించనుంది. వాస్తవానికి గడచిన 10 ఏళ్ల కాలంలో కంపెనీ తొలిసారిగా ఒక సంవత్సరంలో తన ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్లు అందించటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. వాస్తవానికి దేశీయ స్టాక్ మార్కెట్లు 2024లో అత్యద్భుతమైన రాబడిని అందించాయి. నిరంతరాయంగా కొనసాగిన బుల్ జోరు చాలా మంది ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించిన సంగతి తెలిసిందే. గడచిన 3 నెలల్లో నిఫ్టీ 50లో 8 శాతం వెయిటేజ్ కలిగి ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్‌విలువ దాదాపు 15 శాతం పతనాన్ని చూసింది. అలాగే గడచిన 5 ట్రేడింగ్ రోజుల్లో స్టాక్ ధర 1.39 శాతం మేర పతనాన్ని చూసింది. అలాగే గత 6 నెలల రిటర్న్ పరిశీలి స్తే 14.20 శాతం పతనాన్ని నమోదు చేసింది. ఈఏడాది తొలినాళ్లలో లాభాలను అందించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ప్రస్తుతం కొన్ని నెలలుగా నిరాశాజనకమైన రాబడులను అందిస్తూవస్తోంది. సెప్టెంబరులో 2.2శాతం, అక్టోబరులో 9.8 శాతం, నవంబరులో 3 శాతం, డిసెంబరులో 3.9శాతం పడిపోయింది. 2014 తర్వాత తొలిసారిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు మెదటిసారిగా ఒక సంవత్సరం ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్లు అందించాయి. దీంతో ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.17 లక్షల కోట్ల కంటే అధికంగా కొనసాగుతోంది. ఇంట్రాడేలో రిలయన్స్ స్టాక్ ధర ఎన్ఎస్ఈలో 1.7 శాతం పడిపోయి రూ.1,246.75 వద్ద ట్రేడింగ్ కొనసాగింది.

## జంగిల్ క్యాంప్స్ ఇండియా లిస్టింగ్ షురూ

**ముంబై, డిసెంబరు 17:** జంగిల్ క్యాంప్స్ ఇండియా కంపెనీ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. బలమైన లిస్టింగ్ తర్వాత కూడా కంపెనీ షేర్లను అమ్మేందుకు ఇన్వెస్టర్లు ఎగడడంతో 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరా యి. ప్రధానంగా ఇన్వెస్టర్లులాభాల స్వీకరణకు మొదటి రోజు మొగ్గుచూపడంతో స్టాక్ క్రాష్అయ్యింది. ఇష్యూ సమయంలో జంగిల్ క్యాంప్స్ ఐపిఒ మొత్తం 494.58 సార్లు సభ్యత్వం చూసింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 551.2 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 760.48 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టి ట్యూషనల్ కొనుగోలుదారుల విభా గం 196.52రెట్లు సబ్‌స్క్రిప్షన్ ను పొందింది. కంపెనీ తాజా ఐపిఒద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.42 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుం ది. ఇందుకోసం కంపెనీ ఇన్వెస్టర్లకు 40.86 తాజా ఈక్విటీ షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. ఎస్ఎంఇ కేటగిరీ లో వస్తున్న ఐపిఒ బిఎస్ఇలో లిస్టింగ్ కోసం సిద్ధం అవుతోంది. సాధారణ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒ డిసెంబరు 10 నుంచి డిసెంబరు 12వరకు అందుబాటులో ఉంది. మంగళ వారం కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో చూపిన బలమైన పనితీరును లిస్టింగ్ లాభాల్లో ప్రతి బింబించడంతో ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.68-72గా నిర్ణయించడంతో పాటు లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా ఫిక్స్ చేసింది. దీంతో ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొ నడం కోసం కనీసం రూ.1,15,200 పెట్టుబడిగా పెట్టాల్సి వస్తోంది.




## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. బలహీన అంతర్జాతీయ సంకేతాలకు తోడు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల నిర్ణయాలు వెలువడనుండడంతో సూచీలు తీవ్ర ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1064 పాయింట్లు నష్టపోయి 80,684 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 322 పాయింట్లు క్షీణించి 24,336 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి మాత్రమే లాభాల్లో ముగిసింది. మిగిలిన అన్నీ షేర్లు నష్టపోయాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,655.80 డాలర్ల వద్ద కొనసాగింది.




## వాణిజ్యం

## స్మార్ట్ ఫోన్స్ ఎగుమతుల్లో ఇండియా టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతదేశం నుంచి నవంబర్‌లో రికార్డుస్థాయిలో స్మార్ట్‌ఫోన్ ఎగు మతి అయ్యాయి. ముఖ్యంగా రూ.20 వేల కోట్ల విలువైన ఆపిల్ కంపెనీకు సంబంధించిన ఫోన్లు ఎగుమతి అయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.20,300 కోట్లను దాటాయి. గతేడాది ఇదేకాలంతో పోలిస్తే ఇది 90శాతం ఎక్కువ. గత నెలలో ఆపిల్ ఎగుమతుల్లో ముందుండగా శాంసంగ్ తర్వాతి స్థానంలో నిలిచింది.

గతేడాది నవంబర్‌లో భారతదేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.10,600 కోట్లకు పైగా ఉన్నాయి. దేశం లోని స్మార్ట్‌ఫోన్‌మార్కెట్ సింగిల్ డిజిట్ వార్షిక వృద్ధి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నా రు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రొడెక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం చాలా బాగా సక్సెస్ అయ్యిందని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఆపిల్ఐ ఫోన్ ఉత్పత్తులు ఈ ఆర్థిక సంవత్సరం అంటే ఈ ఏడు నెలలకాలంలో 10 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. భారతదేశం లో గత ఆర్థిక సంవత్సరం 14బిలియన్ల డాలర్ల విలువైనఐఫోన్‌లను తయారుచేసింది. ఇందులో 10 బిలియన్ల డాలర్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ప్రీమియం 5జీ, ఏఐ స్మార్ట్‌ఫోన్‌లకు ఇటీవల డిమాండ్ పెరిగి న కారణంగా ఈ సంవత్సరం భారతదేశ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 7 నుంచి 8శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.